Volume-6 Issue-5

AMERICA TELUGU PATRIKA

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

తెలుగువారి సేవలో ముప్పై ఎనిమిది వసంతాలు
38 YEARS

FREE COPY

www.telugupatrika.net

MAY 2022

**అమెరికాలో ప్రచురితమవుతున్న తొలి తెలుగు సంపూర్ణ, సచిత్ర, సంప్రదాయ, సాంస్కృతిక మాసపత్రిక**




International Groceries ▸ Garden Fresh Vegetables ▸ Pooja Samagri Frozen Foods from all Leading brands ▸ Unmatched Selection and Service

Suvidha
INTERNATIONAL MARKET
The convenience you can trust!

3495 Peachtree PKWY, Suite 105
Suwanee, GA - 30024, Ph: 770-292-1992

2821 Chastain Meadow PKWY,
Marietta, GA 30066. Ph: 770-419-7112

10008 University City Blvd,
Charlotte, NC 28213, Ph: 704-837-1570

3735 Davis Drive, Ste 101, Morrisville,
NC 27560, Ph: 919-650-1436

670 N Main Street, Suite 113,
Alpharetta, GA 30009, Ph: 770-999-9585

Highglow

A collection of class!



**ATLANTA**
1709 CHURCH STREET. SUITE C.
DECATUR. GEORGIA 30033
Call: 404-296-2714

**DETROIT**
28231 FORD ROAD.
GARDEN CITY. MICHIGAN 48135
Call: 734-422-6810

**LOS ANGELES**
18644-A PIONEER BOULEVARD.
ARTESIA. CALIFORNIA 90701
Call: 562-402-0112

www.highglow.com

Follow us @highglowus

www.telugupatrika.net

# FAMILY PRACTICE CENTER

*"The Highest-Rated Primary Care Practice In Georgia"*

**Same Day Appointments**

*We Offer:*

*Annual physical/Wellness Exam, Medicare Wellness , Diabetes*
*Hypertension, High Cholesterol , Thyroid problems,*
*Smoking cessation, ADHD/Anxiety/Depression*
*Weight management, Acute and chronic medical care*
*Joint injections , Skin lesion removal*
*Immunizations including Flu and Moderna COVID vaccines*
*Telehealth and Same day appointments available*
*On site X-ray and blood work*
*In house Ultrasound and Echocardiogram available*

FamilyPracticeCenterPC.com . 404.256.1727
Sandy Springs | Alpharetta | Canton | Cumming

2860 Ronald Reagan Blvd
Suite 200 Cumming, GA 30041



Parth Bhavsar, MD (Cumming)

**Preventative Care**
**Chronic Medical Conditions**
**Behavioral Health**
**Full Spectrum Family Medicine**
**Speaks Hindi, Gujarati and Urdu**

**Contact Family Practice Center to schedule an appointment with Dr. Bhavsar today!**


www.telugupatrika.net




www.telugupatrika.net




www.telugupatrika.net




## WE CLOSE ON MOST HOME LOANS IN 30 DAYS OR LESS.

- Get into your dream home faster
- Reduce unnecessary stress and anxiety
- Peace of mind knowing your low rate won't change

**GIVE US A CALL TODAY.**



Gautam Kota
(w) 770-702-0291
(c) 214-725-1619
info@surefundmortgage.com
www.surefundmortgage.com
NMLS: 293014

EQUAL HOUSING LENDER

SURE FUND MORTGAGE INC, 35653, 768442, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 49034, 293014, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033, 768442 , RESIDENTIAL MORTGAGE LOAN COMPANY, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 293014, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033.THE PRINCIPAL, INTEREST AND MI PAYMENT ON A $200,000 30-YEAR FIXED-RATE LOAN AT 2.75% AND 97% LOAN-TO-VALUE (LTV) IS $889.81. THE ANNUAL PERCENTAGE RATE (APR) IS 3.230% WITH ESTIMATED FINANCE CHARGES OF $5,600. . THE PRINCIPAL AND INTEREST PAYMENTS, WHICH WILL CONTINUE FOR 360 MONTHS UNTIL PAID IN FULL, DO NOT INCLUDE TAXES AND HOME INSURANCE PREMIUMS, WHICH WILL RESULT IN A HIGHER ACTUAL MONTHLY PAYMENT. RATES CURRENT AS OF 8/16/2021. SUBJECT TO BORROWER APPROVAL.


www.telugupatrika.net



"మనం ఆధ్యాత్మిక ఉన్నతి, ప్రాపంచిక ప్రగతి సాధించాలంటే గురువు అవసరం. గురువే ఉంటే మన లక్ష్యసాధన సులువు అవుతుంది. శిష్యుల ఆధ్యాత్మిక ప్రగతికి తోడ్పడే వాడే ఉత్తమ గురువు"

– శ్రీ షిర్డీ సాయిబాబా

## ఉత్తరాయణం

**నవ వసంతం**

వసంత మాస విశేషాలు.. ఉగాది పర్వదిన ప్రత్యేకతలు.. శ్రీరామ నవమి సంగతులతో ఏప్రిల్ 2022 తెలుగుపత్రిక సంచిక అలరించింది. సంవత్సరాది వేళ మనో వికాసం కలిగించేలా కవర్‌స్టోరీ అందించారు. కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో, మంచి నడవడికను ఎలా అవర్చుకోవాలో బాగా వివరించారు.

**– ఆర్.వెంకటేశ్వరరావు, కేఎన్ నాగరాజు, కొత్తకోట శ్రీనివాస్– హైదరాబాద్, సి.విశేష్, సీఆర్ నాగేశ్వరవర్మ, ప్రభాకర్, సీహెచ్. కోదండరామారావు మరికొందరు ఆన్‌లైన్ పాఠకులు**

**చైత్ర మాస విశేషాలు**

తెలుగు పత్రిక ఏప్రిల్ సంచికలోని మాసం – విశేషం శీర్షిక కింద చైత్ర మాసం గురించి అందించిన వివరాలు బాగున్నాయి. చైత్ర మాసంలో వచ్చే ప్రతి తిథిని కవర్ చేస్తూ దానికి సంబంధించిన నేపథ్యాన్ని చక్కగా వివరించారు.

**– మహేంద్రనాథ్–విజయవాడ, కనిగిరి ప్రసాద్, శ్రీపాద్– తిరుపతి, ఆర్.అలేఖ్య, పి.ప్రసాదరావు– హైదరాబాద్**




**నవరత్నాలు**

నవరత్నాలను జ్యోతిషరీత్యానే కాదు.. ఆరోగ్యరీత్యా కూడా వాడొచ్చని ఆరోగ్య భాగ్యం శీర్షికలో అందించిన వివరాలు చదివించాయి. మన ప్రాచీన ఆయుర్వేద ఘనతకు ఇది నిదర్శనం.

**– కె.కిశోర్, హైదరాబాద్**

### మే 2022 – ముఖ్య తేదీలు

| | | | |
|---|---|---|---|
| మే 1 | అంతర్జాతీయ కార్మిక దినోత్సవం | మే 11 | అన్నవరం సత్యదేవుని కల్యాణం |
| | వైశాఖ మాసం ఆరంభం | మే 12 | మోహిని ఏకాదశి |
| మే 2 | చంద్ర దర్శనం | మే 13 | పరశురామ జయంతి |
| మే 3 | అక్షయ తృతీయ | మే 15 | నృసింహ జయంతి |
| | లక్ష్మీపూజ | | వామన ద్వాదశి |
| | బలరామ జయంతి | మే 16 | బుద్ధ పూర్ణిమ/మహా వైశాఖ |
| | సింహాచలం శ్రీ వరాహా లక్ష్మీనరసింహ స్వామికి చందనోత్సవం | | సుబ్రహ్మణ్యావతార ఆవిర్భావం |
| | | | కూర్మావతార జయంతి |
| | రంజాన్ పర్వదినం | | శరభ జయంతి |
| మే 5 | డొల్లు కర్తరి | మే 17 | భూత మాతృత్సవం |
| మే 6 | శంకరాచార్య జయంతి | | నారద జయంతి |
| మే 7 | రామానుజాచార్య జయంతి | మే 19 | సంకష్ట హర చతుర్థి |
| | అల్లూరి సీతారామరాజు వర్ధంతి | మే 25 | హనుమంతుని జన్మతిథి |
| | రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి | | రోహిణి కార్తె ప్రారంభం |
| | | మే 26 | అపరైకాదశి |
| మే 8 | అంతర్జాతీయ మాతృ దినోత్సవం | మే 29 | సావిత్రీ వ్రతం |
| | | | లింగ వ్రతం |
| | గంగా సప్తమి | మే 30 | కృష్ణ పూజ |
| | | మే 31 | కరవీర వ్రతం |

### ఈ సంచికలో...


ధ్యాన బలం 14
బహ్మానందం 18





వైశాఖ వైభవం 20
పుణ్యఫల విశేషాల వైశాఖం 34





హనుమంతుడు రాముడికి సోదరుడా? 42
అంగదుడు 44
కృత్సమద మహర్షి 46
దారిద్ర్యాన్ని పోగొట్టే ఆరుద్ర వాన 48
అన్నదమ్ముల పంపకాలు 50
అతిగా తాపత్రయపడొద్దు! 52
ఇంట్లోనే స్నాక్స్ తయారీ 56





అదిగో.. అల్లదిగో యాదాద్రి క్షేత్రం 59
ఆరోగ్యానికి గాలే 'దిక్కు' 66


www.telugupatrika.net


**Disclaimer Notice**

Vidya Graphics Inc and / or Telugu Patrika, reserves the right to refuse advertisements for any reason. All prices of Advertisement are subject to change and on availability. The publishers of this magazine assume no responsibility for statements made by their advertisers, nor do they assume responsibility for statements / opinions expressed or implied in the columns / articles of the magazine. No part of this publication may be reproduced or transmitted in any form or by any mans, electronic or mechanical, without the permission from Vidya Graphics Inc or Telugu patrika. Advertising copy, logos, photos, and artwork appearing in the advertisements are the sole responsibility of individual advertisers, not of Vidya Graphics Inc or Telugu Patrika Magazine. All ediotorial photos are licensed under their respective owners.




నీ వల్ల ఒకరు కన్నీరు కారిస్తే అది పాపం నీ కోసం ఒకరు కన్నీరు కారిస్తే అది ప్రేమ.




www.telugupatrika.net

www.telugupatrika.net MAY 2022 Volume:6 Issue:5

అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

మన తెలుగు... మన వెలుగు

ఎడిటర్: డా॥ కుమార్ అన్నవరపు Ph.D. (Journalism)

అసోసియేట్ ఎడిటర్: రాజేశ్వరి అన్నవరపు M.A. (Telugu)

## సంపాదకీయం

# మనలోని త్రిశక్తులు



విశ్వ విన్యాసంలో మానవాతీత శక్తి ఉందని గ్రంథాలు చెబుతున్నాయి.

అంతవరకు ఎందుకు? మనిషి అంత:శ్శరీర నిర్మాణమే ఒక అద్భుతం.

జ్ఞాన, కర్మేంద్రియాలు అవిశ్రాంతంగా, పకడ్బందీగా పనిచేయడమే మానవ మేధస్సుకు అందని విడ్డూరం. అది చర్మచక్షువుకు గోచరించదు. మనోనేత్రంతోనే ఆ విన్యాసాన్ని వీక్షించాలి. ఆ శక్తి, సామర్థ్యాలను సాధించడానికి ఎంతో ఆధ్యాత్మిక సాధన చేయాలి. నిత్యశోధన చేయాలి. కఠోర మానసిక పరిశ్రమ కావాలి. సమర్థతకు సంయమనం జతకలవాలి. ఈ పనిని జీవితంలో తీరిక దొరికనపుడు ఎప్పుడో ఆరంభిద్దామంటే.. ఆ జాప్యమే కాలసర్పమై కాటు వేస్తుంది.

ఈ జీవయాత్రలో ప్రతి క్షణమూ విలువైనదే. అమూల్యమైనదే. ఏదేదో చేయాలని ఉంటుంది. ఏమీ చేయలేని నిస్సహాయత ఆవహించి నిర్వీర్యం చేస్తుంది. ఈ నిర్లిప్తతను, స్తబ్ధతను వీడి కాలాన్ని సద్వినియోగం చేసుకున్న వారు సాధకులవుతారు. విజేతగా నిలుస్తారు.

కాలం విలువ తెలుసుకున్న వారే కార్యసాధకుడు అవుతాడు.

మనం ఎంచుకున్న లక్ష్యం చేరుకోవడానికి సన్మార్గంలోనే పయనించాలి.

అత్యాశకు పోయి అడ్డదారులు తొక్కితే అవి బెడిసికొట్టి మొత్తం జీవితమే నాశనం అవుతుంది.

ఆశల సౌధం పేకమేడలా కుప్పకూలిపోతుంది.

మనం మరణించాక కూడా ప్రజల మనసులలో మెలగాలి.

ఎందరో మహానుభావులు ఈ సూత్రాన్ని నియమబద్ధమైన ప్రణాళిక ద్వారా ఆచరించి చూపారు.

ప్రతి దశలోనూ అత్యంత జాగరూకతతో వ్యవహరించి, ఎంచుకున్న రంగాల్లో విజయాలు సాధించి చరిత్రలో మహాత్ములలా మిగిలారు.

ప్రపంచంలో ఏ గ్రంథమైనా 'ధర్మమే జయిస్తుంది.. అధర్మం అపజయం పాలవుతుంది' అన్న సిద్ధాంతాన్నే ప్రచారం చేశాయి.

సత్యం, ప్రేమ, ధర్మం వంటివి సన్మార్గంలో నడిచిన వారందరూ పాటించి చూపారు.

ఆ లక్షణాలు ఏ యుగంలోనైనా శాశ్వత మైలురాళ్లుగా నిలిచి భావితరాలకు దిశానిర్దేశం చేస్తాయి.

మనం సాధించే విజయాలకు మూల సూత్రాలు- మూడు.

1. దృఢమైన కోరిక
2. నైపుణ్యం.
3. విషయ పరిజ్ఞానం.

ఇవి త్రిశక్తులు. వీటిలో ఏది లోపించినా మన లక్ష్యం పూర్తికాదు.

విజయాలు కోరుకునే వారికి ప్రయత్న సాధనలో అపజయాలూ ఎదురవుతాయి. అది సహజం. అయితే, ఆ అపజయాలను నిచ్చెన మెట్లుగా చేసుకుని ముందుకు సాగే వాడే లక్ష్య సాధకుడు అవుతాడు.

- కుమార్ అన్నవరపు
రాజేశ్వరి అన్నవరపు

www.telugupatrika.net

email: vidyagraphicsusa@gmail.com, telugupatrikausa@gmail.com

**Telugu patrika** (USPS # pending), May 2022, Volume 6, Issue 5 is published monthly by Telugu Patrika, 2105 Matthews view, Cumming, GA 30041. Application to Mail at Periodicals Prices Pending at Cumming, GA. POSTMASTER: Send address changes to Telugu Patrika, 2105 Matthews View, Cumming GA 30041.

# REFINANCE AT A LOWER RATE



## Mortgage Interest Rates Drop to Historic Lows!

Act quickly -before rates go back up.
**CALL TODAY!**

---

**Ramesh Bodhireddy**
Mortgage Loan Originator, NMLS: 1837505
SLR Mortgage, Inc.
Tel: **678-982-5858**
Ramesh@SLRMortgage.com
4080 McGinnis Ferry Rd, Suite 1308,
Alpharetta GA 30005
www.SLRMortgage.com

SLR MORTGAGE

Now is the perfect time to refinance into a low 30-year fixed rate mortgage. If you have an ARM, a higher fixed-rate mortgage, or a first and second mortgage that you'd like to consolidate into one loan, then you should call immediately!

### Call Today for Pre-Approval or for free rate quotes on your

- Purchases
- Refinances
- New Construction Loans
- Zero Closing cost Loans
- Commercial Loans

**www.SLRMortgage.com**
is your online resource for personalized mortgage solutions, fast customized quotes, great rates, & service with integrity. We will help you navigate the Mortgage maze,make sure all the legalities are competently handled so that the closing goes smoothly and you can take possession of your new castle!

www.telugupatrika.net

అమెరికా తెలుగు పత్రిక
తెలుగువారి మానస పుత్రిక
www.telugupatrika.net

2022 2022

# మే - 2022

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| **1**<br>వైశాఖము<br>శు.పాడ్యమి.17:55<br>భరణి.12:41<br>దు.18:33-19:27<br>వ.01:52(+)-<br>03:38+ | **2**<br>వైశాఖము<br>శు.విదియ.19:48<br>కృత్తిక.15:04<br>దు.14:02-14:56<br>16:45-17:39 | **3**<br>వైశాఖము<br>శు.తదియ.22:02<br>రోహిణి.17:48<br>దు.09:30-10:24<br>00:32(+)-01:13+<br>వ.08:53-10:40<br>00:06(+)-01:54+ | **4**<br>వైశాఖము<br>శు.చతుర్థి.00:30+<br>మృగశిర.20:47<br>దు.13:07-14:02<br>వ.06:15(+)-<br>08:03+ | **5**<br>వైశాఖము<br>శు.పంచమి.03:02+<br>ఆరుద్ర.23:50<br>దు.11:18-12:13<br>16:46-17:40 | **6**<br>వైశాఖము<br>శు.షష్ఠి.05:26+<br>పునర్వసు.02:48+<br>దు.09:28-10:23<br>14:02-14:57<br>వ.13:19-15:07 | **7**<br>వైశాఖము<br>శు.సప్తమి.పూర్తి<br>పుష్యమి.05:28+<br>దు.06:43-07:38<br>07:38-08:33<br>వ.11:41-13:28 |
| **8**<br>వైశాఖము<br>శు.సప్తమి.07:30<br>ఆశ్లేష.పూర్తి<br>దు.18:36-19:31<br>వ.19:25-21:10 | **9**<br>వైశాఖము<br>శు.అష్టమి.09:02<br>ఆశ్లేష.07:38<br>దు.14:02-14:57<br>16:47-17:42<br>వ.20:24-22:06 | **10**<br>వైశాఖము<br>శు.నవమి.09:54<br>మఖ.09:10<br>దు.09:26-10:21<br>00:33(+)-01:13+<br>వ.17:26-19:05 | **11**<br>వైశాఖము<br>శు.దశమి.10:01<br>పూ.ఫల్గుని.09:58<br>దు.13:07-14:02<br>వ.17:10-18:47 | **12**<br>వైశాఖము<br>శు.ఏకాదశి.09:21<br>ఉత్తర.ఫల్గుని.10:00<br>దు.11:16-12:11<br>16:48-17:43<br>వ.18:09-19:43 | **13**<br>వైశాఖము<br>శు.ద్వాదశి.07:57<br>త్రయోదశి.05:52+<br>హస్త.09:18<br>దు.09:25-10:20<br>14:02-14:57<br>వ.16:52-18:22 | **14**<br>వైశాఖము<br>శు.చతుర్దశి.03:15+<br>చిత్తా.07:58<br>స్వాతి.06:05+<br>దు.06:37-07:33<br>07:33-08:28<br>వ.13:07-14:36 |
| **15** ○<br>వైశాఖము<br>శు.పౌర్ణమి.00:13+<br>విశాఖ.03:48+<br>దు.18:40-19:36<br>వ.11:09-12:36 | **16**<br>వైశాఖము<br>బ.పాడ్యమి.20:55<br>అనురాధ.01:16+<br>దు.14:02-14:58<br>16:49-17:45<br>వ.07:23-08:49<br>06:16(+)-07:41+ | **17**<br>వైశాఖము<br>బ.విదియ.17:30<br>జ్యేష్ఠ.22:40<br>దు.09:23-10:19<br>00:34(+)-01:14+<br>వ.05:49(+)-<br>07:15+ | **18**<br>వైశాఖము<br>బ.తదియ.14:06<br>మూల.20:07<br>దు.13:06-14:02<br>వ.18:41-20:07<br>04:47(+)-06:14+ | **19**<br>వైశాఖము<br>బ.చతుర్థి.10:53<br>పూర్వాషాఢ.17:47<br>దు.11:14-12:10<br>16:50-17:46<br>వ.01:08(+)-<br>02:36+ | **20**<br>వైశాఖము<br>బ.పంచమి.07:58<br>షష్ఠి.05:29+<br>ఉత్తరాషాఢ.15:48<br>దు.09:22-10:18<br>14:02-14:58<br>వ.19:33-21:03 | **21**<br>వైశాఖము<br>బ.సప్తమి.03:29+<br>శ్రవణ.14:16<br>దు.06:33-07:29<br>07:29-08:25<br>వ.18:06-19:38 |
| **22**<br>వైశాఖము<br>బ.అష్టమి.02:04+<br>ధనిష్ఠ.13:17<br>దు.18:44-19:40<br>వ.20:21-21:56 | **23**<br>వైశాఖము<br>బ.నవమి.01:15+<br>శతభిష.12:52<br>దు.14:03-14:59<br>16:52-17:48<br>వ.19:19-20:56 | **24**<br>వైశాఖము<br>బ.దశమి.01:02+<br>పూర్వాభాద్ర.13:03<br>దు.09:20-10:17<br>00:35(+)-01:15+<br>వ.22:58-00:37+ | **25**<br>వైశాఖము<br>బ.ఏకాదశి.01:24+<br>ఉత్తరాభాద్ర.13:50<br>దు.13:06-14:03<br>వ.02:29(+)-<br>04:10+ | **26**<br>వైశాఖము<br>బ.ద్వాదశి.02:17+<br>రేవతి.15:09<br>దు.11:13-12:10<br>16:53-17:50 | **27**<br>వైశాఖము<br>బ.త్రయోదశి.03:39+<br>అశ్విని.16:56<br>దు.09:20-10:16<br>14:03-15:00<br>వ.12:39-14:22<br>03:26(+)-05:10+ | **28**<br>వైశాఖము<br>బ.చతుర్దశి.05:24+<br>భరణి.19:09<br>దు.06:29-07:26<br>07:26-08:23 |
| **29** ●<br>వైశాఖము<br>బ.అమావాస్య.పూర్తి<br>కృత్తిక.21:42<br>దు.18:48-19:44<br>వ.08:26-10:12 | **30** ●<br>వైశాఖము<br>బ.అమావాస్య.07:29<br>రోహిణి.00:31+<br>దు.14:04-15:01<br>16:54-17:51<br>వ.15:35-17:22 | **31**<br>జ్యేష్ఠము<br>శు.పాడ్యమి.09:48<br>మృగశిర.03:31+<br>దు.09:19-10:16<br>00:37(+)-01:16+<br>వ.06:49-08:37 | | | | |

## పండగలు

1.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 3.అక్షయ తృతీయ బలరామ జయంతి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామికి చందనోత్సవం, రంజాన్ పర్వదినం 6. శంకరాచార్య జయంతి 8. అంతర్జాతీయ మాతృ దినోత్సవం 16.బుద్ధ పూర్ణిమ 25.హనుమంతుని జన్మతిథి





సోమరితనాన్ని మించిన సన్నిహిత శత్రువు మరొకటి లేదు.

www.telugupatrika.net

SUPPORTED BY

Gujarat Tourism

Georgia Clinic, PC

EMBASSY NATIONAL BANK

# Vadilal INTERNATIONAL GUJARATI FILM FESTIVAL



## ATLANTA, GA

## Venture Cinema 12

TV ASIA HD

INITIATED BY

1947 PRODUCTION AND ENTERTAINMENT INC. | rostrum MEDIA

## ઇન્ટરનેશનલ ગુજરાતી ફિલ્મ ફેસ્ટિવલ

## MAY 20|21|22 2022

| | | | |
|---|---|---|---|
| FEATURE FILMS | 3 DAYS | RED CARPET | Venture Cinemas 12 |
| SHORT FILMS | 3 SCREENS | MEET & GREET | 3750 Venture Dr, |
| DOCUMENTARIES | 3 DIMENSIONS | AWARD CEROMONY | Duluth, GA 30096 |

FESTIVAL DIRECTOR



**UMESH SHUKLA**
Writer | Director | Actor

JURY



**GOPI DESAI**
Actor | Director

JURY



**JAY VASAVADA**
Authors | Orator | Columnist

JURY



**SAUMYA JOSHI**
Poet | Writer | Director | Actor

JURY



**FAROUKH MISTRY**
CINEMATOGRAPHER

FOR SUPPORT & MORE INFORMATION CALL: +1 678 463 6613 | +1 404 499 6854

WE Whizz Entertainment

MEDIA PARTNERS (USA) — PRINT MEDIA PARTNER — TRAVEL PARTNER

khabar | The Indian Eye | GARAVI GUJARAT | INDIA TRIBUNE | BHARAT MEDIA | THE AMERICAN BAZAAR

COMMUNITY PARTNERS — RADIO PARTNER — DIGITAL MEDIA PARTNER — DIGITAL AGENCY PARTNER — PR PARTNER

Ambaji USA Shree Shakti Mandir | GUJARATI LITERARY SOCIETY OF USA | VSA | RADIO ZINDAGI | wownow | blowhorn

WWW.GUJARATIFILMFESTIVAL.COM

www.telugupatrika.net

ఆధ్యాత్మిక కథ

# ధ్యాన బలం

కార్తీక పున్నమి రోజు. ఆకాశం నిర్మలంగా ఉంది. వెన్నెల పిండారబోసినట్టు ప్రకాశిస్తోంది. జేతవనంలోని బౌద్ధారామం దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందుతోంది. ఆ రోజు ఉదయం నుంచి ఎందరెందరో భిక్షువులు జేతవనానికి వస్తూనే ఉన్నారు. మళ్లీ మూడు నెలల తరువాత ఆరామం భిక్షువులతో నిండుగా కళకళలాడుతోంది.

బౌద్ధ భిక్షువులకు ఆషాఢ పున్నమి నుంచి



కార్తీక పున్నమి వరకు వర్షావాస కాలం. ఈ నాలుగు నెలల కాలంలో ఓ మూడు నెలలు ఆషాఢ పున్నమి నుంచి ఆశ్వయుజ పున్నమి వరకూ, లేదా శ్రావణ పున్నమి నుంచి కార్తీక పున్నమి వరకూ గల మూడు నెలల కాలంలో భిక్షువులు గ్రామాల వెంట తిరుగుతూ భిక్ష స్వీకరించకూడదు. సాధ్యమైనంత వరకు గ్రామాలకు, జనావాసాలకు దూరంగా వనాలలోనో, కొండ గుహల్లోనో ఏకాంతంగా గడపాలి. ధ్యాన సాధన పెంపొందించుకోవాలి. తమను తాము తీర్చిదిద్దుకోవాలి. ఆ మూడు మాసాల సాధన ఫలితాన్ని వచ్చాక మిగిలిన భిక్షువులతో పంచుకోవాలి. ఇక ఆనాటి నుంచి తిరిగి చారిక చేస్తూ ధమ్మ ప్రచారానికి వెళ్లిపోవాలి.

అలా వర్షావాసం గడిపి వచ్చిన వారిలో ఇద్దరు మిత్రులు ఉన్నారు.

ఒకరు సుమేధుడు. రెండో వాడు తిష్యుడు. ఇద్దరూ వచ్చి బుద్ధుడికి నమస్కరించారు. ఒకపక్క నిలబడ్డారు.

'భిక్షువులారా! మీ వర్షావాసం సుఖంగా గడిచిందా? మీ సాధన చక్కగా సాగిందా?' అని బుద్ధుడు వారిద్దరినీ అడిగాడు.

ఇద్దరూ 'భగవాన్! అంతా సవ్యంగా సాగింది' అని నమస్కరిస్తూ తలలూపారు.

అప్పుడు బుద్ధుడు ముందుగా 'తిష్యా! వర్షావాస కాలంలో నువ్వు ఏం చేశావు?' అని అడిగాడు.

తిష్యుడు కాస్త ముందుకు వచ్చి, 'భగవాన్! నేను ఉన్నచోట వనం చాలా సుందరంగా ఉంది. అక్కడ ఒక కొలను ఉంది. ఆ కొలనులో రకరకాల తామరలు ఉన్నాయి. నా ధ్యాసనంతా తామరపూలపైనే కేంద్రీకరించాను. ఆ పూల మీద వాలే తుమ్మెదలు, రంగురంగు రెక్కల సీతాకోకచిలుకలూ వాటి ఝుంకారాలపై మనసు నిలిపాను. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ గడిపాను' అని బదులిచ్చాడు.

'మరి నువ్వు ఏం చేశావు సుమేధా?' అని బుద్ధుడు రెండో శిష్యుడిని అడిగాడు.,

'భగవాన్! నేను ఆ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ధ్యానసాధన చేసి ఏకాగ్రతను, ఎరుకను సాధించాను. ధ్యానంలో మరో మెట్టుకు చేరాను' అని తాను పొందిన స్థితిని గురించి బుద్ధుడికి చెప్పాడు సుమేధుడు.

అప్పుడు బుద్ధుడు- 'భిక్షువులారా! భిక్షువులు ధ్యానసాధనలో బలహీనులు కాకూడదు. ధ్యానబల సంపన్నులు కావాలి. బలమైన గుర్రమే యుద్ధంలో విజయం సాధిస్తుంది. పోటీలో గెలుపొందుతుంది. భిక్షువులు కూడా అంతే. ధ్యానబల సంపన్నుడైన భిక్షువే దు:ఖ నివారణ మార్గంలో ముందుంటాడు. గొప్ప భిక్షువుగా రాణిస్తాడు. నిర్వాణ పథాన్ని పూర్తిగా దాటగలుగుతాడు. తిష్యా! ఇక నీ సమయాన్ని ఎప్పుడూ వృథా చేసుకోకు. బలాన్ని పోగొట్టుకోకు' అని బోధించాడు.

ఆ తర్వాత వర్షావాస కాలంలో తిష్యుడు కూడా ధ్యానబలాన్ని సాధించాడు.

## నవ్వుకుందాం

**మే 1, ఆదివారం, 2022**

**ప్రపంచ నవ్వుల దినోత్సవం**



### నవ్వుల 'అధ్యయనాలు'

మన నిజ జీవితంలో మనకు నవ్వు తెప్పించే సందర్భాలు సినిమాల్లోని కామెడీ సన్నివేశాలంత సరదాగా ఉండవు. కాబట్టి నవ్వుకోవడం, నవ్వు తెప్పించుకోవడం వంటి సరదా సందర్భాలను తరచూ సృష్టించుకోవాలి. ఎదుటి వారి ముఖ కవళికలు, కామెంట్లు, చేష్టలు కొన్నిసార్లు పగలబడి నవ్విస్తాయి. అయితే, మనం నవ్వే నవ్వు అవతలి వారిని బాధించి ఏడిపించకూడదు!.

ఇక, జీవితంలో ఎవరు ఎక్కువగా నవ్వుతారంటే.. మగవాళ్ల కంటే ఆడవాళ్లే ఎక్కువసార్లు నవ్వుతారట. మనసు దోచుకున్న మగువను నవ్వించడానికి మగవాళ్లు నానా తంటాలూ పడితే తమకు నచ్చిన వాడి సన్నిధిలో అతివలు అధికంగా నవ్వులు కురిపిస్తారట. కలిసి ఉన్న సమయంలో 62 శాతాన్ని నవ్వులతో ముంచెత్తే మగవాళ్లను అమ్మాయిలు ఇష్టపడితే తమ హాస్యంలో కనీసం 65 శాతానికి స్పందించే అమ్మాయిలను అబ్బాయిలు కోరుకుంటారని అధ్యయనాలు చెబుతున్నాయి. అడల్ట్ జోకులు పురుషులకు చక్కిలిగింతలు పెడితే, మహిళలు హాస్యరసం ఒలికే, హుందాగా ఉండే జోకుల్ని ఎంజాయ్ చేస్తారట. తమ మీద తామే జోకులు వేసుకుని నవ్వుకోగలిగే వాళ్లకు ఆత్మవిశ్వాసం స్థాయి ఎక్కువట. తమ మీద ఇతరులు పేల్చే జోకుల్ని తట్టుకోలేని వాళ్లు ఆత్మన్యూనతతో బాధపడే వారి కింద లెక్క అని కూడా అధ్యయనాలు తేలుస్తున్నాయి. సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఉన్న ఉద్యోగులే ఎక్కువ సామర్థ్యంతో పని చేయగలు గుతారని మరో అధ్యయనం తేల్చింది.

www.telugupatrika.net



వంద పనులు వందసార్లు చేస్తే రాదు విజయం. ఒకే పనిని వంద రకాలుగా ప్రయత్నిస్తే వచ్చేదే విజయం.





- Purchases
- Refinances
- Commercial Loans

Shiva Vure
MLO, NMLS#1876791-GA#68098
Cell: 424.225.1656
www.sslendinginc.com
sslendinginc@gmail.com

SS Lending Inc
Connecting the Dots..

1770 Dahlia Dr, Cumming, GA -30040 NMLS#1885335-GA#68077 Ph:678.956.5969


www.telugupatrika.net

# బ్రహ్మానందం

మనిషికి ఆనందాన్ని మించిన ఆరోగ్యం లేదు. అంతకుమించిన ఐశ్వర్యం లేదు. కానీ, మనిషి జీవితంలో ఆనందం కోసమంటూ విషాదాన్ని సృష్టించుకుంటున్నాడు. మానవ జీవితాల్లో ఇదో పెద్ద విషాదం. ఆనందం అంటే ఏమిటి? అదెక్కడ దొరుకుతుంది?..వీటికి సమాధానాలను నేడు 'గూగుల్'లో సెర్చ్ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. నిజమైన ఆనందం మన మనసులోనే ఉంటుంది. ఆ విషయాన్ని కనుగొనడమే అసలైన ఆనందం. జీవితంలో ఆనందాన్ని మించిన ఐశ్వర్యం లేదు. జీవితంలో అష్టైశ్వర్యాలున్నా.. అందులో ఒకటైన ఆనందం లేకపోతే మిగతావన్నీ వృథానే. అందుకనే ఆనందాన్ని మించిన ఐశ్వర్యం లేదు. ఇది ఉంటే మాత్రం మిగతావన్నీ రాణిస్తాయి. అటువంటి ఆనందాన్ని పొందాలంటే జీవితాన్ని ఆధ్యాత్మిక వనం చేసుకోవాలి. ఓ సినీ కవి- 'లేనిది కోరేవు.. ఉన్నది వగచేవు' అని చెప్పినట్టు మనమంతా ఉన్న వాటి పట్ల చులకన భావంతో ఉన్నాం. లేని వాటి కోసం అర్రులు చాస్తూ భ్రమల్లో బతుకుతున్నాం. జీవం లేని వాటిని ప్రేమిస్తున్నాం. ప్రాణంతో ఉన్న వాటిని నిర్లక్ష్యం చేస్తున్నాం. ఇలా చేస్తే ఆనందం దక్కుతుందా? లేని దాని కోసం వెంపర్లాడటమే ఆనందమనే మాయలో పడి కొట్టుమిట్టాడుతూ దానిని జీవన విధానంగా మార్చుకుంటున్నాం. ఇతరులతో పోల్చుకుంటూ మనల్ని మనం చిన్నబుచ్చుకుంటున్నాం.

ప్రతి ఒక్కరు జీవితంలో కోరుకునేదేమిటి?
సమాధానం: ఆనందంగా జీవించడం.

**ఆనందంగా ఉండాలంటే కావాల్సింది ఏమిటి?**

**సమాధానం:** ఆరోగ్యం.

మనం మంచి శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉంటే మన ఆలోచనలు బాగుంటాయి. మన చేతలు బాగుంటాయి. మనం చేసే ప్రతి పనీ మంచి ఫలితాన్నీ, ఆనందాన్నీ ఇవ్వాలని ఆశిస్తాం. అది సహజమే. కానీ చేసే కర్మను బట్టే ఫలితం ఉంటుంది. కొన్ని తాత్కాలికమైన స్వల్పకాలిక ఆనందాలను ఇస్తాయి. అయితే, ఒక్కటి మాత్రమే శాశ్వతానందాన్ని ఇస్తుంది. అదేమిటో తెలుసుకుంటే జీవితం ఆరోగ్యానందాల కలబోత అవుతుంది. 'వేదాంత పంచదశి' అనే గ్రంథంలో మూడు రకాలైన ఆనందాలను గురించి వివరించారు.

1. **విషయానందం.**
2. **విద్యానందం.**
3. **బ్రహ్మానందం.**

ఈ మూడింటిలోనూ మళ్లీ బ్రహ్మానందం శ్రేష్ఠమైనది. ఇది శాశ్వతమైనదని ఇతిహాసాలు, పురాణాలు, భాగవతాది గ్రంథాలు చెబుతున్నాయి.

**విషయానందం కొంతకాలమే..**

సిరి సంపదలు, భోగాలు, దాంపత్యం, బంధాలు, మమకారాలు, సుఖసంతోషాలు.. ఇవన్నీ విషయానందం ఇచ్చే అంశాలు. ఇవన్నీ మన జీవన దశలో వివిధ కాలాల్లో ఉంటూ వివిధ కాలాల్లో క్రమేపీ కనుమరుగవుతుంటాయి. ఒడిదుడుకుల జీవన గమనంలో ఆటుపోట్లకు గురవుతుంటాయి. కొన్ని సందర్భాల్లో విషయవాంఛలు సైతం వెగటుగా అనిపిస్తాయి.

**విద్యానందమూ పరిస్థితులకు లోబడేదే..**

ఇక, రెండోదైన విద్యానందం అనేది జ్ఞానాభిలాష మూలంగా కలుగుతుంది. ఇది గౌరవాన్ని పెంచుతుంది. మనిషిని రాజపూజితునిగా చేస్తుంది. అహంకారం, పరిస్థితుల స్థితిగతులు ఈ ఆనందాన్ని తుంచివేయవచ్చు. కాబట్టి విద్యానందం పొందాలనుకునే వారు పరిస్థితుల విషయంలో జాగరూకులై ఉండాలి.

**బ్రహ్మానందమే శాశ్వతం..**

మూడోదైన బ్రహ్మానందం- ఆత్మకు సంబంధించిన జ్ఞానం. ఈ సకల సృష్టిలో ఏది సత్యమై, నిత్యమై వెలుగొందుతూ, చైతన్యవంతంగా ప్రకాశిస్తూ ఉంటుందో, ఏది ఈ చరాచర జగత్తుకు మూలమో, జీవుల పుట్టుక, మరణాలకు కారణహేతువో- ఆ బ్రహ్మాండమైన వెలుగును భగవత్ స్వరూపంగా గ్రహించగలిగేదే బ్రహ్మజ్ఞానం. ఇలా గ్రహించగలిగే జ్ఞానం ఇచ్చేదే అఖండమైన బ్రహ్మానందం. అది శాశ్వతానందాన్ని చేకూరుస్తుంది. ఇక దానికి తుది అంటూ లేదు. నిజమైన ఆనందాన్ని కోరుకునే వారు బ్రహ్మానందాన్ని మాత్రమే కోరుకోవాలి. అదొక్కటి మాత్రమే శాశ్వతానందాన్ని కలిగించేది అని తెలుసుకోవాలి.



www.telugupatrika.net



"చావడానికి సిద్ధపడి ప్రతి క్షణం హాయిగా బతుకు, ప్రతి చిన్నదానికి భయపడి ప్రతిక్షణం చస్తూ బతకకు."

ITA
IncorpTaxAct
Fast | Accurate | Professional

The Legal process of creating a company can be lengthy and complicated. We will handle the many forms and requirements of legal documents allowing you to focus on the other aspects of your new business.

Want to open a INC., LLC., or Non-profit? Let us handle the legal process!

Create your new company for only $150!



Umang Thakkar

**Call 770-682-3119 to schedule a FREE CONSULTATION and FREE TAX PLANNING Session today**



- Individual Taxes
- Corporate Taxes
- Tax Planning
- Representation
- Audit Support
- Foreign Assets & Income Reporting
- Accounting services
- Payroll Services
- Sales Tax Returns
- Incorporation
- Corporate Compliance
- Registered Agent

www.incorptaxact.com
umang@incorptaxact.com

4080 McGinnis Ferry Road, Ste 204, Alpharetta, Georgia 30005


www.telugupatrika.net


payroll360

***Payroll & HR Services Simplified***

Accurate | Affordoble | Timely

- Comprehensive Payroll Processing & HR support
- Quarterly & End of year Payroll Tax Returns
  End of year W-2s and 1099s
- Direct Deposit, Individual Employee login & Master Employer Access
- Filling Workers Compensation Audit
- Support with DOL & Payroll Returns Audit
- New Employer Withholding & DOL Registrations
- Multi-state Payroll and Tax Return Fillings
- HR Support with Employee On-boarding,E-Signing of I-9 and W4
- Online Offer Letters, Online Timeclock and Online Time-off Request Overtime calculations
- Online Employee Files



payal@payroll360.pro

***Contact us today!***

4080 Mcginnis Ferry Rd,
Bldg 200 , Ste 204
Alpharetta , GA 30005
(678) 894-9230
payroll@payroll360.pro



## ముగ్గురు ప్రయాణికులు..

ఒకసారి ఓ రత్నాల వ్యాపారి, పండితుడు, సన్యాసి ఓడలో ప్రయాణిస్తున్నారు. ఉన్నట్టుండి సముద్రంలో భీకరమైన తుఫాను చెలరేగింది. భయంకరమైన గాలులు చుట్టుముట్టాయి. అలలు ఎగసిపడుతూ మహా కల్లోలం చెలరేగింది. కల్పాంతరం జరగబోతోందా అన్నట్టుగా వాతావరణం తయారైంది. అలలు ఓడను ముంచేసేట్టుగా ఉన్నాయి.

రత్నాల వ్యాపారి తన సంచిలో మూటగట్టిన రత్నాలను గట్టిగా గుండెలకేసి హత్తుకున్నాడు. 'ఈ రత్నాల విలువ అపారం. వీటిని ఇలా పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందే దేవుడా!' అంటూ వగచాడు.

పండితుడు తన తాళపత్ర గ్రంథాల వైపు జాలిగా చూసుకున్నాడు. 'ఎన్ని సన్మానాలు అందుకున్నాను. ఎంత జ్ఞానం నిక్షిప్తమై ఉంది? ఎంత కష్టపడి వీటిని గ్రంథస్తం చేశాను? ఇప్పుడిలా అర్థాంతరంగా వీటిని పోగొట్టుకోవాల్సి వస్తోంది' అనే చింతనలో అతనిలో బాధ, భయం ఆవహించాయి. తన పరిస్థితిని తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నాడు పండితుడు.

ఇక, చిద్విలాసంగా నవ్వుతూ సముద్రంలో చెలరేగుతున్న కల్లోలాన్ని చూస్తున్నాడు మూడవ వాడైన సన్యాసి.

'ఇంకాసేపట్లో ఈ ఓడ మునగబోతోంది. భయం లేదా? మనిషివి కాదా నువ్వు? ఏమిటా హాసం?' అంటూ ప్రశ్నించారు ఆ సన్యాసిని మిగతా ఇద్దరు.

'ఎందుకు భయం? భయపడితే వచ్చే ప్రళయం ఆగుతుందా?' అంటూ తన తప:మండలంలోని నీటిని సముద్రంలో పోశాడు సన్యాసి.

'చూడండి! ఈ అనంత జలరాశి నుంచి వచ్చిన కమండలంలోని నీటి బిందువులు తిరిగి సముద్రంలోకే చేరాయి. ఎందుకు విచారం?' అంటున్న ఆ సన్యాసి మాటలు విన్న వారిద్దరికి అంతటి ప్రళయ సన్నివేశంలోనూ ఆయన మాటల్లోని అంతరార్థం బోధపడింది.

బ్రహ్మానందం ఎలా కలుగుతుంది?

బ్రహ్మజ్ఞాని ఏ స్థితిలో అయినా, విషాదంలో అయినా నవ్వగలడు. వినోదంలోనూ వైరాగ్యచింతనను వీడడు. అన్నీ గ్రహించుకోగలిగే స్థితి అది. శాశ్వతానందమయ స్థితి అది. విషయానందం కన్నా విద్యానందం మిన్న. విద్యానందం కన్నా బ్రహ్మానందం అనేక రెట్లు గొప్పది. యోగులు, సిద్ధులు, మహాజ్ఞానులు బ్రహ్మానందాన్ని అనుభవించిన వారే. సగటు మనుషులమైన మనకు బ్రహ్మానంద స్థితి ఎలా కలుగుతుంది?

లౌకిక జగత్తులో బంధాలు తెంచుకునేవి కాదు కదా! కాబట్టి బ్రహ్మానందాన్ని పొందాలంటే మన పూర్వీకులు విధించిన ఆశ్రమ ధర్మాలు పాటించడం అనివార్యం.



అభ్యాస, వైరాగ్యాలతోనే ముక్తి

**ప్రజాకవి వేమన 'అనగనగ రాగమతిశయిల్లుచునుండు.. తినగ తినగ వేము తియ్యనుండు' అన్నాడు.**

**అభ్యాస, వైరాగ్యాలు అలవర్చుకుంటూ భగవానుడి స్మరణ సదా కొనసాగిస్తూ మన జీవన పయనం సాగాలి. కలియుగంలో స్మరణ మాత్రం చేతనే ముక్తి లభిస్తుందంటారు. 'ఏ స్థితిలో ఉన్నా భగవన్నామ స్మరణ సాగించడం, ప్రతి కర్మ ఫలితమూ ఈశ్వర ప్రసాదమే' అని భావిస్తూ సాగిపోతూ ఉంటే- బ్రహ్మానందం దానికదే తరింపచేస్తుందని విశ్వసించాలి.**

బ్రహ్మజ్ఞానం, బ్రహ్మానందం ఎలా పొందాలో మన పురాణేతిహాసాల్లో విపులంగా ఉంది. కొందరు నిష్ఠతో బ్రహ్మానందాన్ని పొందితే.. ఇంకొందరు గర్వాహంకారాలతో దానిని కాలదన్నుకున్నారు. 'ఏది లేదో అది లేదు. ఏది ఉందో అది మాత్రమే ఉంది'.. ఇదే బ్రహ్మానందం పొందడానికి ప్రాథమిక సూత్రం. దీనిని అన్ని విషయాలకూ వర్తింపచేసుకుంటే, సరిగా అర్థం చేసుకోగలిగితే అందరూ బ్రహ్మానందాన్ని పొందవచ్చు.



www.telugupatrika.net



మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండటానికి ప్రయత్నించు.




# PATEL® BROTHERS



*"Celebrating Our Food.. Our Culture"*

**One Stop Shop for Fresh & Finest Products**

- Fresh Vegetables
- Fresh Sweets
- Ayurvedic Medicines
- Spices
- Dairy
- Frozen Products
- Cookware
- Ready to Eat Items etc.,

BEST TASTE SWAD® IN TOWN

**Winter hours: Sunday to Thursday 10.00 am to 8.00 pm.**
**Friday & Saturday 10.00 am to 8.30 pm.**

**Phone: 770-781-6557, Fax: 770-781-6577**

**email.: suwanee@patelbros.com**

*With Best Compliments from*

**Patel Brothers**
1709 Church Street
Suite #F
Decatur, GA

**Patel Brothers**
3230 Caliber Street
Suite B 100
Suwanee, GA 30024

**Patel Brothers**
2646 George Busbee
Pkwy NW
Kennesaw,
GA 30144


www.telugupatrika.net

# వైశాఖ వైభవం



**తెలుగు పంచాంగ కాలమానం ప్రకారం రెండో మాసం వైశాఖం. ఆంగ్లమానం ప్రకారం ఇది సంవత్సరంలో ఐదో నెల. వైశాఖ మాసానికి మాధవ మాసమని పేరు. అంటే విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. వైశాఖ మాస వైభవం అంతా ఇంతా కాదు. ఈ మాసంలో విశేష దానాలు చేస్తారు. వైశాఖ మాస స్నానాలు చాలా పవిత్రమైనవి. హనుమజ్జయంతి, నృసింహ జయంతి, జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి, రామానుజ జయంతి, అక్షయ తృతీయ, రంభా వ్రతం, బుద్ధపూర్ణిమ వంటివి ఈ మాసంలో వచ్చే ప్రధాన పర్వాలు.**

**2022- మే 1, ఆదివారం, వైశాఖ శుద్ధ పాడ్యమి నుంచి**
**2022- మే 31, మంగళవారం, జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి వరకు..**

**శ్రీశుభకృతు నామ సంవత్సరం- వైశాఖ మాసం- వసంత రుతువు- ఉత్తరాయణం**

భగవంతుని అనుగ్రహం పొందడానికి కొన్ని మాసాలు అనుకూలం. అటువంటి మాసాల్లో వైశాఖం ఒకటి. ఆధ్యాత్మిక సాధనకు అనువైన మాసం కాబట్టే దీనిని 'సాధన మాసం' అన్నారు. వసంత రుతువులో వచ్చే రెండో మాసమిది. ఈ కాలంలో చెట్లు చిగురించి, పూలు విరబూస్తాయి. వైదికంగా దీన్ని 'మాధవ మాస'మనీ అంటారు. అనేకానేక పురాణాల మాదిరిగానే వైశాఖ పురాణం కూడా ఉనికిలో ఉంది. దీనిని వ్యాసదేవుడు రచించాడు. లక్ష్మీ నారాయణుల ఆరాధనకు వైశాఖ మాసం చాలా ప్రసిద్ధమైనది. వైశాఖ మాసంలో ముఖ్యంగా ఆచరించాల్సిన వ్రతాలు రెండు. అవి- వైశాఖ శుద్ధ పాడ్యమి నుంచి అమావాస్య వరకు ఒక్కరోజు కూడా క్రమం తప్పకుండా నిత్యం నారాయణుడిని తులసి దళాలతో ఆరాధించాలి. ఆ తులసి కూడా కృష్ణ తులసి అయి ఉండాలి. దీనిని విష్ణువుకు సమర్పించడం శ్రేష్ఠం. విష్ణు సహస్ర నామ పారాయణకు ఈ మాసమే ఉద్దిష్టమైనది. ఈ మాసం పొడవునా అశ్వత్థ వృక్షానికి నిండుగా నీళ్లు పోసి ప్రదక్షిణలు చేయాలి. నెలంతా ఇలా



చేస్తే అభీష్టసిద్ధి కలుగుతుంది. పితృదేవతలు సంతృప్తి చెందుతారని పెద్దలు చెబుతారు. శివారాధనకూ వైశాఖ మాసం ప్రశస్తమైనది. ఈ నెలంతా శివుడికి అభిషేకం చేయాలి. ఈ మాసంలో చేసే శివారాధన, అభిషేకాలు ఆది ఆధ్యాత్మిక, ఆది భౌతిక, ఆది దైవిక తాపత్రయాలను తొలగించి మనశ్శాంతిని కలిగిస్తాయి. శివాలయాలలో లింగానికి పైన ధారాపాత్ర ఏర్పాటు చేయాలి. దీని నుంచి ధారగా నీరు శివలింగంపై పడేలా చేయాలి. దీనివల్ల సృష్టిలో ఉన్న వేదనలు, తాపాలు, అరిష్టాలు నశిస్తాయని నమ్మిక. వైశాఖం.. 'ఉదకుంభ మాసం'గానూ ప్రసిద్ధి. అంటే నీటితో నింపిన పాత్రను దానం చేయడం. బాటసారులకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి నీటిని దానం చేయడం వైశాఖంలో ముఖ్యమైనది. ఈ మాసం నాటికి ఎండలు మండిపోతాయి. సూర్యుడు అగ్నిగోళంలా మండుతాడు. ఈ కాలంలో కలిగే వేసవి తాపం నుంచి పశుపక్ష్యాదులను, మనుషులను రక్షించేందుకు నీటిని దానం చేయాలనే నియమం ఏర్పడింది. చాంద్ర మానం ప్రకారం చంద్రుడు విశాఖ నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసమనే పేరు వచ్చింది. 'వైశాఖ' అంటే మిక్కిలి కాంతిని ప్రసరించేదని అర్థం. ఆధ్యాత్మికంగా ఉన్నతి సాధించడానికి, భగవంతుని అనుగ్రహం పొందడానికి దీనిని మించిన సాధనా మాసం లేదని ప్రతీతి.



www.telugupatrika.net



ఓర్పుతో నిరీక్షించ గల వారికే కోరినవి సమకూరుతాయి.




www.telugupatrika.net

### వైశాఖ శుద్ధ పాడ్యమి/వైశాఖ మాసం ఆరంభం

**మే 1, ఆదివారం**

వైశాఖ శుద్ధ పాడ్యమి వైశాఖ మాస ఆరంభ తిథి. ఈనాటి నుంచే వైశాఖ స్నాన వ్రతం ఆరంభమవుతుంది. సర్వ పాపాలు వైశాఖ స్నానంతో పోతాయని ప్రతీతి. ప్రాత కాలంలో నియమంగా స్నానం చేస్తే మాధవుడికి ప్రీతి




కలుగుతుంది. స్నానానంతరం రావిచెట్టుకుని నీళ్లు పోసి ప్రదక్షిణలు చేయాలి. ఈనాటితో మొదలుకుని మాసాంతం వరకు తులసి దళాలతో నిత్యం శ్రీమహా విష్ణువును పూజించాలి. మే 1, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే)గా ప్రసిద్ధి.

### వైశాఖ శుద్ధ విదియ/చంద్ర దర్శనం

**మే 2, సోమవారం**

వైశాఖ శుద్ధ విదియ నాటి నుంచి చంద్ర దర్శనం ప్రారంభమవుతుంది. యథావిధిగా శ్రీమహావిష్ణువును తులసీ దళాలతో ఈనాడు ఆరాధించాలి.

### వైశాఖ శుద్ధ తదియ/అక్షయ తృతీయ

**మే 3, మంగళవారం**

వైశాఖ శుద్ధ తదియ అక్షయ తృతీయ తిథి. ఇది గొప్ప పుణ్య దినం. అక్షయ తదియ సోమవారం కానీ, బుధవారం కానీ వస్తే మరీ పవిత్రమైనది. విశేషం ఏమిటంటే.. మే 3, మంగళవారం ప్రారంభమైన తదియ ఘడియలు 4వ తేదీ బుధవారం కూడా కొనసాగుతున్నందున ఈ అక్షయ తృతీయ మనకు అత్యంత మహిమాన్వితమైనదిగా భావించాలి. కృత్తిక రోహిణీ నక్షత్రంతో కూడిన అక్షయ తృతీయ పర్వం అతి ప్రశస్తమైనదిగా వ్రత గ్రంథాలు చెబుతున్నాయి. ఈ తిథి నాడు చేసే దానాలు, దేవతలకు, పితరులకు చేసే పూజలు అక్షయ ఫలాన్ని ఇస్తాయని అంటారు. అందుకే ఈ పర్వానికి అక్షయ తృతీయ అనే పేరు వచ్చింది.

అక్షయ తృతీయ నాడు పెరుగన్నం, విసనకర్రలు, గొడుగులు, పాదుకలు, చెప్పులు, ఉదకుంభము మొదలైనవి దానం చేయాలని నియమం. వైశాఖ మాసంలో వైశాఖ పూజ అనే పేరుతో సంపన్నులు ఒక వ్రతం చేస్తుంటారట. అందులో వేసవికి అవసరమైనవి, వేసవిలో బాగా దొరికే మామిడిపండ్లు, పనస తొనలు మొదలైనవి కూడా వ్రతం చివరిలో పంచి పెట్టే వారు. వేసవికి అవసరమైనవి, వేసవిలో దొరికేవి అయిన వస్తువులు విరివిగా దానం చేయడం అక్షయ తృతీయ వ్రతం విధాయ కృత్యాలలో ఒకటి.

స్మృతి కౌస్తుభంలో, తిథి తత్వంలో, పురుషార్థ చింతామణి తదితర వ్రత గ్రంథాలలో ఈనాడు విష్ణువును పూజించాలని ఉంది.

చైత్ర శుక్ల తృతీయ నాడు ప్రారంభించిన గౌరీ



పూజ వ్రతాన్ని కొన్ని ప్రాంతాలలో నెల రోజులు కొనసాగించి, ఈనాడు ముగిస్తారు. కాబట్టే పంచాంగాలలో ఈనాడు గౌరీపూజ, త్రిలోచన గౌరీ వ్రతం అని పేర్కొన్నారు.

అక్షయ తృతీయ ఉగాది తిథి. కృత, త్రేత, ద్వాపర, కలియుగం అనే నాలుగు యుగాల్లోనూ త్రేతాయుగానికి ఇది మొదటి రోజు. శ్రీరామావతారం త్రేతా యుగానికి చెందినది. అప్పటి మానవ ఆయుర్ధాయం మూడు వేల సంవత్సరాలు. శరీరంలో మాంసం ఉండే వరకు మనుషులు ప్రాణాలు ధరించి ఉంటారట. త్రేతా యుగం రజత యుగం. ఆహవనీయ, గార్హపత్య, దక్షిణములనే త్రేతాగ్నులను పూజించిన కాలం కావడం చేత అది త్రేతాయుగం అయ్యింది.

అక్షయ తృతీయ నాడే కృత యుగం ఆరంభమైందని, కాబట్టి ఈ కృత యుగాదినే అక్షయ తృతీయ పర్వంగా నిర్వహించుకుంటారని అంటారు. ఈ అక్షయ తృతీయ గురించి భవిష్యోత్తర పురాణంలో వివరంగా ఉంది. సౌభాగ్యాన్ని వృద్ధి చేసే ఈ అక్షయ తృతీయ నాడు బదరీ నారాయణుడిని



www.telugupatrika.net



సమస్యలు వచ్చినప్పుడు భయపడి పారిపోతే... పరిష్కారం మరింత దూరమవుతుంది.

Southeast's Renowned South Asian Caterer with Distinction

Impress your guests with bespoke catering & presentation

Discover a new flare of tasteful sensations at your next event

Experience the extravagance of gourmet South Asian & Fusion Catering



Specialty Catering in
Punjabi
Pakistani
Gujrati
South Indian
Fusion
Continental
Chinese
Mexican
& Italian

Preferred South Asian caterer for every major hotel & venue is the southeast.

Owned & Operated by

WALIA HOSPITALITY GROUP

Cafe Bombay Indian Bistro & Caterers

Ashiana FINE INDIAN CUISINE & BANQUET HALL

MASTI

CB Catering

Affiliated with
Hilton, Hyatt, Westin,
Ritz Carlton, St. Regis, Marriott,
Sheraton, Renaissance Hotel,
W Hotel and many more.

Culinary Creativity by Chef & Managing Director Ricky Walia

Wedding Receptions, Mehndi, Sangeet / Garba, Pithi, Engagements,
Birthday Parties, Corporate Meetings, Full Service & much more...

Email: info@cbcatering.net

Phone: 404-552-0566

Website: www.cbcatering.net


www.telugupatrika.net

దర్శించుకుంటే సకల పాపాలు నశిస్తాయని అంటారు. అక్షయ తృతీయ నాడు లక్ష్మీదేవిని పూజించే ఆచారం కూడా చాలాచోట్ల ఉంది. ఈ తిథి మొదలుకుని అన్నీ పర్వదినాలే..

వైశాఖ శుద్ధ తదియ బలరామ జయంతిగానూ ప్రసిద్ధి. రోహిణికి ఆదిశేషుడు బలరాముడుగా పుట్టాడని పురాణగాథ. విష్ణుమూర్తి కృష్ణావతారం ధరించినపుడు బలరాముడూ అవతరించాడు. కృష్ణుని కంటే ఒక విధంగా బలరాముడే గొప్పవాడనే వర్ణణలూ మన కవుల రచనలలో ఉన్నాయి. ఈయన ఆయుధం నాగలి. ఒకసారి దుర్యోధనుడి కూతురైన లక్షణను కృష్ణుడి కుమారుడైన సాంబుడు



వివాహార్థం తీసుకునిపోతుండగా, కౌరవ సైనికులు అతనిని బంధించి హస్తినాపురంలో చెరలో ఉంచారు. సాంబుడిని విడిపించడానికి బలరాముడు వెళ్లాడు. ఎంతగా హెచ్చరించినా కౌరవులు సాంబుడిని విడిచి పెట్టలేదు. దీంతో బలరాముడు తన నాగలితో హస్తినాపురాన్ని పెళ్లగించడానికి సిద్ధమయ్యాడు. దీంతో హస్తినాపురమంతా అల్లల్లాడింది. భయపడిన కౌరవులు సాంబుడిని విడిచి పెట్టారు. ద్వివిదుడనే వానరుడు తన కోతి చేష్టలతో పచ్చని పొలాలను నాశనం చేయసాగాడు. అతనిని ఎంతగా బెదిరించినా వినకపోయే సరికి.. బలరాముడు తన హలాయుధంతో అతనిని సంహరించాడు.

బలరాముడు గధా యుద్ధవిద్యలో దుర్యోధనుడికి గురువు. కురుక్షేత్రంలో భీమ దుర్యోధనుల గధా యుద్ధంలో భీముడు దుర్యోధనుని యూరువుల మీద కొట్టాడు. అలా కొట్టడం అధర్మం కాబట్టి భీముడిని శిక్షించడానికి బలరాముడు తన హలాన్ని ఎత్తాడు. కృష్ణుడు అడ్డుపడి అన్నను శాంతపరిచాడు.

బలరాముడు ఒకసారి గోపికలతో కలిసి యమునా నదికి స్నానానికి వెళ్లాడు. ఆ సందర్భంలో అతను యమునా నదిని పిలిచాడు. కానీ ఆమె రాలేదు. దీంతో నదిని చీల్చి వేస్తానని నాగలిని ఎత్తాడు. దీంతో యమున పరుగున వచ్చిన అతనికి వినీల వస్త్రాలు కానుకగా ఇచ్చింది.

బలరాముడు తన నాగలితో ఆంధ్రులకు మహోపకారం చేశాడు. తన నాగలి చాలుతో ఆయన ఆంధ్రభూమిలో ఒక నదిని పుట్టించాడు. మహేంద్ర పర్వత శాఖ అయిన నిమ్మగిరుల నుంచి నూట పదిహేను మైళ్లు నడిపించి మోపసు బందరు వద్ద తూర్పు సముద్రంలో పడేటట్టుగా ఒక నదిని సృష్టించాడు. నాగలి వలన పుట్టిన నది కాబట్టి అది 'నాగావళి' అయ్యింది. ఇది శ్రీకాకుళం జిల్లాలో ఉంది. బలరాముని కేతన చిహ్నం.. కర్షకుల కల్పవృక్షమైన తాటి చెట్టు. బలరాముడిని ఆంధ్రులు, ముఖ్యంగా రైతులు

## అక్షయ తృతీయ కథ

వైశాఖ శుక్ల తృతీయ అక్షయ తృతీయ అనీ, ఈ పర్వం పూర్వాహ్ణ వ్యాపినీ అని వ్రతరాజం చెబుతోంది. అక్షయ తృతీయ (మే 3, మంగళ/బుధవారం) గొప్ప పుణ్యదినం. కృత్తిక రోహిణీ నక్షత్రంతో కూడిన ఈ పర్వం అతి ప్రశస్తమైనది.

**వైశాఖే మాసి రాజేంద్రశుక్ల పక్షే తృతీయకా**
**అక్షయాసాతిథిః ప్రోక్తా కృత్తికా రోహిణీయుతా**

అని శాస్త్ర ప్రమాణం. ఈనాడు చేసే దానాలు అక్షయ ఫలాన్ని ఇస్తాయని ప్రతీతి. దానాలే కాదు ఈనాడు దేవతలను గురించి, పితృ దేవతలను గురించి చేసే పూజలు కూడా అనంతమైన ఫలితాన్ని ఇస్తాయి. అందుచేతనే దీనికి అక్షయ తృతీయ అనే పేరు వచ్చింది. ఈ పర్వాన్ని గురించి శ్రీకృష్ణుడు యుధిష్ఠరున (ధర్మరాజు)కు ఈ కింది విధంగా చెప్పినట్టు భవిష్య పురాణంలో ఉంది.

"పూర్వ కాలంలో దరిద్రుడు, ప్రియవాది, సత్యవంతుడు, దేవగురు జనభక్తుడు అయిన ఒక కోమటి ఉండేవాడు. అతను ఒకసారి వైశాఖ మాస శుక్ల పక్ష మహాత్మ్యం గురించి పెద్దల ద్వారా విని అక్షయ తృతీయ నాడు గంగాస్నానం చేసి ఇంటికి వచ్చి దేవపూజ చేసి లడ్లు, విసనకర్రలు దానం చేశాడు. ఆ కోమటి ఉత్తర జన్మలో కుశవతి నగరంలో ధనవంతుడైన ఒక క్షత్రియుని ఇంట పుట్టాడు. ఆ జన్మలోనూ అతని సంపద క్షయం కాకుండా అక్షయమవుత ఉండింది. ఇది అంతా అక్షయ తృతీయ వ్రతాచరణ ప్రభావం".

అలాగే వ్రతోత్సవ చంద్రికాకారుడు ఈ వ్రత విధానాన్ని వివరిస్తూ విశేషాలు ఇలా చెబుతున్నారు– "ఈ రోజున గంగాస్నానం చేసే వారు సకల పాప విముక్తులు అవుతారు. పితృదేవతలకు తర్పణాదులు విడవాలి. లక్ష్మీసహితమైన నారాయణుని, గౌరీసహితుడైన త్రిలోచనుడిని పూజించాలి. ఆ పూజా సమయంలో విసనకర్రలు, లడ్లు పంచి పెట్టిన వారు వైకుంఠాన్ని, శివలోకాన్ని పొందుతారు. యవలతో అన్నం వండి దేవుడికి ఆరగింపు చేయాలి. గురువులకు నవధాన్యాలు, గ్రీష్మ రుతువులో లభ్యమయ్యే ఇతర వస్తువులతో కలిపి దానం చేయాలి. ఈనాటి దానాల్లో జలపూరిత కుంభం ముఖ్యమైనది. ఈనాడు ఒంటిపూటే భోజనం చేయాలి. అక్షయ తృతీయ వ్రతం ధార్మిక గుణ సంపన్నమైనది. ఈ పర్వం హిందూ దేశం అంతటా ఆచరణలో ఉంది. దేవాలయాల్లో ఈనాడు విగ్రహాలకు ధవళ వస్త్రాలు కడతారు.

www.telugupatrika.net



స్వచ్ఛమైన ఆనందం మంచితనంలోనే ఉంటుంది.


Create a beautiful and unforgettable memory in your life
UNDER NEW MANAGEMENT
Ashiana
FINE INDIAN CUISINE & BANQUET HALL
OWNED & OPERATED BY
WALIA HOSPITALITY GROUP
A PASSION FOR QUALITY
www.waliahospitality.com
www.telugupatrika.net
3 Banquet halls available to host 100-600 guests. Full Service Catering: Indian, Pakistani, Gujarati, South Indian, Fusion, Continental Chinese, Much more. Wedding Receptions, Mehendi, Sangeet, Corporate Meetings, Engagements, Birthday, Pithi Ceremony & More
HALAL
ONSITE - LIVE STATION | COOKING | CUSTOM MENU
Cafe Bombay indian bistro
CB ENTERTAINMENT
MASTI
SB SIGNATURE BALLROOM
770-446-8081
INSIDE GLOBAL MALL
5675 Jimmy Carter Blvd.
Norcross, GA 30071
www.theashiana.com
info@theashiana.com

విశేషంగా కొలుస్తారు. ఈనాడు ఆంధ్ర కర్షకులు తమ పొలాల్లో, తమ పెరళ్లలో కూరపాదులు పెడతారు. అవి యథా కాలాన మొలకెత్తి భరణి, కృత్తిక కార్తుల్లోని ఎండలను తట్టుకుంటూ నెమ్మదిగా ఎదిగి మృగశిర కార్తె నాటికి ముంగిళ్లు చల్లబడటంతోనే ఏపుగా ఎదిగి అప్పటి నుంచి అక్షయంగా కాస్తాయి. వైశాఖ శుద్ధ తదియ చాలా విధాలుగా ప్రశస్తమై ఉంది. ఈనాడు సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామికి చందనోత్సవం నిర్వహిస్తారు. అక్షయ తృతీయ నాడు సాధారణంగా కృత్తికా నక్షత్రం కూడి ఉంటుంది. కృత్తిక అగ్ని సంబంధమైనది. అగ్ని వల్ల తీక్షణత పుడుతుంది. ఆ తీక్షణం తగ్గించడానికి చందన చర్చ ఒక శైత్యోపచారం. సింహాచల స్వామికి విదియ నాటి రాత్రి గంధమును ఒలిచి వేస్తారు. తదియ నాటి ఉదయాన సహస్ర ఘటాభిషేకము చేస్తారు. అనంతరం స్వామి నిజరూప దర్శనం. స్వామి రూపం లింగాకృతిలో కనిపిస్తుంది. అనంతరం తిరిగి స్వామికి చందన చర్చ. ఈ గంధం ఒలుపు సహస్ర ఘటాభిషేకం, చందన సేవతో కూడి ఉంటుంది. చందనాను లేపనం మంగళ ప్రదమైనది. ఆరోగ్యప్రదమైనది. చందనం అమూల్యమైన మూలిక. ప్రియమైన వాసన కలిగి ఇది దుర్గంధాన్ని పోగొడుతుంది. రక్త దోషాన్ని, పైత్యాన్ని తగ్గిస్తుంది. విషాహారంగా, క్రిమిహరంగానూ పని చేస్తుంది. అంతస్తాపాన్ని పోగొట్టి మిక్కిలి చలవ చేస్తుంది. ఆయుర్వేద వైద్యంలో దీనిని విరివిగా వాడతారు. అలాగే, ఈనాడు రంజాన్ పర్వదినం.

## వైశాఖ శుద్ధ తదియ
**మే 4, బుధవారం**

వైశాఖ శుద్ధ తదియ ఘడియలు ఈనాడు కూడా కొనసాగుతున్నాయి.

## వైశాఖ శుద్ధ చతుర్థి
**మే 5, గురువారం**

వైశాఖ శుద్ధ చతుర్థి తిథి నాటి నుంచి డొల్లు కర్తరి ప్రారంభమవుతుంది.

## వైశాఖ శుద్ధ పంచమి/శంకరాచార్య జయంతి
**మే 6, శుక్రవారం**

వైశాఖ శుద్ధ పంచమి శంకర జయంతి పర్వం. ఈ తిథి నాడే జగద్గురువు ఆది శంకరాచార్యులు అవతరించారు. ఈనాడు శృంగేరి తదితర జగద్గురు పీఠాలలో జయంత్యుత్సవాలు నిర్వహిస్తారు. అద్వైతాన్ని ఈ లోకంలో అక్షయంగా నిలిపిన ఆదిశంకరులు మన హైందవ ధర్మానికి పట్టుగొమ్మ. ఆదిశంకరులు చిన్ననాడే దరిద్ర నారాయణులను చూసి.. వారి కోసం కరుణా సముద్రుడై లక్ష్మీదేవిని స్తుతించి పేదల ఇళ్లను



సౌభాగ్యాలకు నెలవు చేశాడు. ఆ లక్ష్మీ స్తోత్రమే కనకధారా స్తోత్రంగా నేటికీ విరాజిల్లుతోంది. శంకరుని మహిమలు అన్నీ ఇన్నీ కావు. కాశ్మీర దేశంలో శారదా దేవి పీఠం ఒకటి ఉందనీ, దానికి నాలుగు వైపులా నాలుగు ద్వారాలు ఉన్నాయనీ, తూర్పు, పడమటి, ఉత్తర ద్వారాలను ఆయా దిక్కుల నుంచి వచ్చిన సర్వజ్ఞులైన పండితులు తెరిచారనీ, దక్షిణ ద్వారం తెరవగల పండితుడు లేనందున ఆ ద్వారం అలాగే మూసి ఉందని జనం చెప్పుకోవడం శంకరులు విన్నారు. దీంతో ఆయన కాశ్మీరానికి వెళ్లి, అక్కడి పండితులతో వాదించి దక్షిణ ద్వారం తెరుచుకునేలా చేసి విశేష కీర్తిని పొందారు. బ్రహ్మచర్యాశ్రమం నుంచే సన్యాసాశ్రమం స్వీకరించిన శంకరులు సన్యాసి అయి ఉండీ తల్లికి అంత్యకర్మలు నిర్వహించారు. తన పండిత శక్తితో డెబ్బయి రెండు మతాల వారిని జయించారు. అనేక ఉద్గ్రంథాలను రచించారు. శంకరాచార్యులు అద్వైత మత స్థాపనాచార్యుడు. అద్వైత మతం మన వేదాలలో, ఉపనిషత్తులతో, భగవద్గీతలో ఉన్నదే. ప్రజలు దానిని మరిచిపోగా భారతాన ఆ కొస నుంచి ఈ కొస వరకు తిరిగి దానిని వెలుగులోకి తెచ్చారు.

## వైశాఖ శుద్ధ షష్ఠి/రామానుజాచార్య జయంతి
**మే 7, శనివారం**

వైశాఖ శుద్ధ షష్ఠి రామానుజాచార్య జయంతి తిథి. శంకర, రామానుజ, మధ్వ అనే త్రిమతాచార్యులలో ఈయన రెండవ వారు. ఈయన విశిష్టాద్వైత మతోద్ధారకుడు. బ్రహ్మ సూత్రాలకు భాష్యం చెప్పిన ఈయన షష్ఠి నాడు జన్మించిన కారణంగా ఈ తిథి నాడు విశేష పూజలు చేస్తారు. తిరుక్కోటి యార్గంబి దగ్గర మోక్షప్రాప్తి కోసం తీసుకున్న రహస్య మంత్ర రాజాన్ని లోకులందరినీ పిలిచి రామానుజుడు ఆనందంగా చెప్పేశాడు. రహస్యమైన దానిని బహిరంగపరిచాడనే గురాగ్రహాన్ని కూడా లోకుల కోసం భరించడానికి సంసిద్ధమైన రామానుజాచార్యుని గొప్పదనం తెలుసుకుని ఆ మార్గంలో నడవాల్సిన అవసరం నేటి తరానికి ఎంతైనా ఉంది. ఇటీవలే రామానుజాచార్యుల భారీ విగ్రహాన్ని 'సమతామూర్తి' పేరుతో హైదరాబాద్ నగర శివారులోని ముచ్చింతల్ ప్రాంతంలో నెలకొల్పారు. అలాగే ఈ తిథి నాడు పుత్ర ప్రాప్తి వ్రతం కూడా ఆచరిస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. ఇంకా, ఈనాడే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి. రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి దినం కూడా ఈనాడే.



www.telugupatrika.net


అతడు మిత్రుడైనా.. శత్రువైనా... ఎప్పుడూ.... ఎవర్నీ.... అవమానించకూడదు.






# CUMMING DENTAL SMILES

www.telugupatrika.net

**CALL TODAY:770-205-0466**

EXCELLENT CUSTOMER SERVICE
AFFORDABLE DENTISTRY
FLEXIBLE PAYMENT PLANS
0% INTEREST FINANCING
EMERGENCIES WELCOME
ACCEPT MOST INSURANCES

REAL SAVINGS, REAL DISCOUNTS
SAVE MONEY ON EVERY PROCEDURE
NO EXCEPTIONS
NO LIMITATIONS
NO WAITING PERIODS
NO CLAIMS TO SUBMIT
NO MAXIMUMS

## WHY US

Gentle, Anxiety Free Care
0% Interest - Free Financing
Payment Plans Offered
Digital X-Rays, Insurance Friendly
Family & Total Dental Care
Emergencies Welcome, Comfortable Visits

## MEMBERSHIP PLAN

## $9/ MONTH

LIMITED TIME OFFER
CANCEL ANYTIME
ASK US HOW MUCH YOU CAN SAVE



Dr. Praveen Gudipati
DMD; MPH; FAGD

**5570 Bethelview road, #700**
**Cumming, GA 30040**
**www.cumming dental smiles.com**

### వైశాఖ శుద్ధ సప్తమి/ మాతృ దినోత్సవం

**మే 8, ఆదివారం**

వైశాఖ శుద్ధ సప్తమి గంగా సప్తమిగా ప్రసిద్ధి. గంగా నది జహ్నుముని చెవి నుంచి పుట్టిన రోజు వైశాఖ శుద్ధ సప్తమి. ఈ రోజున గంగానదిలో స్నానం చేసి పూజ చేయాలి. శర్కరా సప్తమి, నింబా సప్తమి, అనోదన సప్తమి, ద్వాదశ సప్తమి తదితర వ్రతాలను కూడా ఈనాడు ఆచరించాలని చతుర్వర్గ



చింతామణి అనే గ్రంథంలో రాశారు. తన పితంత్రులు కపిల ముని కోపావేశానికి కాలి బూడిద కావడం చూసి సహించలేని భగీరథుడు ఎన్నో ప్రయత్నాలు చేసి, తపస్సు చేసి కైలాసనాథుని మెప్పించి ఆకాశగంగను భువిపైకి తీసుకుని వచ్చాడు. ఈ గంగోత్పత్తి కూడా వైశాఖ మాస సప్తమి నాడే జరిగింది. దీనిని పురస్కరించుకుని ఈనాడు గంగా స్నానం, గంగాస్తుతి చేసిన వారికి పతితపావన గంగ సకల పాపపు రాశిని హరిస్తుందని పండితులు చెబుతారు.

ఇంకా సప్తమి తిథి సూర్యారాధనకు అనుకూలమైనది. అందుకే దీనిని భాను సప్తమి అనీ అంటారు. ఇక, అంతర్జాతీయ మాతృ దినోత్సవం ఈనాడే. జన్మనిచ్చిన తల్లులను గౌరవించి, పూజనీయం చేయడానికి ఉద్దేశించినదే ఈ రోజు.

### వైశాఖ శుద్ధ అష్టమి

**మే 9, సోమవారం**

వైశాఖ శుద్ధ అష్టమి తిథి సాధారణంగా అమ్మవారి ఆరాధనకు ఉద్దిష్టమైనది. వైశాఖ శుద్ధ అష్టమి దుర్గాష్టమి తిథి. ఈనాడు దుర్గాదేవిని, శక్తి దేవతలను యథాశక్తి కొలవాలి.

### వైశాఖ శుద్ధ నవమి

**మే 10, మంగళవారం**

వైశాఖ శుద్ధ నవమి కూడా శక్త్యారాధనకు ఉద్దిష్టమైనది.

### వైశాఖ శుద్ధ దశమి

**మే 11, బుధవారం**

వైశాఖ శుద్ధ దశమి నాటి నుంచి కృత్తిక కార్తె ప్రారంభమవుతుంది. నిజకర్తరీ ప్రారంభం ఈనాటి నుంచే. అలాగే, ఈ తిథి నాడు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లాలో గల అన్నవరం సత్యదేవుని కల్యాణం నిర్వహిస్తారు. అంటే, సత్యనారాయణ వ్రతం ఈ తిథి నాడే ఆచరించాలి.

### ఏకాదశి/మోహిని ఏకాదశి

**మే 12, గురువారం**

వైశాఖ శుద్ధ ఏకాదశి మోహినీ ఏకాదశిగా ప్రతీతి. ఈ రోజు ఏకాదశి వ్రతం ఆచరించిన వారికి మహా విష్ణువు అక్షయంగా సంపదలు ఇస్తాడని, వారు ఇహలోక ఆనందాన్ని అనుభవించిన పిమ్మట వారికి విష్ణులోక ప్రవేశం కలుగుతుందని పురాణ ప్రవచనం. మోహినీ ఏకాదశికి సంబంధించి ఒక కథ కూడా ఉంది. ధనవంతుడైన ఒక వైశ్యుడు తన



ధనాన్ని అంతా దుర్వ్యయం చేశాడు. దీంతో అతనిని బంధువులు ఇంటి నుంచి వెళ్లగొట్టారు. దీంతో అతను ఒక అడవికి వెళ్లి తిరుగుతుండగా, ఒక ముని కనిపించాడు. ఏకాదశి వ్రతాన్ని ఉపదేశించి ఆచరించాలని చెప్పాడు. ఆ వైశ్యుడు ఈనాడు ఏకాదశి వ్రతాన్ని ఆచరించి పుణ్యం సంపాదించి, తిరిగి ధనవంతుడు అయ్యాడు. ఈ ఏకాదశి మిక్కిలి ఫలకారి.

### ద్వాదశి/పరశురామ జయంతి

**మే 13, శుక్రవారం**

వైశాఖ శుద్ధ ద్వాదశి నుంచి ప్రదోష వ్రతం ఆచరిస్తారు. అలాగే మొహర్రం నెల ఈనాటి నుంచే ఆరంభమవుతుంది. వైశాఖ శుద్ధ ద్వాదశి పరశురామ జయంతి తిథి. తండ్రి మాటను జవదాటకుండా పితృవాక్య పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్న జమదగ్ని కుమారుడే పరశురాముడు. ఈ భూమిని ఏలే రాజుల దాష్టీకాన్ని చూడలేక పరశువు (గొడ్డలి)ని పట్టుకుని ఇరవై ఒక్క సార్లు రాజులపై దండయాత్ర చేశాడు. అటువంటి పరశురాముడు దశరథ తనయుడు, రాముడు శివచాపాన్ని విరిచాడన్న వార్త విని ఆ రాముని బలమేమిటో తెలుసుకుందామని వచ్చి రామునికి తన అస్త్రాలన్నిటినీ సంతోషంతో ధారపోసి మహేంద్రగిరికి తరలిపోతాడు. ఈ ప్రాంతం ప్రస్తుత ఒరిస్సాలో ఉంది. అక్కడి నుంచి ఆయన మలబారు ప్రాంతానికి వలస వెళ్లాడని అంటారు. అస్సాంలోని కామాక్షి దేవి ఆలయం ఉంది. అదే జమదగ్ని ఆశ్రమం అని అంటారు. ఈ ప్రాంతంలో పరశురామాలయం కూడా ఉందని తెలుస్తోంది. దక్షిణ భారతదేశంలో మలబారు భూమి ఉన్న చోట కరువు ఉండదట. రత్నగిరిలో పరశురామ మందిరం ఉంది. అక్కడ గొప్ప ఉత్సవం జరుగుతుంటుంది. ఈ తిథి నాడు పరశు రామునికి అర్ఘ్యం ఇస్తే శత్రు నాశనమవుతుంది.

### వైశాఖ శుద్ధ త్రయోదశి

**మే 14, శనివారం**

ప్రతి మాసంలోనూ వచ్చే త్రయోదశి తిథి శనికి ప్రీతికరమైనది. ఆయన ప్రీత్యర్థం ఈ తిథి నాడు నువ్వులు ఇతరత్రా దానాలు ఇవ్వడం మంచిదని అంటారు.

www.telugupatrika.net



మనిషి ప్రేమతో కాకుండా ద్వేషంతో ఉంటే అతను రోగితో సమానం.

## వైశాఖ శుద్ధ చతుర్దశి
## మే 15, ఆదివారం

**ఉగ్రవీరం మహా విష్ణుం జ్వలంతం సర్వతో ముఖం నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుంనమామ్యహం**

పై మంత్రంతో వైశాఖ శుద్ధ చతుర్దశి నాడు నరసింహమూర్తిని పూజిస్తే శత్రుజయం కలుగుతుంది. విష్ణువు దశావతారాల్లో ఒకటైన నృసింహ అవతార జయంతి తిథి ఇది. తన భక్తుని కోరిక మేరకు సర్వాన్ని ఆక్రమించిన



మహా విష్ణువు నృసింహుడై స్తంభం నుంచి పుట్టి లోకకంటకుడైన హిరణ్యకశిపుడిని సంహరించాడు. ఇలా ఆయన లోకాలను కాపాడిన రోజును వైశాఖ శుద్ధ చతుర్దశిగా భావించి ఆనాడు నృసింహ జయంతిని నిర్వహిస్తారు. హిరణ్య కశిపుడిని అంతమొందించడానికి శ్రీ మహా విష్ణువు అవతరించినది ఈ దినమే. ఈ తిథి నాడు ఉపవాసం ఉండి స్వామిని పూజించడం వల్ల లేదా స్వామి వారి వ్రతం ఆచరించడం వల్ల విశేష ఫలితాలు కలుగుతాయి. ఈనాడు స్వామి వారు ఉద్భవించిన స్తంభం, ఇంటి గడపలను పూజించడం కూడా ఆచారం. ఇలా ఇంటి గడపలను పూజించడాన్నే కొన్ని ప్రాంతాల్లో గడప పూజ, ద్వారపూజ అని కూడా అంటారు. ఇక, చతుర్థశి తిథి నాడు వృషభ సంక్రమణ కాలం.

## వైశాఖ శుద్ధ పూర్ణిమ/బుద్ధపూర్ణిమ
## మే 16, సోమవారం

వైశాఖ శుద్ధ పూర్ణిమ ఎన్నో విధాలుగా మహిమాన్వితమై ఉంది. ఇరవై ఏడు నక్షత్రాలలో విశాఖ నక్షత్రం పదహారవది. ఇది ఐదు నక్షత్రాల కూటమి. ఇది చూడ్డానికి కుమ్మరి సారెలా ఉంటుంది. విశాఖకు కాంతిని వ్యాపింప చేసేది అని అర్థం. అటువంటి విశాఖ నక్షత్రంతో కూడిన పూర్ణిమకు వైశాఖి అని పేరు. ఏ మాసంలో వైశాఖి పూర్ణిమ వస్తుందో ఆ మాసానికి వైశాఖ మాసమని పేరు. వైశాఖిని మహా వైశాఖి అనీ అంటారు.

ఈనాడు సముద్ర స్నానం చేయాలి. ధర్మరాజు ప్రీత్యర్థం నానావిధ దానాలు చేయాలి. ఈనాడు బుద్ధుని జన్మ మహోత్సవమని నీలమత పురాణంలో ఉంది. సుబ్రహ్మణ్య స్వామి విశాఖ పూర్ణిమ నాడే అవతారమెత్తినట్టు చెబుతారు. కూర్మావతారం కూడా ఈనాడు ఆవిర్భవించింది.

సిద్ధార్థుడు శాక్య వంశంలో జన్మించాడు. ఆ రాజ కుమారుడు భవిష్యత్తులో సన్యాసి అవుతాడని పండితుడు అతను పుట్టగానే చెప్పారు. దీంతో కష్టం, దు:ఖం తెలియకుండా తండ్రి ఆ బాలుడిని పెంచాడు. అయినా నాలుగు దృశ్యాలు సిద్ధార్థుడి కంటపడ్డాయి. అవి..

వృద్ధుడు, రోగి, శవం (మరణం), సన్యాసి. ఆ స్థితుల్ని చూసి చలించిన సిద్ధార్థుడు అంతర్ముఖుడయ్యాడు. ఇల్లు వదిలి, భార్యాబిడ్డలను వదిలి వెళ్లిపోయాడు. బిహార్‌లోని బుద్ధగయలో బోధి వృక్షం కింద ఆయనకు జ్ఞానోదయమైంది. ఆర్య సత్యాలు వెల్లడించాడు. అష్టాంగ యోగమార్గం



బోధించాడు.

బుద్ధుడిగా తన మొదటి జ్ఞానబోధను సారనాథ్‌లో ప్రారంభించాడు. దాన్ని 'ధర్మచక్రం' అంటారు. కొన్నేళ్ల పాటు ధర్మబోధ చేసిన బుద్ధుడి తరువాత బౌద్ధ మతం హీనయాన, మహాయాన అనే రెండు శాఖలుగా విడిపోయింది. ఆయన ఉండగానే ఆ మతం చైనా, సింహళ, టిబెట్ వంటి దేశాలకు వ్యాపించింది. ప్రస్తుతం అది విశ్వమంతా ఉంది.

వైశాఖ పూర్ణిమ నాడే మహాపరి నిర్వాణం. బుద్ధుడిది విశేష ధర్మ సిద్ధాంతం. అహింస, కరుణ ఉండాలని, కోరికలు లేకుండా జీవించాలని మానవాళికి బోధించాడు. అందుకే ఆయనను లోకం 'ప్రపంచ జ్యోతి'గా వర్ణించింది. బోధ గయలో జరిగే బుద్ధ పూర్ణిమ ఉత్సవాలను చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎందరో యాత్రికులు వస్తారు. బోధ్ గయ తరువాత బౌద్ధ మతానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చే సారనాథ్‌లోనూ బుద్ధ పూర్ణిమ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయి.

వైశాఖ పూర్ణిమ బౌద్ధులకు పెద్ద పండుగ. బౌద్ధ మత సిద్ధాంతం ప్రకారం దేన్నీ ఇష్టంగా లేదా అయిష్టంగా తీసుకోకూడదు. కనుక బౌద్ధులు ఈ బుద్ధ పూర్ణిమ వేడుకలను చాలా శాంతంగా జరుపుకుంటారు. ఈ ఉత్సవాలలో బుద్ధుని గౌరవార్థం బౌద్ధ పతాకాన్ని ఎగురవేస్తారు. బౌద్ధ స్తూపాన్ని ప్రార్థిస్తారు. బుద్ధుని బోధనలను స్మరించుకుంటారు.

ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది అనే ధర్మ సూత్రాన్ని బౌద్ధం నొక్కి వక్కాణిస్తుంది. సత్యం, ధర్మం గురించిన కథలను ఈనాడు బౌద్ధులు గుర్తు చేసుకుంటారు. బౌద్ధ మతస్తులు ఈనాడు పూవులు, దీపాలు, అగరవత్తులు బుద్ధునికి సమర్పిస్తారు. అందమైన పూవులు కొద్ది సేపటికి వాడిపోతాయి. కాంతులొలికే దీపం, మధురమైన అగరవత్తులు కాసేపటికే ఆవిరైపోతాయి. జీవితంలో ఏదీ శాశ్వతం కాదని చెప్పడానికి ప్రతీకలుగా గురువు గారికి వీటిని ఇస్తారు.

www.telugupatrika.net

గౌతముడు (బుద్ధుడు)

అనారోగ్యం, వృద్ధాప్యం, మృత్యువు లాంటి దుఖాలను చూసి చలించిపోయాడు. కష్టాలకు కారణం ఏమిటో అన్వేషిస్తూ, దేశాటన చేస్తూ, ఎంతో శోధించిన మీదట, చివరకు గయలో బోధి వృక్షం కింద 'కోరికలే దు:ఖానికి మూల కారణం' అని కనుగొన్నాడు. తాను కనుగొన్న సత్యాన్ని ఆయన ప్రచారం చేశాడు. 'మనకు కష్టం కలిగిందీ, దుఖిస్తున్నామూ అంటే అందుకు ఏదో ఒక కోరికే కారణం. కనుక కోరికలను జయించాలి' అని ఆయన బోధించాడు.



ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదు. ప్రతీదీ మార్పు చెందుతుంది. చివరికి నశించిపోతుంది. మార్పు సహజం కనుక దానిని ఆమోదించాలి. మంచి, చెడు.. దేనికీ ప్రతిస్పందించవద్దు' అనే బుద్ధుని బోధనలు ఉత్కృష్టమైనవి.

వైశాఖ శుద్ధ పూర్ణిమ నాడే కూర్మ జయంతి కూడా. పుష్య శుక్ల ద్వాదశి నాడు కూర్మ ద్వాదశి వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి అనే గ్రంథంలో ఉంది. కూర్మావతారం విష్ణువు యొక్క దశావతారాలలో రెండవది. పాల సముద్రాన్ని మథించిన సందర్భంలో మందర పర్వతాన్ని కవ్వంగా దేవతలు, రాక్షసులు (అమృతం కోసం) చేసుకున్నారు. ఆ మందర పర్వతాన్ని తన వీపు మీద మోయడానికి విష్ణువు పెద్ద తాబేలు ఆకారాన్ని ధరించాడు. కూర్మావతారం ఆంధ్ర దేశమంతటా పూజితం. ఇంకా వైశాఖ శుద్ధ పూర్ణిమ నాడు శివుడు శరభావతారాన్ని దాల్చిన దినం కూడా. శరభం అంటే ఎనిమిది కాళ్ల జంతువు. అది సింహాన్ని చంపగలిగే శక్తి కలది. వైశాఖ శుద్ధ చతుర్దశి నాడు నృసింహావతారం దాల్చిన విష్ణువు హిరణ్యకశిపుని సంహరించాడు. అయినా ఆయన ఉగ్రం చల్లారలేదు. దీంతో దేవతలు శివుడిని ప్రార్థించారు. దాంతో శివుడు శరభ అవతారం దాల్చి నృసింహావతారంలోని సింహాన్ని చంపి వేస్తాడు. అనంతరం దాని చర్మాన్ని ఒలిచి కప్పుకుంటాడు. ఈ విధంగా నృసింహావతారం ముగుస్తుంది. ఈ మూలంగా శివుడు శరభావతారం దాల్చాడు కాబట్టి వైశాఖ పూర్ణిమ శరభ జయంతి దినంగా ప్రసిద్ధి చెందింది.

## వైశాఖ బహుళ పాడ్యమి

**మే 17, మంగళవారం**

వైశాఖ బహుళ పాడ్యమి నాడు 'భూత మాతృత్సవం' ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. ఈనాడు మొదలుకుని జ్యేష్ఠ పూర్ణిమ చివరి వరకు శ్రీ ప్రాప్తి వ్రతం ఆచరించాలని కూడా ఇందులో రాశారు.

## వైశాఖ బహుళ విదియ

**మే 17, మంగళవారం**

వైశాఖ బహుళ పాడ్యమి ఘడియల్లోనే వైశాఖ బహుళ విదియ తిథి కూడా వస్తుంది. ఈనాడు నారద జయంతి దినం. ఈనాడు వీణా దానం చేయాలని అంటారు. నారదుడు గొప్ప గాన విద్యా కుశలుడు. ఆయన చేతిలో ఉండే వీణకు 'మహతి' అని పేరు. ఈ వీణ ఆధారంగానే ఆయన నిత్యం విష్ణుగానం చేస్తూ ముల్లోకాలలోనూ సంచరిస్తూ ఉంటాడు. నారదుడు గడిచిన కల్పంలో ఉపబర్హణుడనే గంధర్వుడిగా పుట్టాడట. అతను ఆ కాలంలో నారాయణ కథలు గానం చేసేవాడు. తరువాత కల్పంలో బ్రహ్మ మానసపుత్రుడయ్యాడు.



ఒకసారి ఇంద్రసభలో రంభాదులలో గానములో ఎవరు గొప్పవారో తేల్చవలసిందిగా ఇంద్రుడు నారదుడిని కోరాడు. అటువంటి నిర్ణయం చేయడానికి నారదుడే సమర్థుడని ఇంద్రుడి అభిప్రాయం. నారదుడు మాత్రం విషయాన్ని అటూ ఇటూ తేల్చకుండా చమత్కారంగా దుర్వాస మునిని తన గాన చమత్కారంతో లోబరుచుకున్న వారే గానవిద్యలో గొప్పవారు అన్నాడు. నారదుడు గడిచిన కల్పంలో ఉపబర్హణుడు అనే గంధర్వుడుగా ఉండేవాడు. అతను నారాయణ కథలు గానము చేస్తుండే వాడు. తరువాత కల్పంలో అతను బ్రహ్మ మానస పుత్రుడైనాడని ప్రార్థివ కల్ప కథలో ఉంది. 'నారాయణ.. నారాయణ' అంటూ ఆయన నిత్యం హరినామాన్ని స్మరిస్తుంటాడట.

## వైశాఖ బహుళ చతుర్థి

**మే 19, గురువారం**

వైశాఖ బహుళ చతుర్థి నాడు సంకష్ట హర చతుర్థి వ్రతం ఆచరిస్తారు. విఘ్నేశ్వరుడిని ఈనాడు పూజిస్తే సకల సంకటాలు తొలగిపోతాయని అంటారు.

## వైశాఖ బహుళ దశమి

**మే 25, బుధవారం**

వైశాఖ బహుళ దశమి నాడే హనుమంతుడి జన్మతిథి. ఈనాడు రెండు తెలుగు రాష్ట్రాల్లో హనుమంతుడి జయంతి వేడుకలు విశేషంగా జరుగుతాయి. కొండగట్టు హనుమంతుడి దీక్షలు ఈనాటితో ముగుస్తాయి. అలాగే, హైదరాబాద్ సమీపంలోని తాడ్‌బంద్‌కు భారీ శోభాయాత్ర జరుగుతుంది. ఇది నేత్రపర్వం చేసే వేడుక.

కాగా, చైత్ర మాసంలోనే హనుమజ్జయంతి అనే వాదనలూ ఉన్నాయి. తెలుగు వారు మాత్రం

www.telugupatrika.net

SDK INSURANCE

AN ALL ENCOMPASSING SOLUTION TO YOUR EVERY INSURANCE NEED.



Insurance Companies We are Affiliated with + More

HUMANA, MassMutual, TRANSAMERICA, Protective, Anthem, Banner Life, UnitedHealthcare, Lincoln, aetna, Kaiser Permanente, ATHENE, SBLI, AIG, ameritas, Prudential, PennMutual, Nationwide, GUARDIAN, American National, New York Life

Health | Life | Disability | Medicare | Vision | Long Term Care | Dental

Serving Families, Small Business, and Professionals for their Insurance Needs since 1986.

Call Sunil Sachdeva at 678-521-8484

www.sdkinsurance.com | sunil@sdkinsurance.com | renu@sdkinsurance.com


www.telugupatrika.net


LET US HELP PROTECT YOUR DREAMS.



Kaushalkumar Thakkar, Agent
5400 Lawrenceville Hwy, Suite A
Lilburn, GA 30047
Bus: (770) 280-4340
Mobile: 404.933.7262
Fax: 855.823.8170
kthakkar@amfam.com

Mittal Thakkar, Agency
Branch Manager
for Kaushal Thakkar, Agent
875 Oak Rd Ste 105
Lawrenceville, GA 30044
Bus: (770) 280-4340

AMERICAN FAMILY INSURANCE

24-HOUR CLAIMS REPORTING & CUSTOMER SERVICE 1-800-MYAMFAM (692-6326)

HOME | AUTO | LIFE | BUSINESS | FARM & RANCH AMFAM.COM

American Family Mutual Insurance Company, S.I. and Its Operating Companies, American Family Insurance Company, American Family Life Insurance Company, 6000 American Parkway, Madison, WI 53783 010996 – Rev. 7/17 ©2015 – 6978353



Om Sri Maha Ganapathaye Namaha



Hindu Priest

Phanikumar K. Pidaparthi

Working as Freelance Priest
Available for all Poojas

Cell: 404-944-6366
Ph:770-994-1754
E-mail: phanik71@gmail.com

Well Experienced, Knowledgeable about Hindu Traditional Values and can explain about Poojas.
Serving in & out of Georgia, and living in Cumming-GA.
Fluent in English, Telugu and Tamil

Ganapathy Homam, Navagraha Homam, Ayushya Homam, Sudarshana Homam Gruhapravesham (New House Pooja),

All Functions can be performed professionally up to your Satisfaction. God bless all.
May everyone be with, full of Courage, Compassion, Grace, Love, Mercy and Forgiveness.

*May the blessings of the Lord be always with you and your family. Thank you all*

రెండు తిథుల్లోనూ హనుమంతుడి జన్మతిథి వేడుకలు నిర్వహించుకుంటారు.
ఆంజనేయుడు సకల సుగుణాల నిధి. రాముడిది ఒకటే బాణం.. ఒకటే మాట. మరి హనుమంతుడు ఏమైనా తక్కువా? ఆయనదీ ఒకటే మంత్రం.. ఒకటే నామం.. అదే రామనామం. హనుమంతుడంటే ధైర్యానికి నిలువెత్తు చిరునామా.. ప్రభుభక్తికి అసలైన అర్థం. కఠోరమైన బ్రహ్మచర్యానికి నిజమైన ఉదాహరణ. ఇవన్నీ హనుమంతుడి గురించి పరిచయం చెయ్యాలంటే చెప్పాల్సిన గుణగణాలు. ఇన్ని సుగుణాలు కలిగినా కూడా ఏ దాంబికాలు పలకకుండా, తన గొప్పదనం ఏమీ లేదంటూ, అంతా ఆ 'రామ మంత్ర మహిమ' అని చెప్పడం ఎవరికి సాధ్యం?. రుద్రాంశ సంభూతుడు, అప్రమేయ శక్తిశాలి



అయినా కూడా తన శక్తిని అంతా దాచుకుని వానర రాజైన సుగ్రీవుడికి మంత్రిగా సేవలు అందించడంలో ఎంత వినయం? కొద్దిపాటి అధికారానికే డాబూ దర్పం ఒలకబోసే మనబోటి వాళ్లం హనుమను చూసి చాలా నేర్చుకోవాలి. ఎంత ఎదిగినా పాదాలు మాత్రం నేల మీదనే నిలపాలన్న సత్యాన్ని తెలుసుకోవాలి. మనలోని శక్తిని ఎప్పుడు? ఎలా? ఉపయోగించాలో తెలియక అహంకారంతో ప్రవర్తించే వారెందరో? కానీ, అవసరమైనపుడు మాత్రమే, అది కూడా లోకకల్యాణం కోసమే తన శక్తిని ప్రదర్శించి, దానిని దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు వినియోగించడం అనేది ఎంత గొప్ప విషయం? ఇలాంటి నిరహంకారం (అహంకారం లేకపోవడం) అనే మంచి లక్షణాన్ని, మరెన్నో సుగుణాలను మనం హనుమంతుడి నుంచి నేర్చుకోవాలి. వైశాఖ బహుళ దశమి తిథి నాటి నుంచే రోహిణి కార్తె ప్రారంభమవుతుంది. ఈనాటి నుంచి రోళ్లు పగిలే ఎండలు కాస్తాయని అంటారు.

## వైశాఖ బహుళ ఏకాదశి
### మే 26, గురువారం

వైశాఖ బహుళ ఏకాదశి అపరైకాదశి. ఈనాడు ఏకాదశి వ్రతం చేసి ఉపవాసం ఉంటే పవిత్ర తీర్థాల్లో స్నానం చేసిన ఫలం, పలు రకాల దానఫలం కలుగుతుందని వివిధ వ్రత గ్రంథాలలో ఉంది. ఈ ఏకాదశినే మతత్రయ ఏకాదశి అనీ అంటారు.



## వైశాఖ బహుళ చతుర్దశి
### మే 29, ఆదివారం

వైశాఖ బహుళ చతుర్దశి తిథి నాడు ఉపవాసం ఉండి ప్రదోషకాలంలో స్నానం చేసి, తెల్లని వస్త్రాలు ధరించి, గంధం మొదలైన ఉపచారాలతో, మారేడు దళాలతో శివలింగాల్ని పూజించాలి. ఈనాడు శివరాత్రి, సావిత్రీ వ్రతం ఆచరించాలని వ్రత గ్రంథాలలో ఉంది. ఈనాడు పిండితో శివలింగాన్ని తయారు చేసి పంచామృతాలతో స్నానం చేయించి కుంకుమ పూసి ధూప, దీప నైవేద్యాలతో పూజ చేయాలి. దీనికే లింగ వ్రతమని పేరు.

## వైశాఖ బహుళ అమావాస్య
### మే 30, సోమవారం

వైశాఖ బహుళ అమావాస్య నాడు కృష్ణ పూజ చేయాలని, ఉపవాసం ఉండాలని హేమాద్రి పండితుని ఉవాచ. ఈనాడు సుజన్మ వాప్తి వ్రతం. సంక్రాంతి స్నాన వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో పేర్కొన్నారు. కర్షకులు వృషభ సంక్రాంతి నిర్వహిస్తారు. ఇక, వైశాఖ బహుళ అమావాస్య గురువారంతో కలిసి వస్తే విశేష ఫలప్రదం అంటారు. ఈనాడు ప్రయాగలో స్నానం పాపహరమని ప్రతీతి. త్రయోదశి నాడు ఆరంభించి ఈనాటితో సావిత్రీ వ్రతం పూర్తి చేయాలని పురుషార్థ చింతామణి గ్రంథంలో రాశారు. పితృదేవతలను పూజించడం, పార్వణ విధిలో శ్రాద్ధం దానం చేయడం ఈనాడు చేయాల్సిన ప్రధాన విధులు.

## జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి
### మే 31, మంగళవారం

జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి నాడు కరవీర వ్రతం ఆచరించాలని వ్రత గ్రంథాలలో ఉంది. అలాగే భద్రచతుష్టయ వ్రతం కూడా చేయాలని ఆయా వ్రత గ్రంథాలలో ఉంది.

www.telugupatrika.net





Sunil Reddy, Realtor

# LOOKING FOR YOUR DREAM HOME?

## Please call me to understand my best value offerings to buy or sell your home.

## About me

- Getting the best deal out of a real estate transaction, be it identifying a dream home or managing a hard-earned investment, is my passion.
- I have been successfully investing in residential & commercial properties for several years. My success in real estate investments has urged me to become a real estate agent with the only objective to benefit my clients from my experience of getting a best deal.
- I have been in the corporate services industry serving both internal and external customers for more than 25 years. I have always strived for 100% customer satisfaction by putting them in front of everything else.
- I strive to bring the same values to my real estate business. I personally guarantee that your valued trust in me will only grow stronger on closing a deal and you would have earned a lifetime friend in the real estate business.

## My Services

- ✔ Identify your dream home
- ✔ Selling your home for the best value
- ✔ Strategies to invest in income producing properties in line with your long-term goals & risk potential
- ✔ Residential leasing

AllTrust Realty

2475 Northwinds Pkwy #200, Alpharetta, GA 30009

Email :sreddy@homesbysr.com

O: 678 671-6616 Cell : 770 299-9287

# పుణ్యఫల విశేషాల వైశాఖం

www.telugupatrika.net

వైశాఖ శుద్ధ పాడ్యమితో వైశాఖ మాసం ఆరంభమవుతుంది. ఈనాటి నుంచే వైశాఖ స్నాన వ్రతం ఆరంభమవుతుంది. వైశాఖ శుద్ధ తదియ మూడు పర్వాలకు ప్రసిద్ధి. ఈనాడు అక్షయ తృతీయ, బలరామ జయంతితో పాటు పద్మకల్పం ప్రారంభం. త్రేతా యుగాదిగానూ పరిగణిస్తారు. వైశాఖ శుద్ధ పంచమి శంకర జయంతి పర్వదినం. వైశాఖ శుద్ధ షష్ఠి రామానుజాచార్య జయంతి దినం. వైశాఖ శుద్ధ సప్తమి గంగా సప్తమిగా ప్రసిద్ధి. వైశాఖ శుద్ధ అష్టమి నాడు దేవీపూజ నిర్వహించాలి. వైశాఖ శుద్ధ నవమి ద్వాపర యుగాంతం. అలాగే, వృషభ సంక్రమణ పుణ్యకాలం. వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు మోహినీ ఏకాదశి. అన్నవరం సత్యనారాయణ స్వామి వారి కల్యాణోత్సవం కూడా ఈనాడే. వైశాఖ శుద్ధ ద్వాదశి పరశురామ జయంతి దినమైతే.. వైశాఖ శుద్ధ చతుర్దశి నృసింహ జయంతి. వైశాఖ శుద్ధ పూర్ణిమ మహా వైశాఖిగా ప్రసిద్ధి. ఈనాడే బుద్ధావతార ఆవిర్భావం జరిగిందని అంటారు. అలాగే, పదకవితా పితామహుడు అన్నమయ్య జయంతి తిథి కూడా ఈనాడే. వైశాఖ బహుళ పాడ్యమి భూత మాతృత్సంగా జరుపుకుంటారు. వైశాఖ బహుళ విదియ తిథి నారద జయంతి దినం. వైశాఖ బహుళ ఏకాదశి అపర ఏకాదశి పర్వదిన తిథి.



ఈ మాసంలో సంధ్యా వందనాలు ఆచరించడంతో పాటు శ్రీ మహా విష్ణువును తులసీ దళాలలతో పూజించాలి. విష్ణువు వైశాఖ మాసం మొదులుకుని మూడు నెలల పాటు ఈ భూమి మీద సంచరిస్తూ ఉంటాడని అంటారు. ఆయనకు అత్యంత ప్రీతికరమైన తులసీ దళాలతో అర్చించడం వల్ల సంతుష్టుడై సకల సౌభాగ్యాలను, సౌఖ్యాన్ని ప్రసాదిస్తా డని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ దాన ప్రక్రియనే 'ఉదకుంభ దానం' అంటారు.

## వైశాఖ దానాలు



ఈ మాసంలో సూర్యుడు మేష రాశిలో సంచరిస్తూ ఉంటాడు. కనుక ఎండలు అధికంగా ఉండి జీవులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటాయి. కనుక వేడిమి నుంచి ఉపశమనం కలిగించే వస్తువులను ఈ మాసంలో విరివిగా నిరుపేదలకు, నిరాశ్రయులకు దానం చేయాలనేది శాస్త్ర వచనం. నీరు, గొడుగు, విసనకర్ర, పాదరక్షలు వంటివి దానం చేయాలని నియమం. అలాగే, దాహంతో ఉన్న వారికి మంచినీటిని ఇవ్వడం, చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయడం, బాటసారుల దాహార్తిని తీర్చడం వంటి ధర్మ కృత్యాలను ఆచరించాలి.

## వైశాఖ దానాలు..ఫలితాలు



మామిడిపండ్ల దానం వల్ల పితృదేవతలు సంతోషిస్తారు. పుణ్యలోకప్రాప్తి. పానకం కుండ దానం చేస్తే పితృ దేవతలకు వందసార్లు గయలో శ్రాద్ధం పెట్టిన ఫలం. దోస, బెల్లం, చెరుకు దానాల వల్ల సర్వ పాపాలు నశిస్తాయి. మంచం దానమిస్తే సుఖ సంతోషాలు వృద్ధి చెందుతాయి. వస్త్ర దానం వల్ల ఆయుష్షు వృద్ధి. ముఖ్యంగా తెల్లని వస్త్రాన్ని దానం చేస్తే పూర్ణాయుష్షు. కుంకుమను దానమిస్తే స్త్రీలకు సంపూర్ణ ఆయుష్షు కలిగిన భర్త లభిస్తాడు. గంధం దానం వల్ల ప్రమాదాల బారిన పడరు. తాంబూల దానం వల్ల అధిపతులు అవుతారు. కొబ్బరికాయ దానం వల్ల ఏడు తరాల పితృ దేవతలు నరక బాధల నుంచి విముక్తులు అవుతారు.



మనకు నోరు మూసుకునే అవకాశం ఎప్పుడు వచ్చినా... జారవిడచుకోకూడదు.





మజ్జిగ దానం వల్ల సరస్వతీ అనుగ్రహంతో విద్యాప్రాప్తి. చెప్పుల దానం వల్ల నరక బాధల నుంచి విముక్తి. బియ్యం దానంతో అపమృత్యు దోషాలు హరిస్తాయి. ఆవు నెయ్యి దానంతో అశ్వమేధ యాగం చేసిన పుణ్యం లభిస్తుంది. అన్నదానంతో విశేష ఫలం.. పెరుగన్నం దానంతో పుణ్యప్రాప్తి.

### వైశాఖ స్నాన వ్రతం.. ఫలితం

వైశాఖ మాసంలో స్నాన వ్రతం విశేషమైనది. ప్రతి మాసానికి ముప్పయి రోజులు. ఆయా రోజులలో వచ్చే తిథులను అనుసరించి మనం నిర్వర్తించాల్సిన విధుల గురించి పురాణాలలో సవివరంగా ఉంది. ముఖ్యంగా స్నాన, పూజ, దాన ధర్మాల వంటి ఉత్తమ కార్యాలను వైశాఖ మాసంలో ఆచరించాలని విధిగా నియమం విధించారు. వీటి ఆచరణ వల్ల మానవుడికి ఇహలోకంలో సౌఖ్యం, పరలోకంలో మోక్షం సిద్ధిస్తాయని పురాణ కథనం.

వైశాఖ మాసంలో నదీ స్నానం ఉత్తమమైనదని చెప్పారు. నదీ స్నానానికి అవకాశం లేని పక్షంలో గంగ, గోదావరి వంటి ఇతర పవిత్ర నదులను స్మరించుకుంటూ కాలువల్లో కానీ, చెరువుల్లో కానీ, బావుల వద్ద కానీ, అదీ కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేయాలి. వైశాఖ మాసంలో స్నానం చేసే నీటిలో సకల దేవతలు కొలువుదీరి ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో ఒంటిపూట భోజనం, నక్తం ఆయాచితంగా భుజించడం, సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నానం చేయడం వంటివి చేయాలి.

శ్రీ మహా విష్ణువు ఆదేశం మేరకు వైశాఖ మాసంలో దేవతలంతా తెల్లవారుజాము వేళ నీటిలో ఉంటారనీ, అందువల్ల ఆ సమయంలో స్నానం చేయాలని పురాణాలు చెబుతున్నాయి.



స్నానం అనేది ఎప్పుడు, ఎలా చేసినా శరీర మలినాలను తొలగించుకునే మార్గాలలో ఒకటి. మన పెద్దలు స్నానమనే ప్రక్రియకు దైవత్వాన్ని మిళితం చేశారు. అందులో ఆరోగ్య సూత్రం దాగి ఉంది. సాధారణంగా నీటికి గల శక్తులు పరమ పావనమైనవి. స్నానం, పానం జలానికి ఉపయోగాలు. కల్మషాలను కడిగేది, దాహాన్ని తీర్చేది నీరు. స్నాన, ఆచమనాలనే మార్గాల్లో జలశక్తి మానవులకు మేలు చేస్తుందని వేదవాక్కు.

**సాధారణ స్నానం దేహాన్ని శుద్ధి చేసి మనలోని ప్రకోపాన్ని తగ్గించి శాంతాన్ని, స్థిరచిత్తాన్ని కలిగిస్తుంది. అందుకే స్నానం నిత్యవిధి. ఉదయమే నిద్రలేచి స్నానాదులు ముగించి, రావిచెట్టుకు నీరు పోసి ప్రదక్షిణలు చేసి మాధవుని తులసీ దళాలతో పూజించడం అనేది ఈ వైశాఖ మాసానికి ఉన్న ప్రత్యేకత.**



www.telugupatrika.net

# INDIACO®

NOBODY GIVES YOU INDIA LIKE WE DO!

WE ARE HIRING! SCAN THIS CODE TO JOIN OUR TEAM NOW

Puja Supplies, Fasting Items, Eco-Friendly Holi Colors, Pichkari, Idols For Worship, Indian Sweets, Snacks, Lamp Oil, Diyas, And Much More

## AVAILABLE AT INDIACO ATLANTA FOR YOUR THIS YEAR'S UPCOMING FESTIVE CELEBRATIONS!




11720 MEDLOCK BRIDGE RD SUITE- 545, JOHNS CREEK, GA 30097

INDIACO.COM/ATLANTA | SUPPORT@INDIACO.COM | (470) 545-0064 | FIND US ON: FACEBOOK.COM/INDIACOATLANTA

## IN 2022 INDIACO WILL BE HOME DELIVERING GROCERIES THROUGH GHAR BAZAAR IN ATLANTA!




EXPERIENCE THE MOST CONVENIENT WAY OF SHOPPING YOUR INDIAN GROCERIES!

GHAR BAZAAR MOBILE APP WILL BE AVAILABLE FOR ATLANTA SOON!

## WHY ORDER THROUGH THE GHAR BAZAAR APP?

- FREE HOME DELIVERY (T&C apply)
- SAME LOW IN-STORE PRICES
- FROZEN, FRESH FRUITS, VEGETABLES & DAIRY DELIVERED IN TEMPERATURE CONTROLLED VEHICLES.
- ENJOY GROCERY SHOPPING FROM ANYWHERE
- NO MEMBERSHIP FEE

GHAR BAZAAR

FOR LATEST UPDATES STAY TUNED TO FACEBOOK.COM/GHARBAZAARDFW & WWW.INDIACO.COM/ATLANTA


www.telugupatrika.net

# RAJULA'S KITCHEN ATLANTA (INSIDE INDIACO STORE)

## 11720 MEDLOCK BRIDGE RD SUITE- 545, JOHNS CREEK, GA 30097

WWW.RKUSA.COM | (470) 275-3122 | SUPPORT@RKUSA.COM

FRESH SNACKS ★ DAILY FRESH ★ CHAATS ★ STREET FOOD ★ WWW.RKUSA.COM ★ RAJULA'S KITCHEN® INDIAN VEGETARIAN EATERY!






100% VEGETARIAN FOOD

Vegan OPTIONS AVAILABLE

**STREET STYLE CHAATS, FRESH JUICES, INDIAN SWEETS, SNACKS, AND MUCH MORE . SCAN THE CODE TO CHECKOUT OUR MENU NOW!**

DAILY FRESH!

**SPECIAL OFFER!**

**$0.99** PER PACK (5PCS/PACK) LIMIT 2 PACKS




FAMILY SIZE 10 PIECES ROTI PACKS AVAILABLE TOO!

MANGO LASSI




FRESHLY SQUEEZED SUGARCANE JUICE

**THE HOME OF $0.99 ROTIS!**

This offer is available until Mar 05, 2022 or while supplies last. We are not responsible for any typographical errors. We reserve the right to refuse service to any one or change terms of this offer without giving prior notice to anyone.

WE MAKE FRESH EGG FREE PAVS TOO!




RAJULA'S KITCHEN FRESH IDLI/DOSA BATTER (4 LBS & 8LBS) COMING SOON!

FRESH PICKLES & SWEETS AVAILABLE TOO!




FIND US ON: FACEBOOK.COM/RAJULASKITCHEN

www.telugupatrika.net



# సొంతం కాని వసంతం

నువ్వు పంపిన ఉత్తరాలన్నీ చేరాయి.
Highly thankful to you; felt immensely happy.
గుండెలోతుల్లోంచి జారిపడ్డ అక్షరాలతో అలంకరించిన నీ ఉత్తరం... ఎంతో బావుంది. మనోజలధిలో నుంచి ఎగసి పడ్డ కెరటంలాంటి నీ ఉత్తరం – గుండెలు గుమ్మరిస్తూ, మమతల మాధురీలతలతో మనస్సుని పెనవేసి ఎంతో సంతోషాన్ని కల్గించింది.
How can I reciprocate your ineffable brogherly warmth?!

**శాంతి రూపానంత జలరాశి నీవు**
**నవనవైకానంద నౌకను నేను**
**పరిశుద్ధ మానస సరసిని నేను**
**ఆనందమయ రాజహంసవు నీవు**
**–శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు (ఏకాంతసేవ)**

ఆత్మీయునిగా, సహృదయ సోదరునిగా, ఆంతరంగిక మిత్రునిగా, అన్నింటికీ మించి, అన్నింటినీ మరచి అమూల్య అనురాగసుధలను నా నిర్వీర్య జీవన వసుధపై కురిపించే ఆత్మ సన్నిహితునిగా నీవందించిన ఆనందానికి ఎలా వెలకట్టడం?! వెలవెలబోయే వంగిన నా వెర్రి జీవితపు మర్రి వృక్ష శాఖలకు – మీ అందరి మమతలు – ఆధారాన్నిస్తున్న ఊత వేళ్లు. ఆనందాన్నందిస్తున్న ఆత్మవేళ్లు. తన్మయత్వంతో రాసిన నీ లేఖ చిన్మయ రేఖలను వెదజల్లుతుంది. ఒళ్లంతా ఆత్మీయత పులుముకున్న ఉత్తరంలోని అక్షరాలను మనసు వేళ్లతో మృదువుగా నిమురుతున్నపుడు – ఉదయపు నీరెండ వెండివాన చుక్కల్లో తడుస్తున్నట్లు, ఆత్మీయతల 'నయాగరా'లో ఆనందంతో చిందులు వేస్తున్నట్లు అన్పించింది. అందుకు ప్రతిగా ఏమివ్వగలను ?
Except to stare at you with tears of gratitude ?!

**విరి దండ మెడలోన వేయుటే కాని**
**కనానర నీమూర్తి గాంచనే లేదు**
**ప్రణమిల్లి యుడుగుల బడుటయే కాని**
**చేతులారగ సేవ చేయనే లేదు.**
**–శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు (ఏకాంతసేవ)**

జీవితం చాలా చిత్రమైంది. సృష్టికర్త భగవంతుడు ఇంకా చిత్రమైన వ్యక్తి. తను మనలను వదలి, మనకు జీవితాన్ని వదలివేసి తనెక్కడో ఎవ్వరికీ కనబడకుండా – జీవితాన్ని ఆది నుంచి అంతం దాకా ఆవరించి ఉన్న మాయ వెనుక దాక్కుని మనలను ఆడిస్తున్నాడు. ఎంత జీవించినా కొంతైనా ఈ జీవితం అర్థం కాదు. ఎంత ఆడినా ఈ ఆట అంతరార్థం ఏమిటో అవగతం కాదు. ఆనందం మన జీవన ప్రాంగణంలో అడుగు పెట్టినట్లే పెట్టి అంతలోనే అంతర్ధానమవుతుంది. మళ్లీ ఆటలో ఆనందం కోసం




వేట ఆరంభమవుతుంది. తిరిగి ఆడి ఆడి అలసిపోతాం. సంతోష సౌందర్యరాశి దూరాన్నుంచి మనలను కవ్వించి నవ్వుల దివ్వెలు రువ్వుతుందే కాని, మన జీవన వక్షస్థల శాద్వలంపై – తన్మయత్వంతో అమరలోకాలకు తరలివెళ్లేట్లు చేసే – తన అందమైన అపరంజి అడుగుల స్పర్శానుభూతికి అవకాశమే ఇవ్వదు.
Life is an empty drum inside which lies nothing, thought it produces a lot of mesmerizing sound, giving rise to the illusion that something solid is hidden in it.
ఆటలో ఏమీ లేకున్నా, ఒక్క నిముషం తీరిక లేకుండా అన్ని వేళల్లో ఆటలో మునిగేట్లు చేస్తున్న ఆ 'మాయ' భగవంతుని అద్భుతమైన సృష్టి. నీటి బుడగలాంటి ఈ చిన్న జీవితంలో ఎన్ని బంధాలు? ఎన్ని అనుబంధాలు? ఎన్ని రుణానుబంధాలు? ఎంత ఆశ? ఎంత ఆకాంక్ష? శ్రీ అరవిందులు 'సావిత్రి'లో అంటారు.

**దారి తెలియక తికమకలు పెట్టే ఈ లోకం అసంతృప్తికి స్థావరం**
**ఇది అజ్ఞానానికి నిలయం, ఇది వేదనా మందిరం.**
**ఇక్కడే కోరికల శిబిరాలు; ఇదే విషాదాల కేంద్రం.**

ఎంత ఎగిసినా తీరాన్ని దాటలేని వారాశి తరంగంలా మనస్సు ఆటలో ఆనందాన్ని అందుకోలేదు. జీవన గ్రీష్మంలోకి ఎన్ని సంతోష సముద్రాలు ఇంకిపోయాయో, వసంతం ఇంకా మన సొంతం కాలేదు. జీవన సుందరి ముఖం నిండా దు:ఖాల నక్షత్రాలే. అరమోడ్చిన ఆమె కళ్లలో ఆనంద ప్రభాతాలు ఆవిర్భవించటం లేదు. ప్రస్తుతం ఆమె ముక్కలవుతున్న చెక్కిన ఒక స్వప్న శిలం.
ఇప్పుడే ఇంటికి వస్తున్నపుడు మార్గమధ్యంలో ఒక శవాన్ని మోసుకెళుతున్నారు. భార్య, పిల్లలు, బంధువులూ బాష్పధారలు ఏకధాటిగా కారుస్తూ శవం వెంట తూలుతూ నడుస్తున్నారు. హృదయ విదారక దృశ్యం. మనం ఇప్పటి దాకా అలాంటి ఎన్ని శవాలను చూడలేదు. 'మాయ' మనలను వదిలిందా? మానవ మమకార బంధాల నుంచి మనం బాధా విముక్తులమయ్యామా?! కాస్సేపైనా? కనీసం మానసికంగానైనా?! మళ్లీ భ్రాంతియనే యాంత్రిక జీవితం మొదలవుతుంది. మనిషి జీవన శిఖరాలను అధిరోహించాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. మృత్యువు మనిషి పైకి తన వలను విసరాలని ప్రయత్నిస్తూ ఉంటుంది. కాని మనకు రంగుల చేపకై విసరే మన 'వల' పైనే దృష్టి ఉంటుందిగాని, మన వెనుక ఉండే, 'వల' గురించి కల్లోనైనా గుర్తుకు రాదు. అందుకే ఆనందం కలలో మాత్రమే తన ముఖాన్ని చూపిస్తుందే గాని మన కౌగిట్లోకి

www.telugupatrika.net


**మనల్ని మనం జయిస్తే... విశ్వమంతా మనకు స్వాధీనమవుతుంది.**

వాలదు. అందుకే మానవ జీవితం పగిలిన హిరణ్య స్వప్నాల సతత హరితారణ్యం. జీవితం అలా ఉండటానికి కారణం ఆ హిరణ్యగర్భునికే తెలియాలి. జగన్నాటక సూత్రధారి మనచే ఈ ఆట ఆడిస్తూ, తాను ఆనందిస్తూ ఉంటాడు.

**పాత్ర ధారులమై కళాక్షేత్రమందు**
**అడుగు తడబడకుండ మేమభినయింప**
**సూత్రధారుడవై పైన జూచుచున్న**
**ఓ జగన్నాట్య సందర్శకా! జయోస్తు!**
**– కరుణశ్రీ**

మనం బయట ఆడే ఆటల్లో ఎన్నో అవార్డులు సంపాదిస్తాము. ఇంకెన్నో సార్లు గెలవటానికే జీవితాన్నంతా వ్యయం చేస్తాం. కాని జీవితపు ఆటలో అందరూ ఓడతారు. ఆ ఆటలో గెలుపొందే ప్రతిభ ఎలా సంపాదించాలో ఎవరూ ప్రయత్నించరు. అందుకే జీవన గోదావరి తీరానికి కన్నీటి వరద తప్పదు. ప్రపంచ క్రీడను కాసేపు ఆపి, మాయ పరదాను కాసింత తొలగించి – చిన్మయ దీప్తులు చిందే పరమాత్మను – ఒక్క క్షణం తిలకించినా మాయ మటుమాయమవుతుంది. ఆనందం మన సొంతమవుతుంది. మాధవ స్మరణం; 'మాయ' మరణం. కాని ఆట ఆపేదెవ్వడు. 'మాయ' మనలను అంత తొందరగా వదులుతుందా?! భగవంతుడు మనల్ని అంత సులువుగా బయట పడనిస్తాడా?!

**ఆణి ముత్యాల జాలరీ లందగించు**
**నీల మణిమయ సువిశాల శాలలోన**
**నొంటరిగ గూరుచుండి క్రీగంట స్వీయ**
**సృష్టి సౌందర్యమును సమీక్షింతు నీవు!**
**–కరుణశ్రీ**

రవీ! మన జీవితపు ఆట మొదలై 35 ఏళ్లు కావస్తున్నాయి. ఒక్కసారి వెనుదిరిగి చూస్తే ఆట ఎంతవరకు వచ్చిందో తెలియదు. ఇంక ఎంతసేపు ఆడాలో తెలియదు.

బాల్యంలో అందరం ఆటలాడుతాం. ఆట సాగినంత సేపు మనతో చాలామంది కలసి ఆడతారు. బంధాలు పెంచుకుంటారు. మమతలు పంచుకుంటారు. ఆట అయిపోగానే అన్ని బంధాలు అక్కడితో తెగిపోతాయి. ఆత్మీయులందరూ అదృశ్యమవుతారు. మమతలన్నీ మాయమవుతాయి. జీవన పథంలో ఆటను ప్రారంభించాం. ఆట సాగుతుంది. ఆటలో ఎంత మంది.. ఎక్కడి నుంచో, ఎన్నో అంతుచిక్కని రహదారుల మీదుగా వచ్చి మనతో చేరారు. ఆటలో భార్యా, పిల్లలు, బంధువులు, మిత్రులు, శత్రువులు.. ఆత్మీయులు అందరూ పాల్గొంటున్నారు. ఆట ఆడేటప్పుడు మనస్సుకు ఎన్ని సంతోషాలో! ఎన్ని సంతాపాలో! ఎన్ని గాయాలో! ఎన్ని గేయాలో! ఎన్ని మధుర స్మృతులో! ఎన్ని రుధిర భాష్పాలో! సాగే ఈ ఆట ఎప్పుడో ఒకసారి ఆగక పోతుందా! ఆగిన మరుక్షణాన.. గాయం, గేయం... కాయాన్ని వదలి మాయం అవుతాయి. సంతోషం, సంతాపం ఆదరిస్తాయి. మధురం, రుధిరం మనస్సును వీడుతాయి. ఆనందమయంగా అల్లిబిల్లిగా మనలను అల్లుకున్న మత్తెక్కించే మమతలన్నీ... మత్తుగా కాలం కౌగిలిలో నిదురబోతాయి.

**"మాయ లోపలనెంత మమతయున్నదియో!**
**మమత లోపల నెంత మహిమయున్నదియో!**
**తారా పథంబులో దళతళమెఱసి**
**విశ్వ మోహనమైన విభ్రాంతి దోచె."**

మద్రాసు సముద్ర తీరంలో, మాంత్రిక సాయంత్రాల్లో పిల్లలు– సౌమ్య ఉదయ్, ఆదిత్య, ఆశ – ఆయాసమెరుగకుండా వేసవిలో ఆడిన ఆటలు జ్ఞాపకం వస్తున్నాయి. వాళ్లంతా ఆనందంగా సముద్రతీరంలో ఆడారు. ఆడుతూ ఆటనే సత్యమనుకుంటూ, ఆట వస్తువులన్నీ తమ సొంతమనుకుంటూ భావించారు. ఇసుకతో ఇండ్లను నిర్మించారు. నాట్యం చేశారు. ఆట పూర్తి కాగానే, సొంత ఇల్లు చేరే సమయం రాగానే – తమ కాళ్లతోనే తాము నిర్మించిన ఇళ్లను తన్ని నాశనం చేశారు. తిరిగి నవ్వారు. మనమూ మన బతుకు బాటలో ఆటను ప్రారంభించాం. పిల్లల్లాగ మనమూ ఇళ్లను నిర్మిస్తాం! సంసారం మొదలుపెడతాం. సంపాదిస్తాం. దు:ఖం, దురదృష్టం మన తలుపును తాకగానే భయంతో వణుకుతాం. సంతోష సంతాపాల మధ్య ఊగిసలాడుతాం. ఆట ముగించే సమయం ఆసన్నమవగానే.. ప్రాణ ప్రమిదలో తైలం తరిగిపోగానే తూలుతాం. కన్నీటి ధారల పాదముద్రలను వదలుతూ మృత్యువు కౌగిలిలోకి వెళ్తాం.

**- శ్రీరామ్**

**(మిత్రుడు రవికి రాసిన లేఖల నుంచి..)**

## అమ్మకు జేజేలు

**మే 8, ఆదివారం, 2022**
**మాతృ దినోత్సవం**

## 'అ'.. అమ్మ



అక్షరమాలలో తొలి అక్షరమైన 'అ' అమ్మ అయ్యింది. అంటే ఆమెకు మన భాషా సంస్కృతిలో అంత పెద్దపీట దక్కింది. అమ్మే సత్యం. అమ్మ ప్రేమే స్వచ్ఛం. బంధాలెన్ని ఉన్నా బిడ్డకు అమ్మతోనే అనుబంధం.

నా బిడ్డ బంగారమనే తల్లులు, మా అమ్మ దేవత అని చెప్పే పిల్లలు.. అనంత ప్రేమకు అదే ఆధారం. అందుకే మన కావ్యకర్తలు, కథకులు.. సాహిత్యంలో అమ్మకు అక్షరపూజ చేశారు. అమ్మ ప్రేమను అజరామర భావనలతో అక్షరీకరించారు.

తెలుగు సాహిత్యంలో నాటి నుంచి నేటి వరకు.. మరేనాటికైనా సరే వచ్చిన, వస్తున్న ఏ ప్రక్రియ అయినా సరే అమ్మను స్మరించకుండా, అమ్మతనాన్ని స్పృశించకుండా రాలేదు. రాదు. సృష్టిలో అమ్మకున్న అమృతస్థానం అటువంటిది. అమృతమే అమ్మగా అక్షరరూపం దాల్చి అందరినీ ఆశీర్వదిస్తుంటుంది. అందుకే కాబోలు కవిత్రయం, బమ్మెర పోతన ఇంకా ఎందరెందరో కవులు, కవయిత్రులు అమ్మతత్వాన్ని ఆవిష్కరిస్తూనే వస్తున్నారు. 13వ శతాబ్దంలో పాల్కురికి సోమనాథుడు ద్విపద ఛందస్సులో రచించిన 'బసవ పురాణం' తెలుగుతనానికి, అమ్మతనానికి సరిసమంగా పీట వేసింది. ఇందులోని బెజ్జ మహాదేవి కథలో అమ్మ గొప్పతనంతో పాటు అచ్చ తెలుగు అందాల సౌందర్యం కనిపిస్తుంది.

www.telugupatrika.net

అమెరికా **తెలుగు పత్రిక**

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.
మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో
ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

**Our Address:**

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA


www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy
Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA













www.telugupatrika.net



ధర్మసందేహం

# హనుమంతుడు రాముడికి సోదరుడా?

**హనుమంతుడు రాముడికి సోదరుడా? రామాయణాలు చాలా ఉన్నాయి. కొన్నిటిలో రాముడికి తోడబుట్టిన వాడిగా హనుమంతుడిని వర్ణించారు. ఇందులో ఎంత వరకు వాస్తవం ఉంది?**

రామాయణాలు ఎన్నో ఉన్నాయి. ఎందరో మహానుభావులు రచించారు. అయితే వాల్మీకి సహా ఎందరో ఆ మహాకావ్యాన్ని అత్యద్భుతంగా వర్ణించారు. అవన్నీ కూడా హనుమంతుడిని అత్యద్భుతంగా వర్ణించాయి. ఆ రామదాసుడి పాత్ర అన్నింటా ఒక్కటే మాదిరిగా ఉంటుంది. ఈ క్రమంలోనే భగవాన్ సత్యసాయి రచించిన రామకథా రసవాహినిలో ఏకంగా హనుమంతుడు శ్రీరాముడి భక్తుడే కాదు, ఆయనకు తోడబుట్టిన వాడని అంటారు. ఏ పాయస ప్రభావంతో రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు పుట్టారో ఆ పాయసం కారణంగానే హనుమంతుడు కూడా జన్మించాడని అందులో ఉంది. దీనికి సంబంధించి ఒక కథ కూడా ప్రచారంలో ఉంది. దాని ప్రకారం– సంతానం కోసం దశరథుడు పుత్రకామేష్ఠి యాగం చేస్తే, అగ్నిదేవుడు ఒక పాత్రలో పాయసాన్ని ఇచ్చి, ముగ్గురు రాణులతో దీన్ని తాగించాలని చెప్పాడు. కౌసల్య, కైక ఆ పాయసాన్ని పూజ గదిలో ఉంచారు. సుమిత్ర మాత్రం మేడ పైభాగానికి వెళ్లి గిన్నెను ఒకచోట ఉంచి తల వెంట్రుకలు ఆరబెట్టుకుంటోంది. ఇంతలో ఒక గరుడ పక్షి పాయసం ఉన్న పాత్రను తీసుకుని వెళ్లిపోయింది. విషయం తెలిస్తే దశరథుడు కోపగించుకుంటాడని కౌసల్య, కైక తమ పాయసంలో కొంత సుమిత్రకు ఇచ్చారు. గరుడ పక్షి పాయసం ఉన్న పాత్రను కొంత దూరం తీసుకెళ్లి ఒక పర్వతంపై వదిలేసింది. దాన్ని అంజనాదేవి తాగింది. ఆంజనేయుడు జన్మించాడు. శ్రీరాముడికి లక్ష్మణ, భరత, శత్రుఘ్నులతో ఉన్న భ్రాతృభక్తి అయితే, హనుమంతుడిది భ్రాతృభక్తితో పాటు భగవద్భక్తి కూడా. అది ఆయనకు శక్తిని, యుక్తిని కూడా ప్రసాదించింది. అందుకే రాముడికి ముగ్గురే సోదరులు కూడా.. హనుమంతుడు కూడా సోదర సమానుడే.

## హనుమంతుడి భక్తి ఎలాంటిది?

రాముడిది ఒకటే మాట.. ఒకటే బాణం.. హనుమంతుడికి రాముడొకడే దైవం.. రామనామం ఒకటే మంత్రం. రామ కార్యాలపై తరగని భక్తే హనుమ శక్తి. ఆ భక్తితోనే అంత సముద్రాన్ని అవలీలగా దాటేశాడు. ఆ శక్తితోనే అంతమంది రాక్షసుల్ని ఒంటిచేత్తో తుదముట్టించాడు. మహా కార్యాలన్నీ చిత్తంలో భక్తితోనే సాధ్యమవుతాయని నిరూపించిన హనుమంతుడు జ్ఞాన గుణసాగరుడు. హనుమంతుడికి ఏం తక్కువ? సాక్షాత్తూ రుద్రాంశసంభూతుడు. అనంత బలశాలి. అపార విజ్ఞానఖని. సుగ్రీవుడికి మంత్రి. కానీ, తాను రామబంటును మాత్రమేనని ప్రకటించుకున్నాడు.

**దాసోహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్ట కర్మణః**
**హనుమాన్ శత్రుసైన్యానాం నిహన్తా మారుతాత్మజః**
**న రావణ సహస్రం మే యుద్ధేప్రతిబలం భవేత్**
**శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చ సహస్రశః**

అంటూ కోసల దేశపు ప్రభువైన రాముడికి నేను దాసుడిని అని హనుమంతుడు ఎలుగెత్తి చాటాడు. 'నా గుండెల నిండా రామభక్తి ఉంది. నా అణువణువులో రామనామం నింపిన శక్తి ఉంది. ఇవి చాలు.. వెయ్యిమంది రావణులు ఒక్కసారిగా వచ్చినా అందరినీ మట్టి కరిపిస్తానని అంటాడు హనుమంతుడు.

## జయ జయ హనుమ

**మే 25, బుధవారం 2022**
**శ్రీహనుమజ్జయంతి**

### .. రామాయణ మహామాలా

హనుమంతుడికి అంత భక్తి, అంత శక్తి.. రామభక్తి ఇచ్చిన ఆత్మబలం యొక్క ఫలం.. ఎంచుకున్న దైవంపై శిలలాంటి దృఢమైన విశ్వాసం హనుమంతుడిలో ఉంది. ఆ విశ్వాసమే, ఆ విధేయతే హనుమంతుడిని చిరకీర్తిమంతుడిని చేసింది. రాముడంటే హనుమ, హనుమ అంటే రాముడు అన్నంతగా తనకు, రాముడికి అభేదాన్ని సాధించిన భక్త శిఖామణి ఆంజనేయుడు. శరీరంలోని ప్రతి అణువులోనూ రామనామాన్ని నింపుకోవడమే కాదు. ప్రకృతిలోని ప్రతి అణువులోనూ తన స్వామిని దర్శించిన పుణ్యమూర్తి ఆయన. అందుకే వాల్మీకి మహర్షి హనుమను 'రామాయణ మహా మాలా రత్నం' అని సంబోధించాడు. ఎప్పుడైతే శ్రీరామచంద్రుడిని తొలిగా దర్శించి, ఆయనతో మాట్లాడి, రామదాసుడిగా మారాడో ఆ క్షణం నుంచే హనుమంతుడికి రాముడితోడిదే లోకమైంది. సీతాన్వేషణకు వెళ్తూ రాముడు విడిచిపెట్టిన బాణంలా లంక వైపునకు దైసుకుపోతాను అన్నాడు హనుమంతుడు. వాయుపుత్రుడు, అమే బలసంపన్నుడై ఉండి కూడా సీతమ్మను వెతికేందుకు వెళ్లే శక్తి నాది కాదు.. రాముడిది అన్న మాటలు రాముడిపై, రామ నామంపై హనుమకు ఉన్న చెక్కుచెదరని లక్ష్యశుద్ధిని ప్రకటిస్తాయి.

www.telugupatrika.net



మంచి మనిషి ఆలోచన ఎప్పుడూ వృథా కాదు...



ముద్దులొలికే పిల్లలకు ముద్దు ముద్దు అయిన పేర్లు పెడితే.. ఆ పేర్లతో పిలిస్తే లభించే మురిపమే వేరు. అందుకే మీ కోసం దేవతా స్తోత్రాలు, శ్లోకాలు అన్వేషించి, దైవ సంబంధమైన పేర్లను అందిస్తున్నాం. ఇవి మీ పిల్లల అందాన్ని మరింత ఇనుమడింప చేయడమే కాదు.. మీ పిల్లలకు, మీకు కూడా మరింత 'పేరు' తెస్తాయి. ప్రయత్నించి చూడండి..

www.telugupatrika.net

# పేరంటే 'హర్షి'ంచేలా ఉండాలి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అమిత | అక్షిత్ | గౌషిక్ | నిక్షిత | మను | లిఖ | వ్యాస్ |
| అమిత్ | అక్షిత | చార్విక్ | నిక్షిత్ | యువ | లిఖిత | విశ్వ |
| అనుజ్ | ఉదిత్ | జై | ప్రజ్ఞ | యువన్ | లిఖన్ | విశ్వాని |
| అనూజ | ఉజ్వల | జైశాల్ | ప్రజ్ఞయ్ | రిషి | లిఖిల్ | వినీల |
| అక్షయ | ఉజ్వల్ | త్రిలోక్ | ప్రణీత | రిషిక | లేఖ | వినీల్ |
| అక్షయ్ | ఊర్విష్ | త్రిలోక | ప్రణీత్ | రిషిత | లేఖని | విహారి |
| ఆమోద్ | ఓం | తేజస్ | ప్రద | రితేష్ | లిఖేష్ | విహార్ |
| ఆద్విక్ | ఓమేష్ | తన్విక్ | ప్రదమ్ | రిషీక్ | లితేష్ | వేదాన్స్ |
| ఆద్విక | ఓంకారిణి | తన్విక | భవేష్ | రేయాన్స్ | లితిష | వీక్షిత |
| అశ్వజిత్ | ఓంకారి | ధీరజ | భవ | లోలిత | లోచన | వీక్షిత్ |
| అశ్వ | కీర్తన్ | ధీరజ్ | భవ్య | లోకిత | లోచన్ | హర్షిత |
| అశ్వి | కీర్తన | దేవాన్స్ | భగతి | లోలిత్ | విక్షిత | హర్షిత్ |
| అశ్వత్ | గురు | దేవాన్షి | మనో | లోకిత్ | విక్షిత్ | హృదయ్ |

# అంగదుడు



అంగదుడు రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. వానరుడైన వాలికి కుమారుడు. తల్లి పేరు తార. వాలి రాముడు చేతిలో హతమయ్యాక, వాలి సోదరుడైన సుగ్రీవుడు రాజు అయ్యాడు. అప్పుడు అంగదుడు యువరాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు. రామ – రావణ యుద్ధ ఘట్టంలో రావణుడి వద్దకు చివరి రాయబారిగా వెళ్లింది అంగదుడే. ఈ రాయబార ఘట్టం రామాయణంలో ఒక ముఖ్య ఘట్టం. రావణుడి సేనాధిపతి అయిన మహాకాయుడిని సంహరించింది అంగదుడే. అంగదుడికి కూడా అవతారాలు ఉన్నాయని తెలుస్తోంది. జగన్నాథ మహత్మ్యం అనే కావ్యంలో పేర్కొన్న ప్రకారం.. శ్రీరాముడి ఆజ్ఞతో అంగదుడు ద్వాపర యుగంలో కృష్ణావతార కాలంలో బోయవాడుగా పుట్టాడు. ఇతడు వేసిన బాణం ములికి పాదంలో గుచ్చుకుని శ్రీకృష్ణుడు నిర్యాణం పొందాడు. రాముడు వాలిని నిష్కారణంగా చంపాడనే అపవాదు ఉంది. ఆ పాపమే శ్రీరాముడికి కృష్ణావతారంలో ఈ విధంగా శాపమైందని అంటారు.

వాల్మీకి రామాయణంలో అంగదుడి పాత్రను వీరుడు, శూరుడు, కార్యనిర్వాహకుడు, కర్తవ్య దీక్షాపరుడిగా చిత్రించాడు. సీతను వెతకడానికి దక్షిణ దిశకు వెళ్లిన జాంబవంత, హమమదాది మహావీరుల బృందానికి అంగదుడే నాయకత్వం వహించాడు. సీతాన్వేషణ దాదాపు విఫలమైందని భావించిన ప్రాయోపవేశానికి సిద్ధమైనపుడు మాత్రం నిస్పృతో అంగదుడు సుగ్రీవుడిని విమర్శిస్తాడు. అది తప్పితే మిగిలిన అన్ని సందర్భాలలోనూ అంగదుడి రాజభక్తి, రామకార్యం పట్ల ఆయనకు ఉన్న నిరతి చాలా దృఢమైనవి.

యుద్ధానికి ముందు చివరి యత్నంగా రాముడు అంగదుడిని రావణుడి వద్దకు రాయబారానికి పంపాడు. యుద్ధం మానుకోవాలని, వంశాన్ని రక్షించుకోవాలని అంగదుడు రావణుడికి చెబుతాడు. కానీ, రావణుడు వినడు. రాయబారం విఫలం కావడంతో నలుగురు రాక్షసులు అంగదుడిని పట్టుకోవడానికి వస్తాడు. అంగదుడు వారిని తన బలమైన బాహువులతో బిగబట్టి వారితో సహా పైకి ఎగిరి రావణుడి సౌధాగ్రాన్ని కాలితో తన్ని ఎగిరి కపిసేన మధ్యలో పడతాడు. ఈ ఘట్టానికే అంగద రాయబారమని పేరు.

లంకా యుద్ధంగా అంగదుడు అసమాన ధైర్య పరాక్రమాలను ప్రదర్శించాడు. అనేకమంది రాక్షసులను సంహరించాడు. విపత్కాలంలో వానరసేనకు ధైర్యం చెప్పాడు. గొప్ప రాక్షసవీరులు ఆయన చేతిలో హతమయ్యారు. రెండో రోజు యుద్ధంలో వజ్రదంష్ట్రుడు అనే రాక్షస వీరుడు భీకరంగా వానరసేనపై పడి వారిని సంహరించసాగాడు. అప్పుడు అంగదుడే వాడిని నిలువరించాడు. ఇద్దరికీ మధ్య జరిగిన భీకర యుద్ధంలో వజ్రదంష్ట్రుడి తలను అంగదుడు నరికేశాడు. కుంభకర్ణుడికి మూర్ఛబోయిన అంగదుడు, తరువాత నరాంతకుడు, మహాపార్శ్వుడు వంటి రాక్షసులు అంగదుని చేతిలో హతమయ్యారు. రావణుడి హోమాన్ని భగ్నం చేయడమే కాక, అతడి పత్ని అయిన మండోదరి జుట్టు పట్టి ఈడ్చుకుని వచ్చి రాముడి ముందు పడేశాడు అంగదుడు. యుద్ధానంతరం సుగ్రీవుడు శ్రీరాముడితో అయోధ్యకు వెళ్లగా, అంగదుడు కిష్కిందకు రాజు అయ్యాడు.

## జయ జయ హనుమ

**మే 25, బుధవారం 2022**
**శ్రీహనుమజ్జయంతి**

### జ్ఞానగుణసాగరుడు

హనుమంతుడంటే ఒక అంకితభావం. బుద్ధిబలం, స్థిరమైన కీర్తి, నిర్భయత్వం, వాక్నైపుణ్యం.. ఈ గుణాల, లక్షణాల సమ్మేళనం. సముద్రంలో నూరు యోజనాల దూరాన్ని ఒక గోవు డిట్ట చేసిన గుంటలోని నీళ్లను దాటినట్టు దాటడం, భూమండలాన్ని పిండి చేయగల రాక్షస వీరులను పేనుల్ని నలిపేసినట్టు నలిపి వేయడం, బంగారు మేడల లంకా నగరాన్ని తన తోకకున్న మంటతో భస్మీపటలం చేయడం.. ఇవన్నీ హనుమంతుడి వీరత్వాన్ని లోకానికి తెలిపిన అనేకానేక సంఘటనల్లో కొన్ని మాత్రమే.

హనుమంతుడు సాటిలేని బలం కలవాడు. మేరు పర్వతంలాంటి శరీరం కలవాడు. రాక్షసజాతి అనే కారడివిని కాల్చివేసిన కార్చిచ్చులాంటి వాడు. ఇదంతా సముద్రమంత ఆయన శక్తిలోని నీటి బొట్టంతే చెప్పినట్టు.

సముద్రాన్ని దాటడానికి లేచిన హనుమంతుడు అంగదాది వీరులతో– 'నేను లంకా నగరానికి వెళ్తున్నాను. ఎప్పటికి తిరిగి వస్తానో చెప్పలేను. కానీ, సీతమ్మ జాడను కేవలం తెలుసుకోవడం కాదు.. ఆ తల్లిని చూసే వస్తాను. ఇది తథ్యం. నా రాక కోసం ఎదురుచూస్తూ ఉండండి' అన్నాడు. కర్తవ్య నిర్వహణ కోసం వెళ్తున్న ఏ ఉద్యోగికైనా, ఏ వ్యక్తికైనా ఉండాల్సిన మొట్టమొదటి లక్షణమిదే. ఆత్మప్రత్యయం, ఆత్మవిశ్వాసం.. ఇవే విజయానికి తొలి మెట్లు. వాటిని హనుమంతుడి నుంచే నేర్చుకోవాలి.

www.telugupatrika.net



గతాన్ని మర్చిపోవాలి.. ప్రస్తుతం మనముందున్న కర్తవ్యాన్ని గురించే ఆలోచించాలి..




www.telugupatrika.net

# కృత్సమద మహర్షి



కృత్యమద మహర్షి శౌనక మహర్షి వంశంలో సునహోత్ర మహర్షికి పుట్టిన వాడు. ఈయనకు ఇద్దరు అన్నలు ఉన్నారు. వాళ్ల పేర్లు- కాశుడు, శాల్యుడు. సునహోత్రుడికి కొడుకు కనుక ఈయనను సౌనహోత్రుడనే పేరుతో కూడా పిలుస్తారు. బ్రహ్మచారి విప్రర్షి శ్రీమంతుడు అని కూడా ఈయన పేరొందాడు.

కృత్సమద మహర్షి వేద వేదాంగాలు నేర్చుకుని అగ్నిదేవుడిని వేదమంత్రాలతో స్తోత్రం చేశాడు. అగ్నిదేవుడికి ఇష్టమైన యజ్ఞం చేశాడు. సహృదయుడు, అనుపమ భక్తుడు అయిన కృత్సమద మహర్షి చేసిన యజ్ఞానికి అగ్ని ఆనందంతో మహర్షికి దివ్య శరీరం ఇచ్చాడు. దివ్య శరీరం అంటే.. త్రిలోకాల్లో తిరగగలిగే శక్తి అన్నమాట. భూమిపైనా, ఆకాశంలోనూ, గాలిలోనూ.. ఈ మూడుచోట్లా మూడు శరీరాలు ధరించి తిరగగలిగే శక్తి కృత్సమద మహర్షి సొంతం. ఇంద్రుడికి ధుని, చుమురి అనే రాక్షసులు శత్రువులు. వాళ్లు స్వర్గంలో రహస్యంగా తిరుగుతూ ఇంద్రుడిని ఎలా చంపాలా అనే ప్రయత్నంలో ఉన్నారు. ఇంద్రుడితో సమానమైన తేజస్సు ఉన్న కృత్యమద మహర్షిని చూసి ఆ రాక్షసులిద్దరూ ఆయనే ఇంద్రుడు అనుకుని చంపబోయారు. వేద మంత్రాలతో ఇంద్రుడి గుణగణాలు చెప్పడం మొదలుపెట్టాడు కృత్యమద మహర్షి. అవి విన్న రాక్షసులకు ఇంద్రుడంటే భయం పట్టుకుంది. అదే సమయంలో ఇంద్రుడు వచ్చి ఆ రాక్షసులు ఇద్దరినీ చంపేశాడు.

'మునీంద్రా! నువ్వు నాకు చక్కటి ప్రియమిత్రుడివి. నీకు ఏం కావాలో కోరుకో' అన్నాడు ఇంద్రుడు కృత్యమద మహర్షి తనకు చేసిన మేలుకు కృతజ్ఞతగా.

'మహేంద్రా! నీ కటాక్షం వల్ల నాకు సర్వైశ్వర్యాలు కలిగి, నా మనసులో ఎప్పుడూ నువ్వు స్థిరంగా నిలిచి జన్మజన్మలకూ నీ పాదాల యందు భక్తి ఉండేటట్టు అనుగ్రహించు' అని ప్రార్థించిన కృత్యమద మహర్షి, ఇంద్రుడిని తన ఇంటికి తీసుకెళ్లాడు. వేద మంత్రాలతో అక్కడ ఇంద్రుడికి స్తోత్రం చేశాడు.

అదే సమయానికి ఇంద్రుడి గురువైన బృహస్పతి అక్కడకు వచ్చాడు. మహర్షి ఇద్దరినీ వేర్వేరుగానూ, ఇద్దరినీ కలిపి వేద మంత్రాలతో స్తుతించాడు. ఇంద్రుడు, బృహస్పతి చాలా ఆనందపడి, 'నీకంటే మేధావి ఇంకెవరున్నారు?' అని అభినందించారు.

ఒకసారి ఇంద్రుడు కృత్యమద మహర్షిని పరీక్షించడానికి పక్షి రూపంలో వచ్చి అతని భుజం మీద వాలాడు. కృత్యమదుడు తన దివ్యదృష్టితో ఆ పక్షిరూపంలో ఉన్నది ఇంద్రుడేనని తెలుసుకుని పక్షీంద్రుడిగా ఆయనను స్తుతించాడు. ఇంద్రుడు నిజరూపంలో కనిపించి, 'మిత్రమా! నువ్వు నిజంగా నాకు మిత్రుడవే. నువ్వు నా దగ్గరకు ఎప్పుడైనా రావచ్చును.. పోవచ్చును' అని చెప్పాడు. ఇంద్రుడు సహస్రవర్ష సత్రయాగం ప్రారంభించి బృహస్పతిని యాగం చేయించడానికి ఆయనకు సహాయంగా కృత్యమద మహర్షిని ఉండమన్నాడు. కృత్యమద మహర్షికి అంత గౌరవప్రదమైన స్థానం దొరకడం చూసి అసూయ కలిగింది వరిష్ఠ మహర్షికి. చక్కటి ఉచ్ఛారణతో సామవేదం పఠిస్తూ యజ్ఞం చేయిస్తున్న కృత్యమదుడిని వరిష్ఠుడు మధ్యలో ఆపి, 'ఇంద్రుడు చేస్తున్న యజ్ఞానికి అపశృతులతో సామవేదాన్ని ఉచ్ఛరిస్తున్నావే.. పాపం వస్తుందని తెలియదా?. ఏదీ మళ్లీ సామవేదం చెప్పు' అని అడిగాడు.

'అపస్వరాలు పలికితే పాపం నాదే అవుతుంది కదా! అయినా నేను సరిగానే చెబుతున్నాను' అన్నాడు కృత్యమదుడు. తాను మళ్లీ చెప్పాలంటే చెప్పలేదు కాబట్టి 'నువ్వు నీకు వచ్చిన విద్యలన్నీ పోయి, తిండి నీళ్లు దొరకకుండా అడవిలో క్రూర జంతువు అయిపోతావు' అని వరిష్ఠుడు శపించాడు.

అదే అడవిల వేల వేల సంవత్సరాలు అలాగే బతుకుతావని కూడా శాపాన్ని పొడిగిస్తాడు వరిష్ఠుడు. కృత్యమదుడు శాప ప్రభావంతో వెంటనే క్రూర జంతువుగా మారిపోతాడు. ఎదురుగా ఉన్న ఈశ్వరుడి పాదాలపై పడతాడు.

'నువ్వు చదివిన సామవేదంలో తప్పులు లేవు. నువ్వు మళ్లీ మామూలుగా అవుతావు. అలాగే రోగం కానీ, మరణం కానీ లేకుండా అన్ని దు:ఖాలకి దూరంగా శాశ్వతంగా ఉంటావు' అని ఈశ్వరుడు వరమిస్తాడు కృత్సమదుడికి. శివుడు వరిష్ఠుడిని పిలిచి, కృత్సమదనుడికి క్షమాపణ చెప్పిస్తాడు. దేవతలు కృత్సమద మహర్షిపై పూలవాన కురిపిస్తారు. ఇంద్రుడు అభినందిస్తాడు. వరిష్ఠుడు సిగ్గుపడి ఇక నుంచి నీతో స్నేహంగా ఉంటానని అంటాడు.

కృత్సమద మహర్షి విఘ్నేశ్వర భక్తుడు. మానసిక పూజ, బాహ్యపూజ చేసి భక్తులందరిలో మొదటివాడయ్యాడు. మహాయోగి. సంతతభక్తి సమన్వితుడు. ఆయన రోజుకు మూడుసార్లు విఘ్నేశ్వర పూజ చేసి తరించేవాడు.కృత్సమద మహర్షి జీవిత చరిత్ర నుంచి మనం నేర్చుకోవాల్సిన నీతి ఏమిటంటే.. కృత్సమద మహర్షి మాదిరిగా వినయ విధేయతలతో ఉంటే ఎంతటి పెద్దవారైనా మనల్ని మెచ్చుకుంటారు. మన మేలు కోరుతారు.

వరిష్ఠుడి మాదిరిగా అసూయ చెందితే ఎంత పెద్దవాళ్లయినా అథమస్థాయికి దిగజారిపోతారు.

www.telugupatrika.net



భవిష్యత్ గురించి బెంగపడకూడదు. గతాన్ని తలచుకుని చింతించకూడదు.




www.telugupatrika.net

మనం నిత్య సంభాషణల్లో ఎన్నో పద ప్రయోగాలు చేస్తుంటాం. వాటిలో కొన్నిసార్లు 'సామెతల'ను ఉపయోగిస్తుంటాం. కాల ప్రవాహంలో అవి మన వాడుక భాషలో అతికినట్టు స్థిరపడిపోయాయి. తెలుగు నాట ఇటువంటి సామెత ప్రయోగాలు చాలా ఉన్నాయి. ఒక్కో సామెత ఒక్కో 'కథ' చెబుతుంది. అది పరమార్థాన్ని బోధిస్తుంది. వీటిలో కొన్ని హాస్యాస్ఫోరకంగా అనిపిస్తే, మరికొన్ని వికాస భావాలను కలిగిస్తాయి. అటువంటి కొన్ని "సామెత కథ"ల పరిచయం..

# దారిద్ర్యాన్ని పోగొట్టే ఆరుద్ర వాన

మనది వ్యవసాయ ప్రధాన దేశం. అందుకే భారతదేశాన్ని క్షేత్రభూమి అంటారు. వివిధ వాతావరణ పరిస్థితులు కూడా మన దేశంలో, మన తెలుగు రాష్ట్రాలు సాగుకు ఎక్కువ యోగ్యమై ఉన్నాయి. ఈ క్రమంలోనే వ్యవసాయిక ప్రధానమైన అనేక సామెతలు పుట్టుకొచ్చాయి. ముఖ్యంగా ఆయా కార్తెల సమయానికి అనుగుణంగా ఎన్నో సామెతలు ఉన్నాయి. వాటిలో కొన్ని..

**అనురాధ కార్తె సేద్యానికి అనుకూలమైంది. ఈ కార్తెతో సంబంధమున్న సామెతలివి..**

- అనురాధలో అడిగినంత పంట
- అనురాధలో తడిస్తే మనోరోగాలు పోతాయి
- అనురాధ కార్తెలో అనాథ కజ్జయినా ఈనుతుంది.

**ఆరుద్ర కార్తెలో పంటలు విస్తారంగా పండుతాయి. ఇది వర్ష రుతు కాలం. దీంతో ఈ వ్యవసాయంతో ఈ కార్తెతో ముడిపడిన సామెతలు చాలానే ఉన్నాయి.**

- ఆరుద్రలో అదనుసరి
- ఆరుద్ర వాన అదను వాన
- ఆరుద్ర కురిస్తే దారిద్ర్యం లేదు.
- ఆరుద్ర కురిస్తే ఆరు కార్తెలు కురుస్తాయి
- ఆరుద్ర వానకు ఆముదాలు పండును
- ఆరుద్రలో తడిస్తే ఆడది మగాడవుతుంది
- ఆరుద్రలో వేసిన ఆరికా, ఆకులో పెట్టిన అన్నము ఒక్కటే
- ఆరుద్ర కార్తె విత్తనానికి అన్నం పెట్టిన ఇంటికి సేగి లేదు
- ఆరుద్రలో అడ్డెడు చల్లితే పునాసకు పుట్టెడు పండుతుంది

**చిత్త కార్తెతో ముడిపడిన సామెతలివి..**

- చిత్తలో చిట్టెడు చల్లితే అడ్డెడు పండును
- చిత్తలో చల్లితే చిత్తుగా పండును ఉలవ

**పుష్య, పుబ్బ కార్తెల సమయంలో రైతులు సేద్యం పనులు పెట్టుకోరు. దీనికి అనుగుణంగా ఈ కార్తెతో ముడిపడిన సామెతలున్నాయి**

- పుష్య మాసానికి కూసంత వేసంగి
- పుబ్బలో పుట్టెడు చల్లే కంటే ఆశ్లేషలో అడ్డెడు చల్లిందే మేలు

**పునర్వసు కార్తె వేళ పంటలు విరగపండుతాయని రైతుల నమ్మకం. ఆ విషయాన్నే ఈ సామెత చెబుతుంది.**

- పునర్వసు కార్తెలో చిట్టెడు విత్తితే గరిసెడు పండుతాయి
- పునర్వసులో పంట పండితే గమ్మోళం నిండుతుంది

**మూల కార్తె సమయానికి పంటలు ఇంటికి చేరతాయి. ముఖ్యంగా వరి పంట ఇంటికొచ్చే కాలమిది..**

- మూల కార్తెకు వరి మూల చేరుతుంది
- మూలలో చల్లితే ఉలవలు మూడు పువ్వులు ఆరు కాయలు





## నవ్వుకుందాం

**మే 1, ఆదివారం, 2022**
**ప్రపంచ నవ్వుల దినోత్సవం**

### అవేం కోరికలురా బాబూ..



**తండ్రి:** ఏంటి రామూ.. దేవుడికి అంతసేపు దండం పెట్టుకుంటున్నావు?
**కొడుకు:** అవును నాన్నా! నా కోరికల లిస్టంతా చదివే సరికి అంత టైం పట్టింది?
**తండ్రి:** ఇంతకీ దేవుడిని ఏం కోరుకున్నావు?
**కొడుకు:** ఎండలు తగ్గించాలనీ, తొందరగా బడికి సెలవులు ఇవ్వాలనీ, ఎదురింటి కొబ్బరిచెట్టు కాయలు మన ఇంట్లో పడాలనీ, కూల్‌డ్రింకులు, ఐస్‌క్రీములు ఎవరైనా ఉచితంగా ఇవ్వాలనీ, అసలు కరెంట్ పోకుండా చూడాలనీ, ఫోన్‌లో నెట్ బ్యాలెన్స్ అయిపోకుండా ఉండాలనీ.. ఇంకా..
**తండ్రి:** ఆ..!!

---

**రవి:** రామూ.. నిన్న నాకో మెస్సేజ్ వచ్చింది. అది రాగానే నా ఫోన్ స్విచ్ఛాఫ్ అయిపోయింది.
**రాము:** అవునా.. ఇంతకీ ఏం మెస్సేజ్ అది?
**రవి:** 'బ్యాటరీ లో..' అని
**రాము:** అయితే.. వెంటనే నాకూ ఆ మెస్సేజ్ పంపించు. మన ఫ్రెండ్స్ అందరికీ ఫార్వర్డ్ చేసేద్దాం.
**రవి:** !?

www.telugupatrika.net

Maruthi foods
Since 2008

Now we are in
# CUMMING

Fresh
Telugu Curries &
Pickles available

## South Indian Sweets & Snacks



www.telugupatrika.net

Serving Atlanta Since 2008

Andhra Style Sweets & Snacks

We cater for all Occasions!

**Dosa, Idli Batter also available**

1790 Peachtree Parkway, Suite 212, Cumming, GA 30041

www.maruthifoods.com,

To place an order: (404)-578-7500, 770-232-0121

Monday Closed

Tues-Sunday : 10.00am - 3.00pm, 5.00pm - 9.00pm

# అన్నదమ్ముల పంపకాలు

రామాపురంలో ఉండే సుబ్బరాజుకు ఇద్దరు కొడుకులు. పెద్దోడు చాలా తెలివైన వాడు. చిన్న వాడు కాస్త అమాయకుడు. సుబ్బరాజు పెద్దగా సంపాదించింది ఏమీ లేదు కానీ, వయసు మీద పడటంతో ఇక తాను చనిపోతానని, తన కుమారుల్లో చిన్నోడి పరిస్థితి ఏమిటోననే బెంగ పట్టుకుంది. తాను చనిపోయిన తరువాత పెద్దోడు చిన్నోడిని మోసం చేస్తాడేమోనని బాధపడేవాడు. తన తదనంతరం కూడా కొడుకులు ఇద్దరూ కలిసి బతికేలా ఏదైనా ఒక ఆలోచన చేయాలని అనుకున్నాడు. ఉన్నట్టుండి సుబ్బరాజు ఒకరోజు మంచం పట్టాడు. ఇక చనిపోతాడనగా, కొడుకులు ఇద్దరినీ పిలిచాడు. ఇద్దరికీ తన ఆస్తులైన మామిడిచెట్టు, ఆవు, ఒక కంబళి చూపించి, 'వీటిని మీరిద్దరూ సరిసమానంగా అనుభవించాలి' అని చెప్పాడు. అలా చెబుతూనే కన్నుమూశాడు.

మర్నాడు పెద్దవాడు తమ్ముడిని పిలిచి, 'ఒరే తమ్ముడూ! నాన్న మనకు ఒకే చెట్టు, ఒకే ఆవు, ఒకే కంబళి ఇచ్చాడు కదా! వాటిని మనం ఎలా పంచుకుందామని అనుకుంటున్నావు?' అని అడిగాడు.

'వాటిని అమ్మేసి చెరిసగం పంచుకోవచ్చు. కానీ, నాన్న కోరిక మేరకు మనం అలా చేయకూడదు. స్వర్గంలో ఉన్న నాన్న ఆత్మ సంతోషపడాలంటే మనం ఈ మూడింటిని కలిసి అనుభవించాలి' అన్నాడు చిన్నోడు.

'నేను చెప్పేది కూడా అదే. వాటిని మనం ముక్కలు చేయకూడదు. కనుక వాటిని కలిసి ఉపయోగించుకుందాం. చెట్టు మొదలు నీకు, పై భాగం నాకు. అలాగే, ఈ కంబళిని పగలంతా నువ్వు వాడుకో. రాత్రి నేను వాడుకుంటాను. ఇక, ఆవు ముందు భాగం నీకు. వెనుక భాగం నాకు. ఏమంటావు?' అన్నాడు పెద్దోడు తెలివిగా.

అన్న మాటల్లోని కపటం తమ్ముడికి అర్థం కాలేదు. 'నువ్వు ఎలా చెబితే అలాగే చేద్దాం అన్నయ్యా! నీ మాట నేనెప్పుడైనా కాదన్నానా?' అన్నాడు చిన్నోడు.

అప్పటి నుంచి తమ్ముడు మామిడిచెట్టు మొదలుకు నీరు పోసేవాడు. ఆవు నోట్లోకి మేత, కుడితి అందించే వాడు. కంబళిని ఏ రోజుకారోజు ఉతికి ఆరేసి, మడత పెట్టేవాడు. మరోపక్క అన్న- మామిడిచెట్టుకు కాసిన కాయల్ని కోసుకునే వాడు. ఆవు పాలు తాను పితుక్కునే వాడు. పేడ అంతా తానే తీసుకునే వాడు. తమ్ముడు ఉతికి పెట్టిన కంబళిని చక్కగా రాత్రి పూట కప్పుకునే వాడు.

ఇలా కొంతకాలం గడిచిపోయింది. అన్నదమ్ములిద్దరికీ పెళ్లిళ్లయ్యాయి. తమ్ముడి భార్య తెలివైనది. భర్త అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని బావ గారు ఎలా మోసం చేస్తున్నాడో గమనించింది.

ఒకరోజు పొద్దునే చెట్టుకు నీళ్లు పడుతున్న భర్తతో అతని భార్య, 'ఇదిగోనయ్యా! గొడ్డలి తీసుకురా' అంది.

భర్త గొడ్డలి తీసుకురాగానే, 'ఇదిగో ఈ మాను మొదలు మనదే కదా!' అన్నది. 'అవును. మనదే' అన్నాడు అతడు.

'అయితే సరే.. దీన్ని నరుకు. పొయ్యిలోకి కట్టెలు లేవు' అంది భార్య. సరేనని భర్త గొడ్డలి అందుకోగానే అతని అన్న వచ్చేశాడు. గొడ్డలితే నరికితే చెట్టు చచ్చిపోతుంది. ఇక నుంచి చెట్టుకు ఇద్దరం నీళ్లు పోద్దాం. కాయల్నీ సమానంగా పంచుకుందాం' అని అన్న తమ్ముడికి నచ్చచెప్పాడు.

మరోరోజు ఉదయం అన్న ఆవుపాలు పితుకుతుండగా, చిన్నోడి భార్య అక్కడికి వచ్చింది.

భర్తను పిలిచి, 'ఆవు ముందు భాగం మనదే కదా. ఇదిగో! ఈ కర్ర తీసుకుని దాని మూతి మీద కొట్టు' అంది. భర్త తటపటాయిస్తుండగానే అన్న వచ్చి, 'ఆవు మూతి మీద కొడితే, అది కాళ్లతో తన్నుతుంది. అప్పుడు నేను పితుకుతున్న పాలన్నీ నేలపాలవుతాయి. ఇకపై ఆవును ఇద్దరం మేపుదాం. పాలు కూడా చెరి సగం పంచుకుందాం. సరేనా' అంటూ రాజీకి వచ్చాడు అన్న. ఆరోజు సాయంత్రం చీకటి పడింది. చిన్నోడి భార్య కంబళిని నీళ్లలో నానబెట్టింది. రాత్రికి తన వాటా ప్రకారం దాన్ని కప్పుకోవడానికి వచ్చిన అన్న అది గమనించాడు. వరుసగా అలాగే చేస్తుండే సరికి, 'తమ్ముడూ! తప్పయిపోయింది. ఇక నుంచి ఈ కంబళిని రోజు విడిచి రోజు ఇద్దరం ఉతుకుదాం. రోజు విడిచి రోజు ఇద్దరం వాడుకుందాం' అన్నాడు. చిన్నోడి భార్య మామూలుది కాదని అన్నకు అర్థమైపోయింది. అప్పటి నుంచి తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన మామిడిచెట్టు, ఆవు, కంబళిని తమ్ముడితో కలిసి పంచుకోక తప్పలేదు అతడికి. అటుపైన అన్నదమ్ముల రెండు కుటుంబాలు కలతలు లేకుండా సఖ్యతగా కలిసి జీవించడం మొదలుపెట్టాయి.

## నవ్వుకుందాం

**మే 1, ఆదివారం, 2022**

**ప్రపంచ నవ్వుల దినోత్సవం**

### కాలం మారింది



'మార్పు' అనే అంశంపై టీచర్ పిల్లలకు పాఠాలు చెబుతోంది. కాలానుగుణంగా మారాలని, అందుకు తగిన ఉదాహరణలు చెప్పాలని ఒక్కో విద్యార్థిని అడగసాగింది. 'కాలాన్ని బట్టి మనమూ మారాలి. దీనికో ఉదాహరణ చెప్పు సోము' అని ఓ విద్యార్థిని అడిగింది. 'గతంలో పెద్దలు కనిపిస్తే నిలుచుని నమస్కారం పెట్టేవాళ్లం. ఇప్పుడు చెవిలోని ఇయర్ ఫోన్స్ తీస్తే చాలు టీచర్' అన్నాడు సోము. అవాక్కవడం ఆ టీచర్ వంతయింది. 'అవును మరి! కాలం మారిపోయింది' అనుకుంది ఆ టీచర్.

www.telugupatrika.net





'అనుభవమే' అన్ని విజయాలకు తొలిమెట్టు.

**మన తెలుగు నాట పిల్లల మనో వికాసానికి చిన్ననాటే బాట వేసేవి.. అందమైన ఆటపాటలే. మన పిల్లల ఆటపాటలన్నీ సరదాకీ, కాలక్షేపానికీ మాత్రమే కాదు.. వారిలో వికాసం కలిగించేందుకే.. అటువంటి తెలుగింటి ఆటపాటల పరిచయమే... ఈ శీర్షిక**

## మంచి నడవడి

అమ్మా నాన్న చెప్పిన
పనులను
ఆనందంతో చేస్తాను
పెద్దలు చెప్పిన మంచి
మాటలను
శ్రద్ధతో నేను వింటాను
గురువు చెప్పిన పాఠాలన్నీ
మరువక మరి మరి
చదివెదను
మంచి నడవడి నేర్చుకుని
మంచి పేరును పొందెదను

## మంచితనం పెంచాలి

అనాలీ అనాలీ
మంచి మాటలనాలి
వినాలీ వినాలీ
మంచి మాటలినాలి
చూడాలీ చూడాలీ
మంచినీ చూడాలి
పొందాలీ పొందాలీ
మంచి గుణం పొందాలి
చేయాలీ చేయాలీ
మంచి పనులు చేయాలి
పెంచాలి పెంచాలి
మంచితనం పెంచాలి

## పండిత నెహ్రూ



పండిత నెహ్రూ పుట్టిన రోజు
బాలబాలికలను పండుగ రోజు
భారతదేశం మురిసిన రోజు
దేవుడు సంతోషించిన రోజు
1889వ సంవత్సరం
నవంబరు 14వ తేదీ
అలహాబాదు నగరాన
స్వరూపరాణీ మోతీలాల్‌కు
చక్కని జాబిలి వలె జన్మించెను
గులాబిలాంటి చక్కని మనసుతో
జిలేబిలాంటి తీయని మమతతో
బాలి బాలికల ప్రేమించాడు
బాలల చాచాగా వెలుగొందాడు
భరతదేశమునకు స్వాతంత్ర్యమును
సంపాదించగ తలచాడు
గాంధితాతకు ముఖ్య శిష్యుడై
స్వాతంత్ర్యము సాధించాడు
ప్రధానమంత్రిగ మన దేశానికి
పదునేడేండ్లు పనిచేశాడు
భారతరత్నగా కీర్తిని పొంది
శాంతిదూతగా వెలిగాడు
పండిత నెహ్రూ నడిచిన బాటలో
మనమందరము నడవాలి
పగలూ రేయి పరిశ్రమిస్తూ
దేశ ప్రగతి సాధించాలి
పండిత నెహ్రూకు జేజేలు
అందించుదాం పదివేలు

## ఉల్లిగడ్డంత

అయ్యగారేమో ఉల్లిగడ్డంత
అయ్యగారి పెండ్లాం పెద్ద ఏనుగంత
ఈ వితం జంటను చూడగపోతె
ముంతవాయెరా ముత్తయ్య
ముత్తయ్యతో నేజెప్పుతుంటే
చెంబువాయెరా చంద్రయ్య
చంద్రయ్యతో నేజెప్పుతుంటే
గ్లాసువాయెరా గంగయ్య
గంగయ్యతో నేజెప్పుతుంటే
గిన్నెవాయెరా చెన్నయ్య
చెన్నయ్యతో నేజెప్పుతుంటే
లాగువాయెరా లస్మయ్య
లస్మయ్యతో నేజెప్పుతుంటే
అంగివాయెరా లింగయ్య
అన్ని పోతయని ఇంట్లో ఉంటే
ఉన్నవి దక్కెర ఊశెయ్య

## నవ్వుకుందాం

**మే 1, ఆదివారం, 2022**
**ప్రపంచ నవ్వుల దినోత్సవం**

### ఎవరంటే ఎక్కువిష్టం?



**మావయ్య:** బాలూ.. నీకు మీ అమ్మానాన్నల్లో ఎవరంటే ఎక్కువ ఇష్టం? అమ్మనా? నాన్ననా?

**బాలు:** నాకు ఇద్దరూ ఇష్టమే మామయ్యా! కాకపోతే ఎవరు ఎక్కువ చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లు కొనిస్తే వాళ్లు ఇంకొంచెం ఎక్కువ ఇష్టం.

### నాన్న చెప్పారు!

'పనికిరాని వస్తువులతో ఇల్లంతా నింపేయకూడదు. అవసరం లేనివి స్టోర్‌రూంలో ఉంచాలి. అప్పుడు ఇల్లు ఖాళీగా ఉంటుంది.. మనసు ప్రశాంతంగా ఉంటుంది' అని భర్త భార్యతో చెప్పాడు. ఇదంతా వాళ్లబ్బాయి చింటూ విన్నాడు.
మర్నాడు తన పుస్తకాల బ్యాగును ఇంటి స్టోర్ రూమ్‌లో పడేశాడు. 'అదేంటి చింటూ! స్కూల్ బ్యాగ్ స్టోర్ రూంలో పడేశావ్?' అడిగింది అమ్మ.
'మొన్న డాడీ నీతోనే కదమ్మా.. పనికి రాని వస్తువులన్నీ స్టోర్ రూంలో పడేయాలని చెబుతున్నారు. అందుకే నా స్కూల్ బ్యాగ్ స్టోర్ రూంలో పడేశా. ఇప్పుడు నిజంగానే నాకు ప్రశాంతంగా ఉందమ్మా' అన్నాడు చింటూ.



www.telugupatrika.net

మంచి పని చేయడానికి ముహూర్తం అక్కర్లేదు.



# అతిగా తాపత్రయపడొద్దు!

**మనం నిత్యం వాడే మాటల్లో అనేక జాతీయాలు దొర్లుతుంటాయి. వాటిని చాలా వరకు యథాలాపంగా వాడేస్తుంటాం కానీ, నిజానికి వాటికి నిజమైన అర్థమేమిటో చాలామందికి తెలియదు. కానీ, వాడుకలో మాత్రం చాలా 'పలుకుబడి'లో ఉంటాయి. అంటే, ఎక్కువగా వ్యావహారికంలో ఉంటాయి. వాటి అర్థం తెలియకున్నా.. సరిగ్గా ఆ సందర్భానికి తగినట్టు మాత్రం వీటిని వాడేయడమే ప్రత్యేకత. అలా వాడేస్తుండే కొన్ని పలుకుబడుల గురించి తెలుసుకుందాం.**

## ఆహా.. అప్పులేని గంజి

మనుషుల్లో రెండు రకాలు ఉంటారు. మొదటి కోవకు చెందిన వాళ్లు ఉన్నంతలో సర్దుకుపోతారు. ఆడంబరాలకు పోరు. ఖర్చు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తారు. తమ స్థాయికి మించిన పనులు ఎప్పుడూ చేయరు. తమ అదుపాజ్ఞల్లో తాముంటారు.

ఇక, రెండో కోవకు చెందిన మనుషులు కొందరు ఉంటారు. వీరు ఉన్నంతలో పొరపాటున కూడా సర్దుకుపోరు. 'స్థాయి'తో పనిలేకుండా ఆడంబరాలకు పోయి అష్టకష్టాలు పడుతుంటారు. లేనిది ఉన్నట్టుగా చూపించుకోవడానికి నానా తంటాలు పడతారు.

వీరితో పోలిస్తే మొదటి కోవకు చెందిన వాళ్లు.. అంటే ఆడంబరాలకు పోని వాళ్లు, తమ స్థాయి గురించి తమకు అంచనా ఉన్న వాళ్లు మాత్రం ఎలాంటి కష్టం, టెన్షన్ లేకుండా హాయిగా ఉంటారు.

అప్పు చేసి పంచభక్ష్య పరమాన్నాలు భుజించే వారికి అందులో రుచి తెలియదు. చేసిన అప్పే గుర్తుకు వస్తుంటుంది. తమ స్తోమతకు తగినట్టు గంజి తాగేవాళ్లకు మాత్రం ఎలాంటి ముందస్తు భయాలూ ఉండవు. గంజి అయినా సరే.. ఆ రుచిని ఆనందంగా ఆస్వాదిస్తుంటారు. ఇలాంటి సందర్భాలలో 'అప్పు లేని గంజి అమృతంతో సమానం' అనే జాతీయాన్ని వాడుతుంటారు.

## ఊరు ఉసిరికాయంత.. తగాదా తాటికాయంత..

పరిమాణం, ఆకారం, ఎత్తు.. ఇలాంటి కొన్నింటి ఆధారంగా కొన్ని విషయాల్లో వెంటనే ఒక నిర్ణయానికి రాలేం. ఇలాంటి సందర్భం నుంచి పుట్టుకొచ్చిన జాతీయమే– 'ఊరు ఉసిరికాయంత.. తగాదా తాటికాయంత'. దీని వెనుకో కథ ఉంది. పూర్వం ఒక రాజ్యంలో చిన్న గ్రామం ఉండేదట.




సాధారణంగా చిన్న ఊళ్లలో జనాభా తక్కువగా ఉంటుంది కాబట్టి ఊరు కూడా ప్రశాంతంగా ఉంటుంది. కానీ, ఆ చిన్న ఊళ్లో అడుగుపెట్టిన ఒక కొత్తాయనకు మాత్రం రాత్రి, పగలు తేడా లేకుండా అరుపులు, కేకలు వినిపిస్తుండేవి.

ఒకసారి 'విషయం ఏమిటా?' అని ఆయన ఆరా తీశాడు. అప్పుడు ఆ ఊరాయన ఇలా చెప్పాడట. 'ఊరు ఉసిరికాయంత. తగాదా తాటికాయంత అనడానికి ఈ ఊరే ఉదాహరణ. ఈ ఊళ్లో వాళ్లకు అట్టే పని లేదు. కాలక్షేపం కోసం చిన్న చిన్న విషయాలపై రోజంతా తగాదా పడేవారు. అప్పటి నుంచి పై జాతీయం వాడుకలోకి వచ్చింది' అని ఆ పెద్దాయన వివరించాడట.

**ప్రాధాన్యత లేని అంశాలపై తగాదా పడేవాళ్ల విషయంలో, చూడటానికి ఒక రకంగా, చేతల్లో మరో రకంగా కనిపించే సందర్భాల్లో ఈ జాతీయాన్ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు.**

## జయ జయ హనుమ

**మే 25, బుధవారం 2022**
**శ్రీహనుమజ్జయంతి**

### పెద్దల మాట.. హనుమ బాట

'వినయం వల్లనే వ్యక్తిత్వం రాణిస్తుంది' అనడానికి హనుమంతుడే నిదర్శనం. ఆయన సముద్రాన్ని దాటి– అబ్బా! ఇది సామాన్యమైన పని కాదు. మాలో ఏ నలుగురో ఐదుగురో ఆరుగురో సమర్థులు' అంటూ సుగ్రీవుడు, మరో ముగ్గురు నలుగురి పేర్లు చెప్పిన అనంతరమే చివరన



హనుమంతుడు తన పేరు చెప్పుకున్నాడు. మనకంటే పెద్దవాళ్లు మన బృందంలో ఉన్నపుడు మనం ఎంత గొప్పవాళ్లమైనా, వారి పేర్ల తరువాతే మనపేరు చెప్పుకోవడం సబబు. ఇదే హనుమ మనకిచ్చిన సందేశం. మనకన్న అధికుల ముందు అణగిమణగి ఉండటం మనకు అవమానమేమీ కాదు. ఆ అణకువతో ఒక పని సానుకూలం అయ్యేదుంటే ఆ అణకువ పాటించడం అవసరం. 'పెద్దల మాటకు కట్టుబడి ఉండండి. మన గౌరవానికి ఏమీ హాని ఉండదు. పైగా పెద్దల మాటలో అనుభవం, అవగాహన ఉంటాయి. అవి నమ కార్యసాధనకు తోడ్పడతాయి' అనేదే హనుమ సిద్ధాంతం.

www.telugupatrika.net



అనుబంధాలకు మించిన సంపదలేదు... వాటినెప్పుడూ పోగొట్టుకోకూడదు.

CPA SM
America Counts on CPAs




## We will answer all of your Questions.. as they impact your Tax and Financial situations...!

Our primary goal is to assist our clients to realize their business and financial objectives, by providing the highest quality of Accounting, Tax and advisory services.

Reddy CPA the clients are assured that a dedicated experienced professional will manage their account. On behalf of our clients we are aggressive and diligent to find creative solutions to their accounting, tax and financial issues. We are deeply committed to
superior client service, and believe in providing honest and considered advice to those who engage our services.

**Services**

- Tax Preparation and Planning
- Tax Advisory
- Business incorporation
- Payroll Service
- Business Accounting and Financial
- Statements
- Unlimited Consultations
- Books a Mess: No Problem!

Please contact us if you have any questions and we can assist you

reddy CPA

1255 Peachtree Pkwy,
Cumming, GA 30041, USA.

Email: info@reddycpa.com

O:770 599 5111,
F:770999 0695

www.reddycpa.com

www.telugupatrika.net

www.telugupatrika.net

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన ‘తెలుగు’కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన ‘భాష’ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది ‘తెలుగు పత్రిక’. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

www.telugupatrika.net

## Beloved Readers,

We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!

"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.

From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |













**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA

# ఇంట్లోనే స్నాక్స్ తయారీ

**రోజూ ఒకటే రకం ఆహారం అంటే బోర్ కొడుతుంది. అప్పుడప్పుడు కొత్త రుచులు ట్రై చేస్తుండాలి. పిల్లల కోసం, పెద్దల కోసం కొన్ని వెరైటీ రుచులు ఇలా ప్రయత్నించి చూడండి. నిజానికి ఇడ్లీ ఒకటే విధంగా రోజూ తినడం కష్టం. కీమా ఇడ్లీలు ఇందుకు ప్రత్యామ్నాయంగా అప్పుడప్పుడు ట్రై చేయొచ్చు. అలాగే పిల్లల స్నాక్స్ కింద బనానా షీరా చాక్లెట్ బాల్స్‌ను కూడా ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అదెలాగో చదివేయండి మరి..**



## కీమా ఇడ్లీ

**కావాల్సిన పదార్థాలు:**

కీమా– పావు కప్పు (ఉప్పు, కారం, పసుపు, మసాలా దట్టించి కుకర్‌లో విజిల్స్ వేయించుకోవాలి),
ఇడ్లీ పిండి– ఐదు లేదా ఆరు కప్పులు (ముందుగానే మినపప్పు నానబెట్టుకుని, మిక్సీ పట్టుకుని బియ్యప్పిండి కలిపి సిద్ధం చేసుకోవాలి)
పచ్చి బఠాణి– 4 టేబుల్ స్పూన్లు (నానబెట్టి ఉడికించాలి)
క్యారెట్ తురుము– 2 టేబుల్ స్పూన్లు
ఆవాలు– పావు టీ స్పూన్
పచ్చిమిర్చి ముక్కలు– అర టీస్పూన్ (చిన్నగా)
కరివేపాకు– కొద్దిగా
నూనె– రెండు టీ స్పూన్లు, ఉప్పు– తగినంత

**తయారీ విధానం**

ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని, కళాయిలో నూనె పోసుకుని, వేడి కాగానే.. కరివేపాకు, పచ్చిమిర్చి ముక్కలు, ఆవాలు, క్యారెట్ తురుము, పచ్చి బఠాణీ.. ఇవన్నీ ఒకదాని తరువాత ఒకటి వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. అందులో కీమా మిశ్రమాన్ని కూడా వేసి, ఒక నిమిషం పాటు వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అనంతరం ఇడ్లీ పాత్రకు నూనె రాసి, వాటిలో కొద్ది కొద్దిగా ఇడ్లీపిండి వేసుకుని.. మధ్యలో రెండు లేదా మూడు టీ స్పూన్ల కీమా కర్రీ పెట్టుకోవాలి. ఆపైన నిండుగా ఇడ్లీ పిండి వేసుకుని ఆవిరిపై ఉడికించుకోవాలి.

## బనానా షీరా చాక్లెట్ బాల్స్

**కావాల్సిన పదార్థాలు:**

**రవ్వ:** ఒక కప్పు (దోరగా వేయించుకోవాలి)
**అరటి గుజ్జు–** ఒక కప్పు
**ఏలకుల పొడి:** కొద్దిగా
**నెయ్యి:** పావు కప్పు
**పంచదార:** ఒక కప్పు (అభిరుచిని బట్టి మరికొంత పెంచుకోవచ్చు)
**పాలు:** రెండున్నర కప్పులు
**డ్రై ఫ్రూట్స్:** రెండు టేబుల్ స్పూన్లు
**చాక్లెట్ చిప్స్:** అర కప్పు
**కొబ్బరి నూనె:** కొద్దిగా



**తయారీ విధానం:**

ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని బౌల్‌లో పాలు పోసుకుని వేడి చేసుకోవాలి. అందులో ఏలకుల పొడి, పంచదార ఒకదాని తరువాత మరొకటి పోసుకుని గరిటెతో తిప్పుతూనే ఉండాలి. కొంతసేపటి తరువాత డ్రై ఫ్రూట్స్, బనానా గుజ్జు వేసుకుని కలుపుతూ ఉండాలి. రవ్వ కూడా వేసుకుని దగ్గర పడేదాకా గరిటెతో తిప్పుతూ ఉండాలి. చివరిగా మిగిలిన నెయ్యి కూడా వేసుకుని బాగా దగ్గర పడేదాకా కలిపి, స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కొద్దిసేపు చల్లారనిచ్చి, చిన్న చిన్న బాల్స్‌లా చేసుకుని పెట్టుకోవాలి. అనంతరం చాక్లెట్ చిప్స్, కొబ్బరి నూనె ఒక బౌల్‌లో వేసుకుని ఓవెన్‌లో కొన్ని సెకన్ల పాటు మెల్ట్ చేసుకోవాలి. ఆ మిశ్రమంలో ఒక్కో బాల్ వేసుకుని, అటు ఇటు తిప్పి.. నెమ్మదిగా ఆ బాల్స్‌ను ఒక ట్రేలో పెట్టుకుని ఆరనివ్వాలి. అనంతరం నచ్చిన విధంగా గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి.

www.telugupatrika.net



# బాబా నీ రూపం అద్భుతం





అందరి అంతరాల్లో సర్వాంతర్యామిగా కొలువై ఉండే
బాబా లేనిచోట ఈ లోకంలో ఎక్కడుంది?
సరిగ్గా మధ్యాహ్న వేళకు షిర్డీ వీధుల్లో
ఇంటింటికి ఏదో రూపంలో భిక్షకు వెళ్తారు...
ఉదయం, సాయంత్రం వేళల్లో సేవకుడి రూపంలో
లెండీ వనంలోని మొక్కలకు నీళ్లు పోస్తారు.
ఎవరైనా భక్తుడు బాధతో అర్థిస్తే ఆర్తిగా అక్కున చేర్చుకుని స్వాంతన కలిగిస్తారు.
ఎవరైనా సహాయం కోరితే పరుగున వెళ్లి చేయూతనిస్తారు.
అలసిసొలసిన భక్తులకు అపన్నహస్తం అందించి సేద దీరుస్తారు.
ఒకటా, రెండా.. ఒకే సమయంలో వేనవేల రూపాల్లో
భక్తజన బాంధవుడై పిలిస్తే పలుకుతారు.
భక్తులంతా ఆయన బంధుగణమే.. జగమంతా ఆయన స్వస్వర్ఘ్నలీళ..
పరేశ్వర స్వరూపమై అవతరించి ఈ నేలను పావనమొనర్చిన
బాబా గురించి చెప్పడానికి అక్షరాలేం సరిపోతాయి?
ఆయన అవతార ప్రాశస్త్యాన్ని దర్శించడానికి వేయి కనులైనా చాలవు కదా!
అయినా.. ఒక చిన్న ప్రయత్నం చేసింది 'సాయివిద్య ఫౌండేషన్'.
శ్రీసాయి సచ్చరిత్రలోని అద్భుత ఘట్టాలకు అద్దం పట్టే
బాబా చిత్రాలను ఏర్చికూర్చి అద్భుతమైన ఆల్బమ్‌ను రూపొందించింది.
వీటిని చూడటంతోనే సచ్చరిత్రలోని సన్నివేశాలు కళ్లకు కడతాయి.
బాబా చిన్ముద్ర రూపం చిరకాలం మదిలో పదిలంగా ఉండిపోతుంది.
అంతర్జాతీయ నాణ్యత ముద్ర ప్రమాణాలతో బాబా ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న
ఈ ఆల్బమ్‌ను సొంతం చేసుకోవడం అంటే.. బాబాను మీ వాడిని చేసుకోవడమే



It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges

## SHIRDI SAI LIFE SIZED ALBUM




**వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి**

TELUGU PATRIKA
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

VIDYA GRAPHICS. INC
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

www.telugupatrika.net



# నమో నారాయణాయః

It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges





ఈ కలియుగంలో భక్తులపాలిట కొంగు బంగారమై
వారు కోరిందే తడువుగా వారి కోర్కెలు తీర్చే
కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి
'వేం' అనగా సమస్త పాపాలను,
'కట' దహించునది అని అర్థం.
స్వామివారి నామం ఒక్కసారి స్మరిస్తే చాలు చేసిన పాపాలన్నీ
పటాపంచలవుతాయి.
ఆయన్ని కనులారా దర్శించుకున్న చాలు ముక్తి మార్గం లభిస్తుంది.
సాలగ్రామ శిలామూర్తిగా స్వయం వ్యక్తుడై సాక్షాత్కరించి,
దివ్య మంగళ విగ్రహ సౌందర్యంతో భక్తులకు దర్శనమిస్తూ
అఖిలాండకోటి బ్రహ్మాండాలను చల్లగా కాపాడే స్వామి
తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన వెంకటేశ్వరుడు.
అంతర్జాతీయ నాణ్యత ముద్రణ ప్రమాణాలతో
వేంకటేశ్వరుని ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న ఈ అల్బమ్‌ను
సొంతం చేసుకోవడం అంటే.. వేంకటేశ్వరుని మీ వాడిని చేసుకోవడమే.

## BALAJI LIFE SIZED ALBUM

LIMITED EDITION




TELUGU PATRIKA
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

VIDYA GRAPHICS. INC
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

**వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి**

నీతి వాక్యామృతం

# ఇంద్రియాలను, మనసునూ అదుపులో ఉంచుకోవడమే తపస్సు

**భాగీరథీ శ్రీపార్వతీవత్ భావానామన్యదేవ ప్రసిద్ధే కారణమ్, న పునస్త్యాగ: యతో న ఖలు గృ(గ్ర)హీతారో వ్యాపిన: సనాతనశ్చ**
గంగకు, లక్ష్మికి, పార్వతికి లేదా శ్రీపర్వతానికి వలే పదార్థాల ప్రసిద్ధికి కారణం వేరే ఏదో ఉంటుంది. త్యాగం మాత్రం కాదు. ఎందుచేతననగా, గ్రహించే వాళ్లు అంతటా ఉండరు. ఎప్పుడూ ఉండరు (భావం అస్పష్టంగా ఉంది. త్యాగం వల్ల ప్రసిద్ధి లభిస్తే లభించవచ్చును కానీ ప్రసిద్ధికి అదొక్కటే హేతువు కాదు. ఎందుచేతననగా, ఇద్దామని అనుకున్నా తీసుకునే వాళ్లు ఉండాలి. ఎప్పుడో లభించినా, ఎల్లప్పుడూ లభించాలి అని భావం అయి ఉంటుంది).

**న ఖలు కస్యాపి మా భూదర్థ:**






**యత్రానం విభాగ: శరణా గతానామ్**
శరణాగతులకు పంచి ఇవ్వని ధనం ఎవ్వరికీ లేకుండు గాక.

**అర్థిష్టు సంవిభాగ: స్వయముపభోగశ్చార్థస్య హి ద్వే ఫలే.**
యాచకులకు ఇవ్వడం, తాను అనుభవించడమూ అనేవి రెండూ ధనం ఉన్నందుకు ప్రయోజనాలు.

**నాస్త్యౌచిత్యమేకా న్తలుబ్ధస్య**
పరమ లోభికి ఔచిత్యమనేది ఉండదు.

**వచనాభ్యామన్యస్య హి సన్తోషోత్పాదనమ్ ఔచిత్యమ్**
ఏదైనా ఇచ్చి, మంచి మాటలు మాట్లాడి, ఇతరులకు సంతోషం కలిగించడమే ఔచిత్యం తప్ప మరేదీ కాదు.

**న ఖలు లుబ్ధ: య్ సత్సు వినియోగాదాత్మనా సహ జన్మాన్త రేషు నయత్యర్థమ్**
తన ధనాన్ని సత్పురుషుల కోసం వినియోగించి, దాన్ని జన్మాంతరాలకు కూడా తనతో తీసుకునిపోయే వాడు నిజమైన లుబ్ధుడు.

**అదాతు: ప్రియాలాప: అన్యస్య లాభస్యాన్తరాయ:**
దానం చెయ్యని వాడు పలికే తియ్యని మాటలు మరి ఎవరి నుండైనా సంపాదించుకోవడానికి అంతరాయం.

**సదైవ దు:స్థితానాం కో బన్ధు:?**
ఎల్లప్పుడూ కష్టాలలో ఉండే వారిని ఎవరు మాత్రం ఆదుకోగలరు?

**నిత్యమర్థయమానాత్ కో నామ నో ద్విజతే?**
ఎప్పుడూ ఏదో ఒకటి అడుగుతుండే వాడిని చూసి ఎవరు మాత్రం విసుగు చెందకుండా ఉంటారు?

**ఇన్ద్రియమనసోర్ని యమానుష్ఠానం తప:**
ఇంద్రియాలను, మనసునూ అదుపులో ఉంచుకోవడమే తపస్సు. లేదా ఇంద్రియాలు, మనసు నియమాన్ని అనుష్ఠించడమే తపస్సు.

**విహితాచరణం నిషిద్ధ పరివర్జనం చ నియమ:**
విధించబడిన కర్తవ్యాలు చేయడం, నిషేధింపబడిన వాటిని చేయకుండా ఉండటం- ఇదే నియమం.

**విధినిషేధా□హ్యైతిహ్యాయత్తా□**
ఇది చెయ్యాలి, ఇది చేయకూడదనేది సంప్రదాయసిద్ధంగా వచ్చే వినికిడి మీద ఆధారపడి ఉంటుంది.

దానప్రియ

## అమ్మకు జేజేలు

**మే 8, ఆదివారం, 2022**
**మాతృ దినోత్సవం**

### 'అమ్మా' అనని నోరు..



అమ్మా అని పిలవని నోరు 'కుమ్మరి మనుద్రవ్వినట్టి గుంట'లాంటిదేనని బద్దెన అన్నాడు. అమ్మా అని పిలిపించుకోవడమే గొప్ప భాగ్యమని గృహిణులంతా భావిస్తారు. తెలుగు నాట అమ్మ మీద వచ్చినన్ని జాతీయాలు ఇంకెవరి మీదా రాలేదు. 'అడగనిదే అమ్మైనా పెట్టదు', 'అమ్మ పెట్టే నాలుగూ పెడితే కానీ కుదరదు', 'అమ్మంటే మెరిసే మేఘం', 'పెదవే పలికిన మాటల్లోనే తీయని మాటే అమ్మ', 'ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం'... ఇలాంటివన్నీ తల్లీబిడ్డల అనుబంధానికి ప్రతీకలు. పురాణాలు, కావ్యాలు, ప్రబంధాలు, శతకాలు.. ఇవన్నీ అయ్యాక ఇరవయ్యో శతాబ్ది ప్రారంభంలో వచ్చిన భావ కవిత్వమూ అమ్మప్రేమలో తడిసి ముద్దయింది. భావ కవిత్వాన్ని నవ్య కవితా లక్షణాలతో రాసిన రాయప్రోలు వారు ప్రతీ పురుషుడినీ తీర్చిదిద్దేది తల్లే అని భావిస్తూ కవితలల్లారు. అమ్మను దేవతగా, మమతానురాగాల కొమ్మగా వర్ణించిన తీరు ఆయన పంక్తులలో కనిపిస్తుంది. కష్టపడి పెంచిన తల్లిని గురించి కొడుకులు పట్టించుకోవడం లేదనే తపనను జాషువా ఒలికిస్తే, అబ్బూరి రామకృష్ణారావు తల్లి కష్టాన్ని గుర్తించేదెవరు? అని ప్రశ్నించారు. పాడేటి జాన్సన్ 88 పద్యాలతో మాతృమూర్తి నిర్యాణాన్ని గురించి రాశారు. అమ్మను పూడ్చినా అమ్మ ప్రేమను పూడ్చలేమని ఆయన అంటారు. ఇంకా ఎందరెందరో ఆధునికులు అమ్మను వేనోళ్ల అక్షరాల్లో అజరామరం చేశారు.

www.telugupatrika.net



పదునైన కత్తికంటే.. ఒక చెడ్డమాట ఎక్కువగా గాయపరుస్తుంది.

కవర్ స్టోరీ

# అదిగో.. అల్లదిగో యాదాద్రి క్షేత్రం





**‘గుట్టకు వెళ్తే పుణ్యం వస్తుంది.. యాదాద్రి నృసింహుడిని దర్శించుకుంటే మనసు కుదుటపడుతుంది’.. ఇది తెలుగునాట నానుడి.**

**అవును. ఇప్పుడు గుట్టకు వెళ్తే ఆధ్యాత్మికానుభూతితో పాటు ఆహ్లాద భావనా కలుగుతుంది. అటు ఆధునిక సాంకేతికత.. ఇటు పురాతన సంప్రదాయం కలగలిసి దేశ చరిత్రలోనే సాటిలేని మేటి ఆలయంగా యాదాద్రి రూపుదిద్దుకుంది. మార్చి 28వ తేదీ 11.55 గంటలకు యాదగిరిగుట్ట దివ్యధామం మహాకుంభ సంప్రోక్షణతో భక్తుల దర్శనానికి సిద్ధమైంది.**

**కళ్లుతిప్పుకోనివ్వని శిల్పకళా సౌందర్యం.. ఎటుచూసినా ప్రకృతి రమణీయత.. సువిశాల ప్రాంగణాలు.. మదిలో ఆధ్యాత్మిక భావనలు కలిగించే దివ్య రాజగోపురాలు.. యాదగిరీశుని దర్శన భాగ్యమే భాగ్యం. అక్కడ అడుగుపెడితే ఆధ్యాత్మికానుభూతి.. తరచి చూస్తే ఆహ్లాదానుభూతి.. ఆరేళ్ల తరువాత స్వామి దర్శనానికి తలుపులు తెరుచుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ దివ్యక్షేత్ర పునర్నిర్మాణ వైభవానికి వెన్నెముకగా నిలిచింది. మరింకెందుకు ఆలస్యం.. ఆ దేవదేవుడి వైభవాన్ని అక్షరాలా ఆస్వాదిద్దాం. మే 15, 2022 నృసింహ జయంతి సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ క్షేత్రంపై ప్రత్యేక కథనం..**

శ్రీ మహావిష్ణువు ప్రహ్లాదుడిని కాపాడ్డానికి స్తంభోద్భవుడిగా అవతరిస్తే.. మరో భక్తుడి కోరిక మేరకు యాదగిరి కొండపైన స్వయంభువుగా వెలిశాడు. ఇక్కడి స్వామి ఐదు అవతారాలలో పంచ నారసింహునిగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారమై విలసిల్లుతున్న యాదగిరి నృసింహుని స్థల పురాణం ఎంతో విశేషమైనది.

యాదగిరిగుట్ట దివ్యక్షేత్రం పంచనారసింహ క్షేత్రంగా ప్రసిద్ధి. ఈ క్షేత్రానికి సంబంధించి అనేక పురాణాల్లో వివిధ ఐతిహ్యాలు ఉన్నాయి. రామాయణంలో పేర్కొన్న ప్రకారం.. మహాజ్ఞాని విబాంధకుడి కుమారుడు రుష్యశృంగుడు. ఈయన భార్య శాంతాదేవి. సాక్షాత్తూ రామచంద్రుడి సోదరి. శాంతాదేవి, రుష్యశృంగుడిల కుమారుడు యాదరుషి. చిన్నప్పటి నుంచీ ఆయన విష్ణుభక్తుడు. నృసింహ ఉపాసకుడు. దశావతారాల్లో నాలుగోదైన నారసింహావతారంలో శ్రీహరిని దర్శించుకోవాలనేది యాదరుషి బలమైన కోరిక. ఒకసారి స్వామి సాక్షాత్కారం పొందడానికి దట్టమైన అడవుల్లో తిరుగుతూ కొండజాతి వారికి చిక్కాడు. వాళ్లు యాదరుషిని క్షుద్రదేవతలకు బలి ఇవ్వబోయారు. అప్పుడు హనుమంతుడు ప్రత్యక్షమై యాదరుషిని రక్షించి, కీకారణ్యంలో సింహాకార గుట్టలు ఉన్నాయని, అక్కడికి వెళ్లి సాధన చేస్తే స్వామి సాక్షాత్కరిస్తాడని చెబుతాడు. యాదరుషి దీర్ఘకాల తపస్సు ఫలించి.. నృసింహ స్వామి ప్రత్యక్షమయ్యాడు. అయితే,

www.telugupatrika.net

ఉగ్ర నరసింహ రూపాన్ని చూడలేక యాదరుషి కళ్లు మూసుకున్నాడు. ఆ తరువాత ఆయన కోరిక మేరకు స్వామి శాంత స్వరూపంలో శ్రీలక్ష్మీ సమేత నరసింహుడిగా ప్రత్యక్షమయ్యాడు. అనంతరం యాదరుషి స్వామిని వేర్వేరు రూపాల్లో చూడాలని ఉందని వరం కోరుకున్నాడు. దాంతో జ్వాలా, గండభేరుండ, యోగానంద,



ఉగ్రనరసింహచ, శ్రీలక్ష్మీనృసింహ స్వామిగా ప్రత్యక్షమయ్యాడు శ్రీమహా విష్ణువు. తనను కటాక్షించిన గుహలోనే, సామాన్య భక్తులకూ దర్శనమివ్వాలని స్వామిని వేడుకున్నాడు యాదరుషి. విష్ణువు కాదనలేక, ఆ ఐదు రూపాల్లోనే అక్కడ వెలిశాడు. ఇదీ యాదగిరిగుట్ట నృసింహ క్షేత్రం స్థలపురాణం.

### పంచనారసింహావతారాలు

యాదాద్రి ఆలయంలోని కొండ గుహలో ఉన్న రెండు శిలలపైన యోగానంద నరసింహుడు, శ్రీలక్ష్మీనృసింహుడు విగ్రహ రూపంలో కనిపిస్తుంటారు. ఈ రెండు శిలాఫలకాల మధ్య సన్నని రేఖలా సర్పాకృతిలో జ్వాలా నరసింహస్వామి దర్శనమిస్తాడు. క్షేత్ర పాలకుడైన ఆంజనేయస్వామి ఆలయానికి తూర్పు వైపున కొండ బిలంలో గండభేరుండ నరసింహస్వామి కొలువై ఉంటాడు. ఇక, ఉగ్రనరసింహమూర్తిది అభౌతిక రూపం. కొండ చుట్టూ తేజోవలయమై ఉగ్రనృసింహుడు ఉంటాడనేది భక్తుల నమ్మకం. అందుకే యాదగిరి కొండనే ఉగ్రనారసింహస్వామి ఐదవ రూపంగా కొలుస్తారు. యాదరుషి పేరుతో యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్ర వైభవం, నారసింహ మహాత్మ్యం విని ఎందరో మహారాజులూ, చక్రవర్తులూ ఆ దేవదేవుడి పాదాలకు ప్రణమిల్లారు. క్రీస్తు శకం పన్నెండవ శతాబ్దంలోనే పశ్చిమ చాళుక్య రాజు త్రిభువన మల్లుడు నారసింహస్వామిని దర్శించుకున్నాడని భువనగిరి కోటలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. అనంతరం కాకతీయ గణపతి దేవుడు, శ్రీకృష్ణదేవరాయలు స్వామిని ప్రసన్నం చేసుకున్నారు. భక్తులు ఒంటరిగా వెళ్లడానికి భయపడేలా ఉండే కొండ దారిని మార్చుతూ నిజాం రాజులు కొండ మీదకి బాట వేశారట.

## పంచతల రాజగోపురాలు

గోపురం.. దేవదేవుడి దర్శనభాగ్యం కంటే ముందే ఆలయానికి అల్లంత దూరం నుంచే ఆధ్యాత్మిక పరవశాన్ని కలిగిస్తుంది. యాదగిరిగుట్టలో ఈ దృశ్యం మరింత రమణీయంగా ఉంటుంది. గుహల వెలసిన స్వామికి నిర్మించిన రాజగోపురాలు అద్భుత శిల్పకళా సంపదతో ఆనందభాగ్యాన్ని కలిగిస్తాయి. మొత్తం ఈ ఆరు రాజగోపురాల్లోని అంతస్తుల మధ్యన కిటికీల్లాంటి నిర్మాణాలు ఉంటాయి. వీటి వల్ల గాలి ఎంత వేగంగా వీచినా గోపురాలకు ఎలాంటి నష్టం ఉండదు.

యాదగిరిగుట్ట క్షేత్రంలో ఆరు రాజగోపురాలు ఆలయంలోని రెండు ప్రాకారాల్లో కొలువుదీరాయి. దేవాలయ గోపురాల్లో మొత్తం 16 రకాలున్నాయి. యాదాద్రిలో మాత్రం మూడు రకాల గోపురాల్ని నిర్మించారు. అవి- త్రితల, పంచతల, సప్తతల రాజగోపురాలు.

గర్భగుడి వెలుపల మొదటి ప్రాకారంలో, ఈశాన్య దిక్కున, పడమర వైపున రెండు గోపురాలు ఉన్నాయి.

రెండో ప్రాకారంలో- తూర్పు, పడమర, దక్షిణ, ఉత్తర దిశల్లో నాలుగు రాజగోపురాలు కనువిందు చేస్తాయి.

### ఐదంతస్తుల్లో పంచతల గోపురాలు

యాదాద్రి క్షేత్రంలోని ఆరు రాజగోపురాల్లో నాలుగు పంచతల గోపురాలు. వీటిలో మూడు రెండో ప్రాకారంలో ఉన్నాయి. మరొకటి మొదటి ప్రాకారంలో ఉంది. ఇవన్నీ 55 అడుగుల ఎత్తుతో ఐదు అంతస్తుల్లో ఉన్నాయి.

తొలి రాజగోపురం- ఆలయ రెండో ప్రాకారంలో తూర్పున ఉండే 'ఇంద్ర గోపురం'. స్వామి దర్శనానికి వచ్చే భక్తులు ఈ గోపురం నుంచే లోనికి ప్రవేశిస్తారు. దీనికి ఇరువైపులా ఐదు అడుగుల ఎత్తున రెండు ఏనుగల ప్రతిమలూ, ద్వారపాలకులుగా జయవిజయుల విగ్రహాలు ఉన్నాయి. రెండో రాజగోపురం ఉత్తర దిక్కున ఉంది. ఈ రాజగోపురం ద్వారానికి ఇరువైపులా నాలుగు అడుగుల ఎత్తున రెండు సింహాల ప్రతిమలు ప్రతిష్ఠించారు. గతంలో ఉత్తర ద్వారం లేకపోవడంతో ముక్కోటి ఏకాదశి పర్వదినాన తూర్పు ద్వారాన్నే ఉత్తర ద్వార దర్శనానికి ఉపయోగించారు. ప్రస్తుతం ముక్కోటి దర్శన భాగాన్ని ఉత్తరం నుంచే చేసుకునే వీలు కలిగింది. దేవాలయం దక్షిణ దిక్కున రెండో ప్రాకారంలో ఉండే మూడో పంచతల గోపురం పేరు- యమ రాజగోపురం. ఆలయ మొదటి ప్రాకారంలో పశ్చిమ దిక్కున ఉన్న గోపురం పేరు- 'వరుణ గోపురం'. దీనికి ఇరువైపులా జయవిజయులు ఉంటారు.



www.telugupatrika.net



ఆశయ సాధనలో వెయ్యిసార్లు విఫలమైనా.. ప్రయత్నం విరమించరాదు.




వంద సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు చెందిన మోతీలాల్ పిత్తి, పన్నాలాల్ పిత్తి అనే దాతలు భక్తుల సౌకర్యార్థం ఆలయాన్ని పునరుద్ధరించారట. 1959లో పెద్ద జీయర్ స్వామి సూచనల మేరకు లక్ష్మీదేవి మందిరం, తూర్పు రాజగోపురాలను నిర్మించారు.

## నేత్రపర్వం.. కృష్ణ శిలా సౌందర్యం

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర నిర్మాణం ప్రస్తుతం ఆధునికత - సంప్రదాయం కలగలిసిన రూపును సంతరించుకుంది. క్షేత్ర నిర్మాణంలో కృష్ణ శిలా సౌందర్యం కట్టిపడేస్తుంది. ప్రాకారాలు, గోపురాలు, తోరణాలు, కుడ్య చిత్రాలు.. అన్నింటా నల్లరాతి సోయగాలే. ఆలయం మొత్తం కళ్లు తిప్పుకోనివ్వని అద్భుతాలే. ఎటుచూసినా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా యాదాద్రి దివ్య క్షేత్రం కాంతులీనుతోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూనే సంప్రదాయాలను, ఆగమ శాస్త్ర నియమాలను అనుసరిస్తూ రూపుదిద్దుకున్న యాదాద్రి ఆలయనిర్మాణ అద్వితీయం.

## సకల శైలుల సమాగమం..

యాదగిరిగుట్ట ఆలయాన్ని, దాని నిర్మాణ శైలిని దేశంలోని మరే ఆలయంతోనూ పోల్చి చూడలేం. ముఖ మండపాలూ, ఆళ్వార్ల విగ్రహాలు కాకతీయ శైలిలో కనిపిస్తాయి. ముఖ్యంగా ఆళ్వార్ల విగ్రహాలను తీర్చిదిద్దిన స్తంభాలను కాకతీయ కళా వైభవం ఉట్టిపడేలా నల్లరాయితోనే చెక్కారు. విమానం ద్రావిడ శిల్పకళా వైచిత్రతో ఉంటుంది. అష్టభుజి మండపం పల్లవ నిర్మాణరీతిని కళ్లకు కడుతుంది. ఆలయంలో యాభై ఎనిమిది యాళీ పిల్లర్ల



(సింహం బొమ్మలతో కూడిన స్తంభాలు)ను ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారానికి దక్షిణ దిశలో రాతి గోడపై వెండి పలకలతో ప్రహ్లాద చరిత్రనూ, లోపలి వైపు ప్రాకారంలో యాళీ నిర్మాణాలనూ శిల్పులు అద్భుతంగా చెక్కారు. ఏనుగులు పల్లవ శిల్పకళారీతులనూ, స్తంభాలు కాకతీయ - చాళుక్య శైలులనూ, ఉప పీఠాలు హొయసాల శిల్పరీతులనూ ప్రతిబింబిస్తాయి.

## నృసింహుని విశేష పూజలివే

యాదాద్రిలో నృసింహస్వామికి నిత్యం చేసే అర్చనలు, ఇతర పూజలు, ఏడాదికి ఒకసారి నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఒకెత్తయితే, అదనంగా నిర్వహించే కార్యక్రమాలు మరో ఎత్తు.

◈ ప్రధానంగా స్వామి జన్మతిథిని పురస్కరించుకుని ఏటా వైశాఖ శుద్ధ ద్వాదశి నుంచి చతుర్దశి (వైశాఖ శుద్ధ చతుర్దశి, నృసింహ జయంతి, మే 15, ఆదివారం, 2022) వరకు నృసింహ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తారు. ఆ సమయంలో రామాయణ, మహాభారత, భగవద్గీత, క్షేత్ర మహత్య పారాయణలతో యాదాద్రి మార్మోగుతుంది.

◈ ప్రతి నెలా స్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున అష్టోత్తర శతఘటాభిషేకాన్ని ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహిస్తారు. తెల్లవారుజామున ప్రారంభమయ్యే ఈ క్రతువులో ఆలయ పూజారులు 108 ఘటాలతో స్వామికి అభిషేకాన్ని నిర్వహిస్తారు.

◈ శ్రావణ మాసంలో తిరుమల శ్రీవారికి పవిత్రోత్సవాలు నిర్వహించినట్టే.. యాదాద్రిలోనూ చేస్తారు. ఆ ఉత్సవాలను శ్రావణ శుద్ధ దశమి నుంచి ద్వాదశి వరకు నిర్వహిస్తారు.

◈ కార్తీక పౌర్ణమి రోజున అన్నకూటోత్సవం పేరుతో స్వామికి మహా నైవేద్యాన్ని నివేదిస్తారు.

◈ శ్రీమహావిష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి మొదలుకుని ఆరు రోజుల పాటు అధ్యయనోత్సవాలను విశేషంగా నిర్వహిస్తారు.

www.telugupatrika.net

ప్రధానాలయానికి అనుబంధంగా పునర్నిర్మిస్తున్న శివాలయం సైతం కృష్ణశిలతోనే సిద్ధమవుతోంది. సాలహారాల్లోని ద్వాదశ జ్యోతిర్లింగాలూ, అష్టాదశ శక్తిపీఠాలూ, శైవ సంబంధ విగ్రహాలకు కూడా కృష్ణశిలనే వాడారు.

## వెయ్యేళ్ల మన్నిక.. కృష్ణశిల ప్రత్యేకత

యాదగిరిగుట్ట ఆలయ నిర్మాణానికి అవసరమైన కృష్ణశిల కోసం దేశవ్యాప్తంగా అన్వేషించారు. చివరకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా గురిజేపల్లిలోనూ, గుంటూరు జిల్లా కమ్మవారిపాలెంలోనూ ఆలయ



నిర్మాణానికి అవసరమైన, అనుకూలమైన కృష్ణశిల ఉన్నట్టు గుర్తించారు. రెండు జిల్లాల్లో ఉన్న ఈ గ్రామాల మధ్య ఉన్న ఇరవై కిలోమీటర్ల పరిధిలో కృష్ణశిల రాయి విస్తరించి ఉంది. దీన్ని వాడేముందు వివిధ పరీక్షలు చేసి నాణ్యతను శాస్త్రీయంగా మదింపు చేశారు. అత్యంత కఠినమైన శిల కావడం వల్ల దాదాపు వెయ్యేళ్ల వరకు ఆలయం చెక్కుచెదరదని అంచనా. ఈ రాయి ఏళ్లు గడిచే కొద్దీ మరింత నిగారింపును సంతరించుకుని దృఢమవుతుందట. అంతేకాకుండా వేసవిలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉండటం ఈ శిలకు ఉన్న ప్రత్యేకత. ఇంత విశిష్టమైనది కనుకనే ఈ రాయిని లక్ష్మీనృసింహుడి ఆలయానికి వాడారు. యాదాద్రి ఆలయ నిర్మాణంలో మొత్తం 2.5 లక్షల టన్నుల కృష్ణశిలను వినియోగించారు.

www.telugupatrika.net

# యాదగిరీశుని బ్రహ్మోత్సవం.. లోకమంతా వైభవం

యాదాద్రి దివ్యక్షేత్రంలో ఏటా ఫాల్గుణ శుద్ధ విదియ నుంచి ద్వాదశి వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. సాక్షాత్తూ బ్రహ్మదేవుడే సృష్టికార్యాన్ని ఆరంభించే ముందు ఆ ఉగ్రనరసింహుడిని ఆరాధించి, ఈ బ్రహ్మోత్సవ సంప్రదాయానికి శ్రీకారం చుట్టాడని అంటారు. ఈ బ్రహ్మోత్సవాల ప్రత్యేకత ఏమిటంటే..

వేల ఏళ్ల చరిత్ర ఉన్న యాదగిరిగుట్టలో పూర్వం ఉత్సవాలను భక్తులే మూడ్రోజుల పాటు నిర్వహించే వారు. అందుకే వాటిని భక్తోత్సవాలనే వారు. 110 ఏళ్ల క్రితం ఈ బ్రహ్మోత్సవ సంప్రదాయం మొదలైంది. ఇవి అప్పట్లో మార్గశిర మాసంలో ఐదు రోజుల పాటు జరిగేవట. అయితే, మార్గశిరంలో బ్రహ్మోత్సవాల నిర్వహణ అశాస్త్రీయని భావించి, 1964 నుంచి ఫాల్గుణ మాసంలో 11 రోజుల పాటు నిర్వహించే సంప్రదాయం ఏర్పడింది. 1975 నుంచి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయంలో కొలువైన స్వామికి నిత్యపూజలు సర్వసాధారణమే అయినపుడు ఏడాదికోసారి బ్రహ్మోత్సవాలు ఎందుకనే సందేహం వస్తుంది. దీనికి ఓ నేపథ్యం ఉంది. భగవంతుడి దృష్టిలో అందరూ ఒక్కటే. కానీ, ఆగమశాస్త్ర పద్ధతుల్లో చేపట్టిన ఆలయాల్లో అప్పట్లో మూలవిరాట్ల సందర్శనకు అట్టడుగు వర్గాల వారిని అనుమతించే వారు కాదు. కానీ, దేవుడిని భక్తులకు దూరం చేయడంపై కొందరు అభ్యంతరాలు లేవనెత్తడంతో ఏటా బ్రహ్మోత్సవాల నిర్వహణ ఆరంభమైంది. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న వారికి మూలవిరాట్టును దర్శించిన పుణ్యమే లభిస్తుందని ప్రతీతి. . అలా మొదలుపెట్టిన ఉత్సవాల్ని ఐదు రోజులు నిర్వహించే వాటిని క్షేత్రాలనీ, 11 రోజుల పాటు నిర్వహిస్తే మహా క్షేత్రాలనీ అంటారు. యాదగిరిగుట్ట దివ్యక్షేత్రం కావడంతో 11రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవ వేళ యాదాద్రి ముక్కోటి దేవతల విడిదిగా మారుతుందట. సకల దేవతల్నీ శాస్త్రోక్తంగా ఆహ్వానించి, వేదోక్తంగా పూజలు చేస్తారు. వేదపండితుల చతుర్వేద పారాయణలూ, అర్చకుల మంత్రోచ్ఛారణ, రుత్విక్కుల ప్రబంధ పారాయణాలతో యాదాద్రి వెలిగిపోతుంటుంది.

పూర్వం యాదగిరిగుట్ట చుట్టుపక్కల ప్రాంతాలకు గుట్ట మీద నుంచి వేదమంత్ర ఘోషలు వినిపించేవట. ఆ పద్మనాభుడి కల్యాణాన్ని కనులారా చూడ్డానికి బ్రహ్మాది దేవతలు, పార్వతి పరమేశ్వరులు దిగి వస్తారట. భక్తి పారవశ్యంతో చూస్తే- మహర్షులు చతుర్వేద పారాయణం చేస్తుంటే హనుమ, గరుడ, విష్వక్సేనాదులు మైమరిచి నాట్యాలు చేస్తున్నట్టే అనిపిస్తుంది వేదాద్రి. అందుకే బ్రహ్మోత్సవ వేళ యాదగిరి.. వేదగిరి అనే నామాన్ని సార్థకం చేసుకుంటుంది. ఆ సమయంలో క్షేత్ర మహత్యం రెట్టింపు అవుతుందనీ, భక్తసులభుడైన స్వామి కరుణా కటాక్షాన్ని కురిపిస్తాడని విశ్వసిస్తారు. పాంచరాత్ర ఆగమ పద్ధతిలో ఏటా జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో ఏ రోజు ప్రత్యేకత ఆ రోజుదే. విష్వక్సేనుడి పూజతో మొదలయ్యే ఉత్సవాలు అష్టోత్తర శత ఘటాభిషేకంతో ముగుస్తాయి. ఉత్సవ వేళ.. ఆశ్రిత రక్షకుడు అధిరోహించే ప్రతి వాహనానికీ ఓ ప్రత్యేకత ఉంటుంది. అలాగే, నృసింహుడు ముస్తాబు చేసుకునే ఒక్కో అలంకారం వెనుకా ఒక పౌరాణిక ప్రశస్తి ఉంటుంది.





## సిమెంటుకు చోటేలేదు..

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణంలో ఎక్కడా సిమెంట్ వాడలేదు. ప్రాచీన ఆలయ నిర్మాణాల్లో మాదిరిగా గానుగ (డంగు) సున్నం, కరక్కాయ, బెల్లం మిశ్రమాన్ని ఉపయోగించారు. దీనివల్ల ఆలయం ఎక్కువ కాలం పటిష్టంగా ఉండటంతో పాటు భూకంపాల వంటి వాటినీ తట్టుకోగలుగుతుంది. అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వివిధ పరీక్షలను నిర్వహించిన అనంతరం ఈ మిశ్రమాన్ని వాడారు. పెద్ద పెద్ద జాయింట్ల వద్ద సీసాన్ని (లెడ్) కూడా వాడారు. దీనివల్ల జాయింట్ల జీవితకాలం గణనీయంగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. శ్రేష్ఠమైన నల్లరాయితో తీర్చిదిద్దిన యాదాద్రి ఆలయ శిల్పకళా వైభవం చూపరులకు నేత్రపర్వం చేస్తుందనడంలో సందేహం లేదు.

## అంతా స్వర్ణమయం

రాజులు, రాజ్యాలు అంతరించిపోయిన దాదాపు వెయ్యేళ్ల తరువాత అంతటి శిల్పకళా నైపుణ్యంతో పునర్నిర్మాణానికి నోచుకుంది యాదాద్రి క్షేత్రం. ఈ ఆలయంలోని అంతర్భాగాలూ, విమానం (గోపురం) బంగారు వర్ణానిన అద్దుకుని ఆధ్యాత్మిక శోభను వెదజల్లుతున్నాయి. కొండపై కొలువైన నృసింహుడి గర్భగుడి మహాద్వారం, ధ్వజస్తంభం, బలిపీఠం, విమానంపైనున్న శ్రీసుదర్శన చక్రం, రాజగోపురాల మీదనున్న కలశాలకు బంగారు తాపడం కోసం ఆలయానికి చెందిన 16 కేజీల బంగారాన్ని వినియోగించారు. 17 అడుగుల ఎత్తు, పది అడుగుల వెడల్పుతో, టేకు కలపతో నిర్మించిన గర్భగుడి మహా ద్వారానికి పసిడి సొబగులు అద్దారు. గర్భాలయం ఎదుటనున్న ధ్వజస్తంభానికి అవసరమైన కర్రను కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బన ప్రాంత అడవుల నుంచి సేకరించారు. 37 అడుగుల

## ఎటుచూసినా గోపుర కీర్తి.. అటు పుణ్య పుష్కరిణి

### సప్తతల మహా రాజగోపురం

రెండో ప్రాకారంలో పశ్చిమాన ఉన్న సప్తతల రాజగోపురం అత్యంత విశేషమైనది. గర్భాలయ నరసింహుడు పశ్చిమం వైపు చూస్తున్నట్టు ఉంటాడు కాబట్టి పశ్చిమాన ఉన్న మాడవీధికి, మహారాజ గోపరానికి ఎనలేని ప్రాముఖ్యతను నిర్మాణంలోనే చూపారు. 77 అడుగుల ఎత్తులో 7 అంతస్తుల సప్తతల మహారాజ గోపురంగా తీర్చిదిద్దారు. అన్ని గుళ్లలో దైవ దర్శనానికి ఆలయంలోకి ప్రవేశించే తూర్పు రాజగోపురాన్ని అన్నింటి కంటే ఎత్తుగా నిర్మిస్తారు. కానీ, ఇక్కడి శ్రీలక్ష్మీనరసింహుడు పశ్చిమ ముఖంగా ఉండటంతో స్వామికి అభిముఖంగా ఉండే ఈ గోపురం ఉన్నతంగా ఉండాలనే సంప్రదాయాన్ని అనుసరించారు. ఈ రెండో ప్రాకారంలోని మిగిలిన తూర్పు, ఉత్తర, దక్షిణ రాజగోపురాలు 5 అంతస్తుల ఎత్తులో ఉంటాయి.

### త్రితల రాజగోపురం

మొదటి ప్రాకారంలో ఈశాన్య దిశలో త్రితల రాజగోపురం ఉంది. మూడు అంతస్తులతో 33 అడుగుల ఎత్తుండే ఈ గోపుర ద్వారం నుంచే భక్తులు ప్రధాన ఆలయంలోకి ప్రవేశిస్తారు. బహుశిల్పమయమైన ఈ చిరు రాజగోపురం భక్తుల్ని అంతరాలయంలోకి తీసుకువెళ్తుంది.

### విమాన గోపురం

యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఆరు గోపురాలు కాకుండా స్వామి గర్భాలయంపైన ఉండే విమానం 45 అడుగుల ఎత్తులో అష్టభుజ రూపంలో నరసింహుని కిరీటమానమై ఉంటుంది. స్వామి దర్శనం ఇచ్చే ఫలాన్ని ఈ విమాన దర్శనం ఇస్తుందని అంటారు. పుణ్య స్నానాల ఖని.. స్వామి పుష్కరిణి నారసింహుడి దివ్యతేజో కాంతుల్లో ధగద్ధగాయమానమై వెలుగులీనుతున్న యాదాద్రి దివ్యక్షేత్రంలో ప్రతి జలధారా పవిత్ర తీర్థమే. ముఖ్యంగా ఇక్కడి విష్ణు పుష్కరిణిని సాక్షాత్తూ దేవదేవుడి పాదాల నుంచి ఉద్భవించిన గంగ అనీ, అందులో స్నానం చేస్తే ఆరోగ్యం సిద్ధిస్తుందనీ, సకల పాపాలూ తొలగిపోతాయనీ భావిస్తారు భక్తులు. హిరణ్యకశిపుని సంహారం అనంతరం రుషులు, బ్రహ్మాది దేవతలు శ్రీవారి పాదాలను కడిగినపుడు ఏర్పడినదే ఈ పుష్కరిణి అంటారు. బ్రాహ్మీ ముహూర్తంలో మహర్షులు ఈ పుష్కరిణిలో స్నానం చేసి వేదమంత్రాలు జపిస్తూ లక్ష్మీనరసింహుడిని దర్శించుకుంటారనీ, ఆ సమయంలో మృదంగ ధ్వనులు వినిపిస్తాయనీ అంటారు. బ్రహ్మోత్సవ సమయంలో, రాత్రివేళలో తీర్థానికి మధ్యలో అఖండమైన దివ్యజ్యోతి ప్రకాశిస్తుందనీ, అది సావిత్రి – గాయత్రి – అరుణ దేవతల రూపమనీ భావించి ఆరాధిస్తారు. ఈ జ్యోతి ప్రకాశం నుంచి సుదర్శన జ్యోతి వెలుగొంది సమస్త దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కాపాడుతుందని విశ్వసిస్తారు. అయితే, క్షేత్రాభివృద్ధిలో భాగంగా కొండపైన పునరుద్ధరించిన విష్ణు పుష్కరిణిని దైవ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించనున్నారు. భక్తుల పుణ్యస్నానాల కోసం కొండ కింద లక్ష్మీ పుష్కరిణిని నిర్మిస్తున్నారు.

### మనోరథాన్ని తీర్చే రథశాల

స్వామి ఉత్సవాల కోసం టేకుతో రథాన్ని రూపుదిద్దారు. దీనిని భద్రపరిచేందుకు ప్రత్యేక రథశాలను నిర్మించారు. ఇది 33 అడుగుల ఎత్తున ఉంటుంది. దీనికి రెండువైపులా రథ నమూనా చిత్రాలు.. వెనుక శంఖు, చక్ర నామాలను తీర్చిదిద్దారు. షట్టర్‌పై జ్వాలా నరసింహుడి రూపాన్ని చిత్రించారు.

www.telugupatrika.net

ఈ ధ్వజస్తంభానికి 1785 గ్రాముల బంగారం, బలిపీఠానికి 1550 గ్రాముల బంగారంతో తాపడం చేయించారు.

## స్వర్ణ విమానం

యాదాద్రి క్షేత్రంలో మూలవిరాట్టు కొలువై ఉన్న గర్భాలయంపైన కృష్ణశిలతో 45 అడుగుల విమానం (ఏడో గోపురం) నిర్మించారు. ఇంతటి విమానం దక్షిణాదిలో మరే ఆలయంలోనూ లేదనేది స్థపతుల మాట. ఈ విమానంపైన నలుదిశలా మహా విష్ణువు రూపాలను చిత్రించారు. తిరుమల మాదిరిగానే ఈ దివ్య విమానానికి స్వర్ణ తాపడం చేయడానికి భక్తులు, ప్రజల నుంచి విరాళాలు నగదు, బంగారం రూపంలో సేకరించాలని నిర్ణయించారు. ఈ దివ్య విమాన స్వర్ణ తాపడానికి కనీసం 125 కిలోల బంగారం అవసరమని అంచనా.

## పనులన్నీ తమిళనాడులోనే..

యాదాద్రి క్షేత్రంలో తలపెట్టిన బంగారం తాపడం పనులన్నింటినీ తమిళనాడులో చేయించారు. గర్భాలయ ముఖద్వారం, ధ్వజస్తంభం, బలిపీఠం, విమానం కొలతల ఆధారంగా మహాబలిపురంలో రాగి తొడుగులను మొదట తయారు చేయించారు. అనంతరం వాటి పై భాగంగా స్వచ్ఛమైన బంగారాన్ని కరిగించి తాపడం చేయించారు. ఇలా వివిధ కొలతల్లో చేయించిన షీట్లను యాదాద్రికి తీసుకొచ్చి ఆలయంలోని పై భాగాలకు అతికించి స్వర్ణకాంతులను అదిమారు. రాజగోపురాలపైన ఉన్న కలశాలకు బంగారం తాపడం పనులతో పాటు ప్రధానాలయంలోని శయన మండపంలో గల పసిడి ఊయలనూ, స్వామి వారికి ఏటా నిర్వహించే వివిధ ఉత్సవాల్లో భాగంగా వినియోగించేందుకు స్వర్ణ రథాన్ని సైతం చెన్నైలోనే చేయించారు.

ఇంకా బస్సులు నిలిపే ప్రయాణ ప్రాంగణాన్ని సైతం మందిర రూపంలో నిర్మించారు. ఎకరం విస్తీర్ణంలో 16 ప్లాట్‌ఫాంలతో దీన్ని అందుబాటులోకి తెచ్చారు.కొండ కిందనున్న గండి చెరువు సమీపంలోనూ ప్రయాణ ప్రాంగణం పనులు కొనసాగుతున్నాయి. ఇవి పూర్తయ్యే వరకు యాదాద్రిలో ఇప్పుడున్న బస్టాండ్ కేంద్రంగానే బస్సు సర్వీసులు తిరుగుతాయి. తిరుపతి తరహాలో గుట్ట కింద నుంచి పైనున్న బస్‌బే వరకు భక్తుల కోసం ఉచిత దర్శన భాగ్యం కల్పించేందుకు షటిల్ సర్వీసులు తిప్పుతున్నారు.

## అద్దాల మంటపం

ప్రధానాలయం బయటి ప్రాకారంలో స్వామి కోసం అద్దాల మంటపాన్ని నిర్మించారు. పశ్చిమ రాజగోపురం సమీపంలో నైరుతి దిశలో ఉన్న ఈ మంటపాన్ని విద్యుద్దీప కాంతుల్లో బంగరు రంగులో మెరిసేలా తీర్చిదిద్దారు. అద్దాల మంటప ద్వారానికి ఇత్తడి కవచాలతో 12 మంది ఆళ్వారుల ప్రతిమల్ని బిగించారు. ద్వారానికి ఇరువైపులా మూడడుగుల ఎత్తున ఐరావత విగ్రహాల్ని అమర్చారు. ఈ మంటపానికి చుట్టూ అమర్చిన అద్దాల్లో శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఊయలలో ఊగుతున్నట్టు కనిపించే దృశ్యం భక్తులను కన్నులపండువ చేస్తుంది.

## హరి చెంత హరుడు

ఒకవైపు 'ఓం నమో నారాయణాయ' అనే అష్టాక్షరీ మంత్రం.. మరోవైపు 'ఓం నమశ్శివాయ:' అనే పంచాక్షరీ జపం.. ఈ రెండింటి కలయికతో యాదాద్రి హరిహర క్షేత్రంగా విలసిల్లుతోంది. హరిహరుల్ని సమన్వయం చేసిన వేదిక-యాదాద్రి క్షేత్రం. నరహరిగా పూజలందుకునే విష్ణువు ఉన్నచోటనే శివుడూ ఉండాలనే భావనతో వందేళ్ల క్రితం ఇక్కడ రామలింగేశ్వరాలయాన్ని నెలకొల్పారు. 1913-15లో బెల్లంకొండకు చెందిన స్వామి ఆధ్వర్యంలో నారసింహుడి ఆలయానికి తూర్పున లింగ ప్రతిష్ఠచేశారు. కంచి కామకోటి పీఠాధిపతి చంద్రశేఖరేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో ఆ లింగం చుట్టూ చిన్న దేవాలయాన్ని రూపుదిద్దారు. ఇందులోనే అమ్మవారిని పర్వతవర్ధిని పేరుతో కొలువుదీర్చారు. అప్పటి నుంచి ఈ శివాలయం పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంగా పేరొందింది. ఈ ఆలయానికి పుష్కరిణి కూడా ఉంది. ప్రస్తుతం ఈ శివాలయాన్ని సైతం యాదాద్రి విస్తరణలో భాగంగా తీర్చిదిద్దుతున్నారు. త్వరలో శివాలయం సైతం ఉద్ఘాటనకు సిద్ధమవుతోంది.

www.telugupatrika.net

## నరసింహావతారం.. దుష్ట సంహారం

శ్రీమహావిష్ణువు పది అవతారా (దశావతారాలు)ల్లో నృసింహావతారం నాలుగవది. నర, మృగ రూపంలో స్తంభోద్భవుడిగా ఆవిర్భవించాడు ఉగ్రనారసింహుడు. నారసింహావతార కథ ఆధ్యాత్మిక పారవశ్యంతో పాటు ఒళ్లు జలదరింప చేస్తుంది. కూడా.

సప్తర్షుల్లో ఒకరైన కశ్యపుడికి విష్ణుమూర్తి అనుగ్రహంతో హిరణ్య కశిపుడు, హిరణ్యాక్షుడు జన్మిస్తారు. వీళ్లు పరమ క్రూరులు. పుట్టుకతోనే విష్ణు ద్వేషులు. వరాహావతారంలో విష్ణువు హిరణ్యాక్షుడిని సంహరిస్తాడు. దీంతో ఆయన వల్ల తనకు ఎప్పటికైనా ముప్పు ఉందని భావించిన హిరణ్యకశిపుడు ఘోర తపస్సు చేసి ఇంటి లోపలా బయటా, పగలూ రాత్రీ, నింగిలోనూ నేలపైనా, నిప్పులోనూ నీటిలోనూ, నరుల వల్లా మృగాల వల్లా, ఏ ఆయుధం చేతనూ మరణం లేకుండా బ్రహ్మ నుంచి వరాన్ని పొందుతాడు. ఆపై వరగర్వంతో దేవతలపై దండెత్తుతాడు. దిక్కుతోచని దేవతలు విష్ణువును ప్రార్థిస్తారు.. అతడి పీడ విరగడ చేయాల. 'కన్నూ మిన్నూ కానని హిరణ్యకశిపుడు కన్న కొడుక్కే ఆపద తలపెడతాడు. అప్పుడే మరణిస్తాడు' అని విష్ణువు ముక్కోటి దేవతలకు అభయమిస్తాడు.



హిరణ్యకశిపుడి కుమారుడు ప్రహ్లాదుడు. అతడు చిన్ననాటి నుంచే బ్రహ్మజ్ఞాని. ఓనమాలు రాకముందే 'ఓం నమో నారాయణాయ:' అంటూ అష్టాక్షరీ సాధన ప్రారంభిస్తాడు. ఆశ్రమంలోనూ శ్రీహరి నామ స్మరణే. గురువు చండామార్కుడు పరమ క్రూరుడు. నానా విధాలుగా హింసించినా ప్రహ్లాదుడు హరినామ స్మరణ మానలేదు. చివరకు తన వల్ల కావడం లేదని అతడిని తండ్రికే అప్పగిస్తాడు ఆ రాక్షస గురువు. కుమారుడికి ఎంతో నచ్చజెప్పాలని చూస్తాడు హిరణ్యకశిపుడు. ఎంతకీ వినకపోవడంతో సోదరి హోళికకు అప్పగించి ప్రహ్లాదుడిని మంటల్లో వేయాలని ఆదేశిస్తాడు. కానీ, హోళికే ఆ అగ్నికి ఆహుతి అయిపోతుంది. ఆగ్రహం పట్టలేని తండ్రి 'ఎక్కడ నీ హరి..?' అంటూ ప్రహ్లాదుడిని నిలదీస్తాడు.

'ఇందుగలడందు లేడని సందేహము వలదు. ఎందెందు వెదికిన అందందే కలడు' అంటాడు ప్రశాంతంగా ప్రహ్లాదుడు.

'అయితే నీ హరి ఈ స్తంభంలో ఉన్నాడా?' అని అడుగుతాడు హిరణ్యకశిపుడు.

'అవును' అంటాడు ప్రహ్లాదుడు.

అప్పుడు హిరణ్యకశిపుడు ఆగ్రహంతో గదతో స్తంభాన్ని మోదుతాడు. అంతే.. ఆకాశం భళ్లున బద్దలైనట్టు.. భూగోళం ఫెటేలున పేలిపోయినట్టు.. సముద్రాలు ఒక్కసారిగా ఉప్పొంగినట్టు.. స్తంభాన్ని చీల్చుకుంటూ వస్తాడు మహోగ్రరూపుడైన నరసింహుడు. భీకరంగా గర్జిస్తూ ఒక్క ఉదుటన హిరణ్యకశిపుడిని తన తొడల మీద అదిమిపట్టి గోళ్లతో వక్షస్థలాన్ని చీల్చి, పేగుల్ని మెడలో వేసుకుని ఆ రాక్షసరాజును అంతమొందిస్తాడు. మనిషీ జంతువూ కాని నరమృగ రూపంలో, పగలూ రాత్రి కాని సంధ్యాకాలంలో, ఆయుధమని చెప్పలేని గోళ్లతో, ఇంటా బయటా కాక గుమ్మంలో, భూమిపైనా ఆకాశంలో కాక తన తొడ మీద హిరణ్యకశిపుని సంహరిస్తాడు శ్రీమహావిష్ణువు. ఇదే నృసింహావతార కథ.



అనుభవం నుంచి నేర్చుకున్నదే అసలైన జ్ఞానం.

# Home Decorators of America

*Decorate Your Home Like a Palace with Furniture You Have Never Seen Before!*





- One of a Kind Designer Furniture
- Custom Indian Furniture
- Chandeliers - Free Installation
- Custom Draperies
- Indian all Wool & Cashmere Silk Rugs

*12 Months Same as Cash!*

- Free Delivery
- Anywhere in the U.S.
- No Installation Fees
- No Designer Fees - Free Quotes
- Room by Room Layouts









www.telugupatrika.net

**Call Shyam Garg 478-361-5558 or Lynn Gunter 770-584-9094**

(Inside Global Mall) 5675 Jimmy Carter Blvd., Ste 102 & 103, Norcross, GA 30071
Show Room Hours: Open 7 Days - 12:00 pm to 8:00 pm • Tel: 770-209-8999 • Tollfree: 1800-567-5686
e-mail: shyamgarg@sonalimports.com • www.thesonalfurniture.com • www.sonalimports.com

# ఆరోగ్యానికి గాలే 'దిక్కు'

**వాయు కాలుష్యం ఏటా లక్షలాది మంది ఆయువు తీస్తోంది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన భారత నగరాలు కలుషిత గాలులతో ఉక్కిరిబిక్కిరవుతున్నాయని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. పై నగరాలతో పాటు మరికొన్ని నగరాలు, పట్టణాల్లో గడిచిన పద్నాలుగు సంవత్సరాల్లో లక్షా ఎనభై వేల మంది వాయు కాలుష్యంతో మరణించారని ఇటీవల బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం, యూసీఎల్ పరిశోధకుల నేతృత్వంలోని ఒక అధ్యయనం తెలిపింది.**

www.telugupatrika.net

**మనం పీలుస్తున్న గాలి ఎంత నాణ్యమైనది? ఎంత సురక్షితమైనది?**
పైకి మామూలుగా అనిపించినా, ఇవి ఎంతో కీలకమైన ప్రశ్నలని ప్రపంచ వాయు నాణ్యత నివేదిక- 2022 చెబుతోంది. ప్రపంచంలోనే అత్యధిక కాలుష్యభరిత రాజధానిగా ఢిల్లీ వరుసగా నాలుగోసారి రికార్డులకెక్కడం పరిస్థితి తీవ్రతను తెలియచెబుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 117 దేశాల్లోని 6475 ప్రాంతాల్లో కాలుష్య గణన చేసిన స్విట్జర్లాండ్‌కు చెందిన 'ఐక్యూ ఎయిర్' కొద్ది రోజుల క్రితమే ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో కాలుష్యంతో అల్లాడుతున్న టాప్- 100 నగరాలను తీసుకుంటే వీటిలో 63 భారతీయ నగరాలే కావడం ఆందోళన కలిగించే విషయం. మన తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్; విశాఖపట్నం వంటి నగరాలు కూడా ఈ వాయు కాలుష్య జాబితాలో ఉన్నాయి.

ఇటువంటి పరిస్థితుల్లో ఏది మంచి గాలి? మనం పీలుస్తున్న గాలి ఎటువంటిది? వాయు కాలుష్యం బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలి? మన ఆయుర్వేదంలో అష్టదిక్కులు.. ఆ దిక్కుల నుంచి వీచే గాలుల గురించి ఏం ఉంది? ఏ దిక్కు గాలి



ఆరోగ్యానికి మేలు చేస్తుంది? వంటి విషయాలను తెలుసుకుందాం.

భౌగోళిక పరిస్థితులను బట్టి, సూర్యచంద్రుల గమనాలను బట్టి భూమి స్వరూపాన్ని ఎనిమిది దిక్కులుగా విభజించారు. అన్ని దిక్కుల నుంచి వీచే గాలులు అన్నీ ఒకే రకంగా ఉండవు. ఆయా దిక్కుల స్వభావాన్ని బట్టి గాలి స్వభావం మారుతుంది. అయితే, అన్ని వేళలా అన్ని దిక్కుల నుంచి గాలులు వీచవు. ఒక్కో రుతువులో ఒక్కో దిక్కు నుంచి ఒక్కో రకమైన గాలులు వీస్తాయి. వాటి వల్ల మానవులకు కొంత ఆరోగ్యం, కొంత అనారోగ్యం కలుగుతుంటాయి. ఏ గాలులు ఆరోగ్యకరమైనవో, ఏ గాలులు అనారోగ్య పరిస్థితులకు కారణమవుతాయో తెలుసుకోవడం ఎంతైనా అవసరం.




జీవితం సైకిల్ ప్రయాణంలాంటిది. అదుపు తప్పకుండా ఉండాలంటే తొక్కుతూనే ఉండాలి.

**మన ప్రాచీన ఆయుర్వేదంలో అష్టదిక్కుల నుంచి వీచే గాలులు, వాటి స్వభావం గురించి విపులంగా వివరించారు. దీని ప్రకారం ఆయా దిక్కుల గాలుల ఫలితాల వివరాలివీ..**

## దక్షిణ దిక్కు గాలులు

ఏప్రిల్, మే నెలల్లో వచ్చే వసంత మాసంలో దక్షిణ దిక్కు నుంచి గాలులు నెమ్మదిగా వీస్తాయి. ఇవి మలయ పర్వతం మీదుగా వీచడం వలన ఆ పర్వతం మీద ఉన్న ఔషధాల సువాసనలు కూడా ఈ గాలులతో కలిసి వస్తాయి. ఈ మలయ మారుత పవనాలు తమ చల్లని స్పర్శతో మానవాళిని వేసవి తాపం నుంచి కాపాడతాయి. ఈ గాలులను ఆస్వాదించగలిగితే శరీరంలోని త్రిదోషాలు హరించి చక్కటి ఆరోగ్యం చేకూరుతుంది. ఈ గాలిలో తీపి, చేదు, వగరు రుచులు ఉంటాయి. ఇదే సమయంలో దాదాపు ఇలాంటి స్వభావాలే కలిగిన ఈశాన్య గాలులు కూడా వీస్తాయి.

## నైరుతి గాలులు

జూన్, జూలై నెలల్లో వచ్చే గ్రీష్మ రుతువులో నైరుతి దిక్కు నుంచి గాలులు వీస్తాయి. ఈ గాలుల్లో కారం రుచి ఉంటుంది. ఇవి వేడి చేసే స్వభావం కలిగి ఉంటాయి. ఈ గాలుల వల్ల ఉదర రోగాలు, పైత్య సంబంధ రోగాలు, మేహ రోగాలు పుట్టుకొస్తాయి. రక్త, పిత్త రోగాలు కూడా పుడతాయి. ఈ నైరుతి గాలులు స్వభావ రీత్యా అంత మంచివి కావు. అనేక రోగాలకు ఇవి కారణమవుతాయి.

## పడమర గాలులు

ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో ఉండే వర్ష రుతువులో పడమర గాలులు వీస్తాయి. ఈ గాలులు వెగటుగా ఉండి, వేడి చేసే స్వభావం కలిగి ఉంటాయి. అయినా, గ్రీష్మ రుతువులో నైరుతి గాలుల వలన ఏర్పడిన రక్త, పిత్త, మేహ వ్యాధులను ఈ గాలులు హరించివేస్తాయి. అలాగే, ఎంతో కాలంలో వేధిస్తున్న వివిధ వ్రణాల తాలూకు గాయాలు పడమర గాలులతో మానిపోతాయి.

## వాయువ్య దిక్కు గాలులు

అక్టోబర్, నవంబర్ నెలలలో ఉండే శరత్కాలంలో వాయువ్య దిక్కు నుంచి గాలులు వీస్తాయి. ఈ గాలులలో కారం, చేదు గుణాలు ఉంటాయి. తేమ ఉండదు. అందుకే ఈ గాలులు తేలికగా, ప్రసన్నంగా ఉంటాయి. అయితే, వాత వ్యాధులు కలిగించడం, వాత వ్యాధులు ఉన్న వారికి సమస్య మరింత ఎక్కువ కావడం వంటివి ఈ గాలుల వలన సమస్య మరింత ఎక్కువవుతుంది. అయితే ఈ గాలులు ఒంట్లోని కఫ రోగాలు, పైత్య రోగాలను తగ్గించి వంటిలోని చెడు నీరు తొలగిస్తాయి. ఆ శక్తి ఈ గాలుల్లో ఉంది.

## తూర్పు, ఉత్తర దిక్కుల గాలులు

డిసెంబర్, జనవరి నెలల్లో ఉండే హేమంత రుతువులో తూర్పు దిక్కున ఉండి ఉత్తర దిక్కుకు ఈ గాలులు వీస్తాయి. తూర్పు గాలులు చలువ చేస్తాయి. కానీ, వీటి వల్ల వాత రోగాలు, కఫ రోగాలు, పైత్య రోగాల వంటివి బాగా పెరుగుతాయి. వంటి నిండా నీరు పట్టి ఉబ్బు వ్యాధిని ఈ గాలులు కలిగిస్తాయి. ఉత్తరపు గాలులు కూడా చల్లగా ఉంటాయి. ఇవి కఫాన్ని, ఒంట్లో కొవ్వును పెంచుతాయి.

## ఆగ్నేయ దిక్కు గాలులు

ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉండే శిశిర రుతువులో ఆగ్నేయ దిక్కు నుంచి గాలులు వీస్తాయి. ఇవి కూడా అమిత చల్లగా ఉంటాయి. వాత వ్యాధులను ఎక్కువగా కలిగిస్తాయి. ఉబ్బు రోగాలు, వ్రణాలు ఉన్న వారికి ఈ గాలులతో మరింతగా సమస్య పెరుగుతుంది.

## స్వచ్ఛమైన గాలి కోసం

– గాలిని శుద్ధిచేసి, ఆక్సిజన్ స్థాయిలను పెంచే అనేక మొక్కలు.. అవీ ఇంట్లోనే (ఇండోర్ ప్లాంట్స్) పెంచుకునేందుకు వీలుగా అందుబాటులో చాలా ఉన్నాయి. అటువంటి మొక్కల్ని పెంచుకోవడం ద్వారా గాలిని స్వచ్ఛంగా చేసుకోవచ్చు.

✱ ఇంటి ఆవరణలో కొన్ని మొక్కల్నయినా పెంచుకోవడానికి వీలుగా కొంత స్థలం కేటాయించుకోవాలి. ✱ ప్రస్తుతం పల్లె పట్టణాలు కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయాయి. కాబట్టి ఇంట్లోనే నీడలో పెరిగే మొక్కల్ని పెంచుకోవడానికి ప్రయత్నించాలి. ✱ కలబంద మొక్క గాలిలో ఉన్న కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, పార్మాల్డిహైడ్ వంటి అనేక విష వాయువులను తొలగిస్తుంది. ✱ ఫికస్ ఎలస్టికా మొక్కలు నీడలోనూ పెరుగుతాయి. విష వాయువులను పీల్చుకుని మనకు స్వచ్ఛ గాలిని అందిస్తాయీ మొక్కలు

✱ హెడెరా హీలిక్స్ అనే మొక్క గాలిలోని విష వాయువుల ప్రభావాన్ని 60 శాతం వరకు తగ్గిస్తుంది. ఈ మొక్క ఆరు గంటల పాటు ఇంట్లో ఉంటే చాలు.. పరిసరాల్లోని గాలంతా శుభ్రమవుతుంది.

✱ ఇంకా స్పైడర్ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, పీస్ లిల్లీస్ వంటి మొక్కలన్నీ కూడా ఇండోర్ ప్లాంట్సే. ఇవన్నీ గాలిలోని విష వాయువును బాగా తగ్గిస్తాయి. స్నేక్ ప్లాంట్ చీకట్లోనూ, నీడలోనూ కూడా పెరుగుతుంది. బెడ్‌రూంలో ఈ మొక్కను ఉంచుకుంటే, గదిలో ఉన్నంత సేపు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చు.

✱ పైన సూచించిన మొక్కలన్నీ గాలిలోని ఆక్సిజన్ స్థాయిలను పెంచేవే. ఇవన్నీ అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' సూచించినవే. వీటిలో ఏ మొక్కను పెంచుకున్నా, చుట్టూ ఉన్న పరిసరాల్లోని గాలి పరిశుభ్రమవుతుంది. స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుంది. ఒకటి కన్నా ఎక్కువ మొక్కలు ఇంట్లోనే పెంచుకోవాలనుకునే వారు మొక్కకు మొక్కకు మధ్య కనీసం 80 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలి. ఇది గాలి మరింత ఫిల్టర్ అయ్యేందుకు దోహదపడుతుంది.



www.telugupatrika.net

CardioVascular Group



## Your Heart is Our Specialty

Cardiovascular Group is dedicated to keeping you healthy and conquering heart disease. Our experienced team of doctors will walk you through every step of learning about heart care and treating heart problems and conditions.

**NINE CONVENIENT LOCATIONS**

Lawrenceville | Snellville | Duluth | Johns Creek | Buford
Suwanee | Gainesville | Dacula | Loganville

**WE WOULD LOVE TO HEAR FROM YOU**

Our business hours are Monday - Friday, 9:00 am - 5:00 pm.

**(770) 962-0399** or visit us online at **www.cvgcares.com**



**Sreeni R. Gangasani, M.D.**

Dr. Gangasani specializes in clinical cardiology, cardiac catheterization, pacemaker implantation, echocardiography and heart failure.

Dr. Gangasani cares for patients at our Suwanee, Lawrenceville, Buford, Duluth and Hamilton Mill offices.



**Salil J. Patel, M.D.**

Dr. Patel specializes in preventive cardiology and management of advanced cardiac disease.

Dr. Patel cares for patients at our Lawrenceville and Johns Creek offices.

www.telugupatrika.net




www.telugupatrika.net

LEGACY JEWELS
Exquisite collection of 22kt Gold, Diamond, Antique & Gemstone Jewelry
Global MALL
Global Mall 5675 Jimmy Carter Blvd. Suite 505, Norcross-GA 30071 **T. 678 421 0632**

www.telugupatrika.net


# The funeral home of choice for Hindu Services



**At Wages & Sons, we understand that the individual soul has no beginning and no end and may pass into another incarnation after death.**

We adhere to the traditional Hindu funeral – a cremation followed by the ashes being returned to a sacred river or another holy place. The cremation process releases the soul from the body, allowing it to move on to another incarnation.

Providing superior care and unparalled attention to detail, Wages & Sons will help you arrange a beautiful, natural and pure service – all while treating your loved one with dignity and honor every step of the way.

## Our Services

Funeral Services
Cremation Services
Keepsake Jewelry
On-Site Cremation Services
Immediate Services



Wages & Sons

FUNERAL HOMES & CREMATORIES

Lawrenceville
(678) 500-8007

Honoring Life. *No Regrets.*

WagesAndSons.com

Stone Mountain
(678) 500-8717

Find us on Facebook Facebook.com/WagesAndSons

©Wages & Sons




www.telugupatrika.net


# DESI BROTHERS FARMERS MARKET

PHONE : (470) 740-2555
FAX : (470) 246-5720
EVERYDAY : 10AM-09PM

## Vipul's Kitchen

PHONE : (470) 740-2555
TUE-SUN : 11AM-08PM

2255 PLEASANT HILL RD #450, DULUTH, GA 30096 | 470-740-2555

DESI BROTHERS FARMER MARKET | Memphis - Austin - Sugarland - Duluth | Open Everyday 10-09



Do Check our Weekly Special Sales

Lowest Prices Guaranteed

Suvidha INTERNATIONAL MARKET

*The convenience you can trust!*

# SUVIDHA

## INTERNATIONAL MARKET

### GROCERY

Unmatched selection of interntional groceries at the most affordable prices



### FRESH PRODUCE

Garden fresh vegetables and fruits, organically grown, from the farm to your table



### FROZEN FOODS

Huge selection of frozen foods from all leading bands, bringing convenience.



### HALAL MEAT

Hand-cut Halal meat, received fresh each day from organic farms.



INTERNATIONAL GROCERIES | GARDEN FRESH VEGETABLES | POOJA SAMAGRI

FROZEN FOODS FROM ALL LEADING BRANDS | UNMATCHED SELECTION AND SERVICE

**SUWANEE, GA**
3495 Peachtree Parkway, Ste 105
Suwanee, GA 30024
Ph: 770 292 1992

**MARIETTA, GA**
2821 Chastain Meadows Pkwy. NW.
Marietta, GA - 30066
Ph: 770 419 7112

**ALPHARETTA, GA**
670 N. Main St., #113
Alpharetta, GA - 30004
Ph: 770 999 9585

**MORRISVILLE. NC**
3735 Davis Drive,Ste 101
Morrisville, NC 27560
Ph: 919 650 1436

**CHARLOTTE, NC**
10008 University City Blvd.
Charlotte, NC 28213
Ph: 704 837 1570

/suvidhainternationalmarket www.suvidhaonline.com

www.telugupatrika.net